RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary

Vol : 21 Issue No. 7 Monthly July 2024 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## డా॥. సి. నారాయణరెడ్డి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)




# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

Mail : bhavaveena2024@gmail.com

Cell : 9949929674, 7989088274

# BHAVAVEENA

(MONTHLY MAGAZINE)

Journal - Arts, Literature, Cultureand Language Study

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253


| | | |
|---|---|---|
| ముద్రణ | : | **జూలై – 2024** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి.నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు – 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు – సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి.నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు – 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్, గుంటూరు జిల్లా.** సెల్ : 9494 660 509. |



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 21 - Issue : 7 - July 2024 - ISSN No.: 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs.: 15/-**

**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
***M.A.(Tel), M.A.(Pol-Sci.)., M.Ed., Ph.D.,***
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P

2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.

3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.

4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) Ph.D
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.

6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu &
Chairman, BOS Philothrophy& Religion Studies,
Andhra University, Visakhapatnam.

7. **Prof. T. Ramaprasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.

8. **Dr. T. Swaruparani,** M.Sc., M.Ed., M.Phil., Ph.D.
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.

2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Prof. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Professor, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P. R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narsapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur- 2 . 9494 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494 660 509.

ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

# సి. నారాయణరెడ్డి

(జననం : 1931 జులై 29 - మరణం : 12 జూన్ 2017)

తెలుగు కవి, సాహితీవేత్త, సినీగేయ రచయిత, రాజ్యసభ సభ్యులు, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సి.నా.రె.గా ప్రసిద్ధికెక్కిన సింగిరెడ్డి నారాయణరెడ్డి. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన అనిర్వచనీయమైంది.

సి. నారాయణరెడ్డి 1931 జులై 29న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామం హనుమాజీపేటలో జన్మించారు. తండ్రి మల్లారెడ్డి, తల్లి బుచ్చమ్మ గృహిణి. సి.నా.రె ప్రాథమిక విద్యాభ్యాసం సొంత ఊరిలోనే సాగింది. సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్‌లో ఉన్నత పాఠశాల విద్యను పూర్తిచేసి, హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ. ఉర్దూ మీడియంలో పూర్తి చేశారు. ఆ తరువాత కాలంలో అదే విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ తెలుగు మరియు డాక్టరేట్ డిగ్రీ పొందారు.

ఆరంభంలో సికింద్రాబాదులోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉపాధ్యాయుడిగా చేరి తరువాత నిజాం కళాశాలలో కొంతకాలం పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందారు. బాల్యం నుంచే సి.నా.రెకి సాహిత్యం అంటే ఎంతో మక్కువ. అంతేకాకుండా హరికథలు, జానపదాలు, జంగం కథలవైపు ఆకర్షితులయ్యారు. ఆ తరువాత కాలంలో వచన కవితలు, గేయ కావ్యాలు, పద్య కావ్యాలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్ర కథనాలు, సంగీత నృత్య రూపకాలు, ముక్తక కావ్యాలు, బుర్ర కథలు, గజళ్ళు, వ్యాసాలు, విమర్శన గ్రంథాలు, అనువాదాలు రచించారు. సి.నా.రె కళాశాల విద్యార్థిగా 'శోభ' పత్రికకు సంపాదకత్వం వహించారు. రోబిస్, సింహేంద్ర పేరుతో కవితలు రచించారు. సి.నా.రె కవిత మొదటిసారిగా 'జనశక్తి' పత్రికలో వెలువడింది. విద్యార్థి దశలోనే ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం వంటి పద్య నాటికలను రచించాడు. 1953లో "నవ్వని పువ్వు" సంగీత నృత్య నాటకం ప్రచురితమైంది. అదే సి.నా.రె తొలి ప్రచురణ. వెంటనే జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి మొదలగునవి వెలువడ్డాయి. రామప్ప సంగీత నృత్యరూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. సి.నా.రె పరిశోధన గ్రంథం "ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు - ప్రయోగములు" అత్యంత ప్రామాణిక గ్రంథంగా ప్రసిద్ధి చెందింది. సి.నా.రె గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రెంచ్, సంస్కృతం, హిందీ, మళయాళం, ఉర్దూ, కన్నడ మొదలగు భాషల్లో అనువాదం అయ్యాయి. వీరు అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాన్స్, రష్యా, జపాన్, కెనడా, ఇటలీ, డెన్మార్కు, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా, మారిషస్, యుగోస్లోవియా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలను సందర్శించారు. 1990లో యుగోస్లేవియాలోని స్రూగాలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొని దేశ ప్రతిష్టను ఇనుమడింపజేశారు.

సి.నా.రె వివిధ తెలుగు సాహితీ ప్రక్రియలో ఎన్నో అద్భుతమైన రచనలు చేసి గొప్ప పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. 1962లో "గులే బకావళి కథ"లోని పాటల ద్వారా సి.నా.రె సినిమారంగంలోకి అడుగుపెట్టిరు. ఆ తరువాత వారు సుమారు మూడు వేలకు పైగా వివిధ సినిమాలకు పాటలు రాశాడు. సి.నా.రె వివిధ బిరుదులు, పురస్కారాలు అందుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1973), పద్మశ్రీ (1977), కళా ప్రపూర్ణ (1978), జ్ఞానపీఠ్ అవార్డు (1988), పద్మభూషణ్ (1992), సాహిత్య అకాడమీ ఫెలోషిప్ (2014) మొదలగు కొన్ని ముఖ్యమైన అవార్డులు పొందారు. అంతేకాకుండా విద్యారంగంలోనూ, పాలనా రంగాలలో ఎన్నో పదవులు ఆయనను వరించాయి. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు (1981) డా॥ అంబేడ్కర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు (1985), పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు (1989), ఆంధ్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారులు (1992), రాష్ట్ర సంస్కృతి మండలి అధ్యక్షులు, 1977 సంవత్సరం రాజ్యసభ సభ్యునిగా ఎన్నో గౌరవపదమైన పదవులకు వన్నె తెచ్చాడు సి.నా.రె.

సి. నారాయణరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2017 జూన్ 12వ తేదీ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు.

- చీఫ్ ఎడిటర్

భావవీణ

ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | ఆదర్శనీయం - హైందవధర్మం | - డా॥. డి. జ్యోతమ్మ | 8 |
| 2. | లంబాడాల సంచార వ్యాపార జీవన నేపథ్యం లబాన్ మార్గ్ | - డా॥. లక్ష్మణ్ నాయక్ బాణోత్ | 11 |
| 3. | "అనువాద సాహిత్యం - ఆవశ్యకత - ఒక పరిశీలన" | - డా॥. పి. శ్రీనివాసరావు | 16 |
| 4. | పల్లెభాష - మాండలిక పదజాలం - నిర్మాణం | - డా॥. జి. శైలమ్మ | 19 |
| 5. | కాళోజీ జీవన రేఖలు | - డా॥. బోయిన్‌పల్లి ప్రభాకర్ | 25 |
| 6. | ఆంధ్ర మహాభారతం - రాజనీతి | - డా॥ చిన్నం రాజారామ్ | 29 |
| 7. | ఆధునిక కావ్యేతిహాసం మట్టి - మనిషి - ఆకాశం | - సి. బాలమణి | 34 |
| 8. | వరవరరావు కవిత్వం - పర్యావరణ వాదము | - పంతంగి భాస్కర్ | 39 |
| 9. | పల్లిపట్టు నాగరాజు కవిత్వం - దళిత స్పృహ | - గుత్తా సరిత | 44 |
| 10. | పులిచెరువులో పిట్టలవేట కథానికలో జమీందారుల వేట వినోదం | - పురుషోత్తం గుంట | 47 |
| 11. | కందుకూరి వారి "జీసస్ చరిత్రము" - ఒక పరిశీలన | - మరపట్ల రాజు | 52 |
| 12. | ముదిగంటి సుజాతారెడ్డి సాహిత్యం - రాజకీయ, సామాజిక దృక్పథం | - బుర్క ప్రియాంక | 56 |
| 13. | డాక్టర్ తరపట్ల యజ్ఞం - స్త్రీ వాద దృక్పథం | - అన్నపూర్ణ బత్తుల | 62 |
| 14. | మానవతావాది - వేమన | - రాజు మోరె | 65 |
| 15. | Praana Vayuvu - Oxygen | - Dr. Koyi Koteswara Rao & Dr. M. Koteswara Rao | 68 |

# ఆదర్శనీయం - హైందవధర్మం

– డా॥. డి. జ్యోతమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రచురణల విభాగం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

మానవజీవితాన్ని సార్థకం చేసుకునే అనేక దివ్య మార్గాలను ప్రసాదించిన హైందవధర్మం విశ్వ గౌరవాన్ని పొందిందనడంలో, ప్రపంచ ప్రజల మన్ననలతో ముందు కెళ్తోందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రాచీన కాలం నుంచి నేటి వర్తమానం వరకు హైందవధర్మంలో వెలువడిన విభిన్నగ్రంథాలు యావత్తు మానవాళికి ఆదర్శప్రాయంగా, అనుసరణీయంగా నిలిచినవే. ''జాతిపిత మహాత్మాగాంధీ'' గారు కూడా ''సర్వ సమస్యలకు పరిష్కారమార్గము భగవద్గీత పఠనము'' మరియు ఆచరణ అని చెప్పిన విషయం ఇక్కడ ప్రస్తావనార్హం. ''భక్తి అనే పుష్పాలతో భగవంతుని పూజిస్తే "జ్ఞాన"మనే ఫలాన్ని ప్రసాదిస్తాడు. ఆ "జ్ఞాన"ఫలామృతాన్ని గ్రహించి తద్వారా ''మోక్షము''ను పొందాలి. ఇదంతా మన ప్రయత్నంతోనూ, భగవంతుని అనుగ్రహముతోనూ ముడిపడి ఉందన్న అక్షరసత్యాన్ని ప్రబోధించినవే హిందూగ్రంథాలు.

స్వధర్మాన్ని ఆచరించడమే దైవానుగ్రహాన్ని అందు కోవడానికి దివ్యసోపానమని మన ఆధ్యాత్మికత బోధిస్తోంది. ''జంతూనాం నరజన్మ దుర్లభమ్'' - ఎన్నో జన్మలు ఎత్తిన తర్వాత మానవజన్మ అతికష్టం మీద లభిస్తుంది. దీనిని మనం గొప్పవరంగా భావించాలి. ధర్మా చరణతో అలాంటి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలని ఆర్షధర్మం ప్రకటించింది. ''రామో విగ్రహవాన్ ధర్మః'' మూర్తీభవించిన... ధర్మస్వరూపుడు శ్రీరాముణ్ణి ఆదర్శధర్మమూర్తిగా సనాతన సంప్రదాయం ఆవిష్క రిస్తుంది. స్వధర్మేనిధనం శ్రేయః పరధర్మో భయావహః - స్వధర్మాన్ని ఆచరించడమే అత్యుత్తమమైన తరుణో పాయం. పరధర్మాన్ని అనుసరించాలని పాకులాడటం అవివేకమని భగవద్గీత ప్రబోధిస్తున్నది.

''శ్లోకార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిబిః
పరోపకారం: పుణ్యాయ పాపాయ పరపీడనమ్''

శ్రీవేదవ్యాసుల వారు చెప్పినట్లుగా... గ్రంథకోటిలో చెప్పిన విషయాలు రెండేరెండని అందులో ఒకటి... పరులకు ఉపకారం చేయడం పుణ్యమని, పరులకు పాపం చేయడం పరపీడనమని పేర్కొన్నారు. సమస్త మానవాళి ధర్మబద్ధంగా జీవించడానికి పై శ్లోకం నిత్య స్మరణీయం.

గోవుకు నాలుగు పాదాలు. వాటిలో దేనికి కీడు కల్గినా గోవు నడక కుంటుపడుతుంది. ఆధ్యాత్మిక సుస్థితికి కర్మ-భక్తి-ధ్యాన-జ్ఞాన యోగాలు నాలుగూ అవసరమే. అందులో దేనికి లోపం కల్గినా మానవజీవితానికి పూర్ణత్వం సిద్ధించదు. ఒక్క హిందూ మతమే కాదు సుమా...!

## ధర్మం అంటే ఏమిటి?

ధృతిః, క్షమా, దమో, అస్తేయం - శౌచమింద్రియ నిగ్రహః
ధీర్విద్యా సత్యమక్రోధో - దశకం ధర్మలక్షణమ్
(మనుస్మృతి)

ధైర్యం, సహనం, నిగ్రహం, దొంగతనం చేయ కుండుట, శుభ్రత, ఇంద్రియాదుల కట్టడి, బుద్ధి, విద్యా, సత్యం, అక్రోధం ఈ పది ధర్మ లక్షణాలు. మానవుడు ధర్మసాధన కోసం ఈ లక్షణాలను కలిగి ఉండాలని మనుస్మృతిలో స్పష్టం చేయబడింది. ఈ పది లక్షణాలను ఆచరణలో చూపెట్టగలిగితే... ఆధ్యాత్మిక జీవనంతో ధర్మరక్షణ చేయడం అత్యంత సులభమే. అదేవిధంగా నిత్యం దైవస్మరణ, ఆనందంతో ఉండే మనస్తత్వం అలవాటు చేసుకుంటే నీవు ఎక్కడికి వెళ్ళినా, ఏ పని చేసినా ఓ చిన్న స్వర్గాన్ని నీతో తీసుకువెళుతున్నట్లే. అంతేకాదు... అన్ని మతాల్లోను అంతర్లీనంగా ఉన్న ధ్యేయమొక్కటే... తనలోనున్న దేవునితో మాట్లాడు కోవడం, నిరంతరం సాధనలో చివరకు ఆయనతో ఐక్యమవగలగడం. భగవత్సేవ చేయాలన్నా, మానవసేవ

చేయాలన్న, సమాజసేవ చేయాలన్నా... మానవాళికి ధర్మ లక్షణాలు ప్రధానం. ధర్మలక్షణాలను అవగాహన చేసుకుని ఆచరణలో పెట్టగలగాలి. మనుస్మృతిలో చెప్పిన విధంగా ధర్మలక్షణాలను సాధించుకున్న వ్యక్తికి భగవంతుడిలో ఐక్యమవగలగడం, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, మానవసేవలో తరించగలగడం అసాధ్యమేమీ కాదు.

### సమాజ ఐక్యతకు నాంది కుటుంబ జీవనం :

హిందూధర్మంలో కుటుంబజీవన సంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఏ దేశంలో లేనివిధంగా కుటుంబ విలువలకు ఇక్కడ ఎంతో ప్రశస్తి ఉంది. అనుబంధాలు, అనురాగాలనే పునాదులపై హిందూ కుటుంబాలు ఆధారమయ్యాయి. ఆదర్శవంతమైన జీవన విధానం సమాజైక్యతకు దోహదమవుతోంది. వ్యక్తుల వికాసానికి కుటుంబమే తొలిపాఠశాల. సమాజంలోని విలువలు పరిపుష్టం కావడానికి, సమాజపు ఔన్నత్యాన్ని సంరక్షించడానికి కుటుంబ విలువలు ఉపకరిస్తున్నాయి. వివాహబంధం, ధర్మబద్ధజీవనం, సంప్రదాయపరంగా కుటుంబంలోని పిల్లల్ని పోషించే బాధ్యత ఇంటి యజమాని స్వీకరించడం వంటి అంశాలూ.. హైందవ కుటుంబాల్ని ప్రపంచదేశాలు ఆదర్శవంతంగా, ఆచరణాత్మకంగా గుర్తిస్తున్నాయి.

### పుణ్యక్రతువు “దాంపత్యం” :

భారతీయ సాంప్రదాయంలో దాంపత్యం ఒక పుణ్య క్రతువు. దాంపత్య జీవన మాధుర్యానికి శృంగారం అద్భుత మైన ఆలంబన. సంతానాన్ని పొందటం ద్వారా ప్రజా తంతువు విచ్ఛిన్నం కాకుండా రక్షించడం దంపతీ ధర్మం. అలాంటి దాంపత్యం దీపంలా వెలుగుతుంది. ఆ దీపం మరిన్ని దీపాలను వెలిగిస్తుంది. ఆదర్శ దాంపత్యం గురించి చెప్పాలంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల జంటలను ప్రతి భార్యాభర్తలు స్వీకరించాలంటారు పెద్దలు.

లక్ష్మీదేవిని తన వక్షస్థలంలో నిలుపుకున్నాడు విష్ణు మూర్తి. దంపతుల హృదయాలు ఒక్కటై ఉండాలంటే లక్ష్మీ-విష్ణుమూర్తులను ఆదర్శంగా తీసుకోవాలి. ఒకే మాటగా బ్రతికే జంటకు సరస్వతీ బ్రహ్మల ఆదర్శం. సరస్వతి బ్రహ్మ నాలుకపై కొలువై ఉంటుంది. అర్ధనారీశ్వర తత్వాన్ని ఆవిష్కరించే పార్వతీ పరమేశ్వరుల్లో దేహం శివరూపమైతే, దాన్ని కదిలించగలిగే చైతన్యం పార్వతి. ఆలోచన నుండి దాన్ని ఆచరించే వరకూ అన్ని చేసేది శివుడు. ఆయనకు సహకరించేది పార్వతి. అలా చేసే పనులు, ఆలోచనలు సరిసమానముగా పంచుకునే జంటలకు పార్వతీ పరమేశ్వరులే ఆదర్శం. అందుకే కాళిదాసు పార్వతీ, పరమేశ్వరులు వాక్కు అర్థంలా కలిసిపోయారని, ఆది దంపతులని కీర్తించాడు.

### తల్లిదండ్రులు ప్రత్యక్షదైవాలు :

“మాతాపితృసమోదేవో నాస్తి.. నాస్తి.. జగత్రయే
తయోః సేవాదధికపుణ్యవ్రతం నాస్తి.. నాస్తి..
శృణుప్రియే”

జగత్రయంలో తల్లిదండ్రులకు మించిన దైవం లేదు. తల్లిదండ్రులకు సేవచేయడం కన్నా పుణ్యవ్రతం, దైవకార్యం మరొక్కటి లేదు.

తల్లిదండ్రుల్ని దైవస్వరూపంగా భావించే సంప్ర దాయం మనది. తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేసిన వారికి, వందలకొలది యజ్ఞాలు, భూప్రదక్షిణం చేసినంత పుణ్యం లభిస్తుందని శాస్త్రం చెబుతోంది. ఆధ్యాత్మిక సాధనలో తల్లిదండ్రుల సేవకు ఎంతో విశిష్టత ఉంది. ఇతర సంప్రదాయాలతో పోలిస్తే ఆర్షధర్మంలోనే మాతా పితరులకు ఎంతో విశిష్టత ఉంది. ఘనమైన మన వారసత్వ విలువల్ని అందుకుని సౌశీల్యంతో యువత ముందడుగు వేయాలి.

### సంపూర్ణ అభ్యున్నతిని సాధించాలి :

భారతీయ ఆర్షధర్మం వ్యక్తి సంపూర్ణ అభ్యున్నతిని కోరుకుంటుంది. ఆధ్యాత్మికత పరమార్థం కూడా వ్యక్తుల సమగ్ర శ్రేయస్సే! ఈ రోజు ఎంత సమయాన్ని సద్వి

నియోగం చేశాను? ఎందరికి ఉపకారం చేశాను? నా ధర్మాన్ని ఎంత సమర్థంగా నిర్వహించాను? అనే మూడు ప్రశ్నల్ని ప్రతినిత్యం నిద్రకు ఉపక్రమించే ముందు ప్రతివ్యక్తీ తనను తాను ప్రశ్నించుకోవాలని శాస్త్రాలు విశ్లేషిస్తున్నాయి. సజ్జనసేవ, దుర్జనపరిత్యాగం, బ్రహ్మచర్యం (భగవంతునితో అనుసంధానమై ఉండటం), ఉపవాసం (దైవసామీప్యం), ధర్మశాస్త్ర నియమాలు, జ్ఞానార్జన, అభ్యాసం, సత్యసంధత... వంటివి ఆత్మోన్నతికీ, అభ్యున్నతికి మార్గాలు. భవసాగరాన్ని దాటలేనివాడు ఎన్నటికీ అభ్యున్నతి పొందలేడనేది వేదవచనం. మానవీయవిలువలతో కూడిన జీవనమే అభ్యుదయ కారకమవుతుంది. మానవీయమైన మానవీయ విలువల ఆచరణతోనే సమస్త మానవాళికి బంగారు భవిత లభిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**

1. భగవద్గీత - శ్రీదండిస్వామి (వ్యాఖ్యాత)
2. జానకీ పరిణయం - విద్యుత్ కవితిలక కీ.శే. బండ్ల వేంకటరమయణయ్య
3. అవధాన ప్రకాశం - శతావధాని ఆముదాల మురళి
4. గీతాసారాంశము - శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామి

❖❖❖

BHAVAVEENA
Vol. 21, Issue. 07, July 2024
భావవీణ
ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

# లంబాడాల సంచార వ్యాపార జీవన నేపథ్యం లబాన్ మార్గ్

– డా॥. లక్ష్మణ్ నాయక్ బాణోత్, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆలేర్, యాదాద్రి భువనగరి జిల్లా.

ఉత్తర భారతదేశంలోని "రాజస్థాన్" లంబాడాల మూలస్థానమైన భారతదేశమంతటా వ్యాపించి ఉన్నారు. వీరు సంచార జీవన సాగించడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలు కనబడుతున్నాయి. ఒకటి మహమ్మదీయులు దండయాత్రల వల్ల భయపడి వలన రావడం, రెండవది వ్యాపారం చేస్తూ వలస రావడం. అయితే వీళ్ల జీవన నేపథ్యంలో ప్రయాణన సౌకర్యాలు లేకముందు, ప్రయాణ సౌకర్యాలు వృద్ధి పొందిన తర్వాత లంబాడాల సంచార వ్యాపార జీవనం గురించి తెలుసుకుందాం.

లంబాడాల వంశాన్ని వర్ణించే కథకుల గేయాల్లో మహమ్మద్ ఘోరి పృధ్వీరాజు ఓడించి, చంపించిన పిందప రాజపుత్రులు మారువేషాల్లో దక్షిణ భారతదేశానికి వలస వచ్చారనే ఐతిహ్యం భూక్యబాలాజీ దాసు, కొత్తగూడెం వారి "బంజారా వంశావళి" నుంచి పరిశీలిద్దాం. క్రీ.శ. 1192లో మహమ్మద్ ఘోరి పృధ్వీరాజుపై దండెత్తి ఢిల్లీ వంశపరచుకొన్నాడని చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో ఐతిహ్యాన్ని పరిశీలిద్దాం.

"మహమ్మద్ ఘోరీ పృధ్వీరాజుపై రెండుసార్లు ఓడి మూడవసారి పృధ్వీరాజును బందీచేసి కళ్లు చితక పొడుస్తారు" చాంద్ బర్దాయ్ అనే భాట్ కవి వీరుడు తన రాజు చెర నుండి విడిపిస్తానని శపథం చేస్తాడు. 60 మంది వీరులతో ఘోరిని దర్శించి ఈయన పృధ్వీరాజుకు శబ్దభేది విద్య వస్తుందని ప్రదర్శనకు ఒప్పించి ఒక గంట గురి కోసం కట్టిస్తారు. గంట మ్రోగింపగానే పృధ్వీరాజ్ ధనస్సును సంధించి ఒకే వ్రేటుతో గంటను నేల కూల్చుతాడు. ఈ దృశ్యాన్ని చూసిన ఘోరీ భేష్ భేష్ అని పొగడుతుండగా చాంద్ బర్దాయ్ బంజారా భాషలో ఘోరీ ఎంత ఎత్తు మీద, ఎంత దూరంగా ఉన్నాడో వివరిస్తాడు. ఆ క్షణంలోనే ఘోరీ తల నేల కూల్చుతాడు. వెనువెంటనే 60 మంది భాట్ వీరులు పృధ్వీరాజును తీసుకొని పరుగెడుతుండగా ఘోరీ సైన్యం వెంబడిస్తుంది. మహమ్మదీయ సైన్యం చేతిలో చావకూడదనుకొని పృధ్వీరాజ్‌తో సహా ఒకరినొకరు పొడుచుకొని మరణిస్తారు. అంతటితో ఆగని తురకసైన్యం రాజపుత్ర స్త్రీ, పురుషుల్ని ఊచకోత కోస్తారు. మాన ప్రాణ సంరక్షణార్థమై అడవుల్లో చేరి దుస్తుల్ని ఎర్రమట్టిలో, మోదుగ చెక్కరసంలో ముంచి ఎర్రగా మార్చుకుంటారు. బురక కాయలు ధరించి దుస్తుల్ని చింపుకుంటారు. ఈ విధంగా తమ రూపాలను వికృతంగా మార్చుకొని బంజరు భూముల్లో పూరిండ్లు వేసుకొని నివసిస్తూ జీవనోపాధికై వ్యాపారాన్ని చేపట్టారు.

మరోవైపు రాణా ప్రతాప్ మరణానంతరం నిరాశ్రయులైన లంబాడాలు బ్రతకడానికి కష్టమై కాలక్రమంలో అడవులలోకి వెళ్లవలసి వచ్చింది. చాలాకాలం అడవుల్లో నివసించిన ఈ జనులు జీవనోపాధి కోసం పశువుల పెంపకం చేపట్టారు. దీనివల్ల ప్రతి ఒక్క కుటుంబానికి చాలినంత పశుసంపద పెరిగింది. వీళ్లు తమ పశుసంతతితోపాటు మాతృభూమి అయిన రాజస్తాన్ పహాడ్ ప్రదేశాలను వదలి 'మళవా' వైపు పయనించారు. ఈ సమయంలో సుగాలీలు తప్పనిసరిగా మొగలాయిలకు సేవచేయవలసి వచ్చింది. వీళ్లు మొగల్ సైన్యానికి, ఆహార ధాన్యాలను యుద్ధ సామగ్రిని సరఫరా చేసేవాళ్లు అని 'షేర్సింగ్ షేర్' తెలిపారు. (1883) షాజహాన్ కాలంలో అతని వజీర్ అయిన ఆసిన్ నేతృత్వంలో దక్షిణ బీజాపూర్ ఆదిల్షాహి మీద ఆక్రమణ చేయడానికి క్రీ.శ. (1630) సంవత్సరంలో సుగాలీలు మొగల్ సైన్యంతో పాటు దక్షిణాదికి వలస వచ్చారు. కాలక్రమంలో ఇక్కడే స్థిరపడ్డారు". అంతకుముందే లంబాడాల సంచార వ్యాపార జీవన గురించి బ్రిగ్స్ అనే చారిత్రక రచయిత "ద చరమ్స్" అనే గ్రంథంలో పేర్కొన్నారు. క్రీ.శ. 1417లో మొదటగా లంబాడాల గురించి మహమ్మద్ ఖాసిర్ "ఎ హిస్టరీ ఆఫ్

ద రైస్ అండ్ ప్రొగ్రెస్ ఆఫ్ ద మహమ్మద్ ఫెయింట్ ఇన్ ద కంట్రీ ఆఫ్ హింద్" అనే గ్రంథంలో వివరించారు. సరకులు నిండిన సంచులను మోస్తున్న లంబాడాల ఎద్దుల సమూహాన్ని ఖానాసన్ అడ్డగించాడు. ఆ సమయంలో దక్షిణ భారతదేశానికి గుల్బర్గ్ రాజధానిగా ఉండేది. దీన్ని బట్టి చూస్తే లంబాడాలు మొగల్ సైనికులతో పాటు దక్షిణ భారతదేశానికి వలస వచ్చారనే వాదనకు బలం చేకూరుతున్నది. వీరు బలమైన మొగల్ సైన్య సహకారంతో ధైర్యంగా వ్యాపారాన్ని కొనసాగించారని ప్రధానంగా ఆహార ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు విక్రయించేవారని బ్రిగ్స్ తెలిపారు. ''ఇంతేగాక లంబాడాలు మొగల్ సైన్యానికి సహాయం చేసినను శత్రుసైన్యం మాత్రం వీరికి ఆపద తలపెట్టేది కాదు. ఆసిన్తో పాటు ఉత్తరాది నుంచి దక్షిణాదికి వచ్చిన జంగి, భంగి అనే లంబాడాల దగ్గర 1,80,000 పశువులు, భగవాన్దాస్ వడ్త్య అనే మరొక లంబాడ దగ్గర 52,000 పశువులుండేవని బ్రిగ్స్ తెలిపారు. వీళ్లకు ప్రయాణ సమయంలో పశువుల మేతకు, నీటికి కష్టమవుతుందని మొగల్ సారధి ఆసిఫ్ ఖాన్‌కు వీరు విన్నవించుకోగా అతడు వారి సేవలకు తృప్తి చెంది ఒక కాంస్య ఫలకం మీద అధికార శాసనాన్ని ఈ విధంగా రాయించి ఇచ్చాడు.

రంజనా పాణి
ఛప్పర్కా ఘాస్
దినేకే తీన్ ఖూన్ మాఫ్
ఔర్ జహాఁ ఆసిఫ్ ఖానే ఘోడే
వహాఁ జంగి, భంగి ఔర్ భగవాన్దాస్ కేబేల్

**భావం :**

కుండలలో నీళ్లు, ఇంటి కప్పుకు ఉపయోగించే గడ్డి, రోజుకు మూడు హత్యలు చేసినాను శిక్ష ఉండదు. ఎక్కడైతే ఆసిఫ్‌ఖాన్ గుర్రాలుంటాయో అక్కడ జంగి, భంగి, భగవాన్‌దాస్ పశువులు ఉంటాయి.

ఈ శాశనం ద్వారా జంగి, భంగి, భగవాన్స్ వడ్త్యాల పశువులకు కుండల కొద్ది నీళ్లు గడ్డి ఎక్కడ లభిస్తే అక్కడ వినియోగించుకోవచ్చు. వీటిని వినియోగించే సమయంలో ఎవరైనా అడ్డువస్తే అటువంటి వారిని రోజుకు ముగ్గురిని హత్య చేసినా ఆ హత్యలకు ఎటువంటి శిక్ష ఉండదు. పై విషయాలను గమనించినట్లయితే ఆ నాటి అధికారులకు లంబాదాల సేవలు ఎంతగానో సంతోషపరచి ఉంటాయనేది స్పష్టమవుతుంది.

'నిజం ప్రభుత్వం లంబాడా నాయకులను తగు విధంగా గుర్తించి గౌరవించింది. నాయకులుగా నియమింపబడిన లంబాడాల దగ్గరకు తన ప్రతినిధుల ద్వారా బహుమానాలు పంపేవారు. మద్రాసు ఇలాఖాకు చెందిన మచిలీ బందత్ అనే తండలో భగవాన్‌దాస్ వడత్య వంశస్తుడైన భట్టినాయక్.

దగ్గర నిజాం బహుకరించిన నిశానీలున్నాయి. జంగి నాయక్ వంశస్తుడైన రామానాయక్ పటేల్ దగ్గర నిజాం వారి అధికార ముద్ర ఉంది. ఈ మాదిరి నిజాం ప్రభువు అధికార ముద్ర ఈనాటికి హైదరాబాద్ కోర్టు ప్రవేశద్వారం వద్ద ఖిలాత్ అధికార పత్రంలో కన్పిస్తుంది.

"దశకుమార చరిత్రలో కూడా బంజారాల ప్రస్తావన ఉంది. తండాలో జరిగే కోడిపందాలు కోలాహలం గురించి చెప్పబడింది. ఇదే గ్రంథం మొదటిభాగం నాలుగవ అధ్యాయంలో వర్తకుల 'విడిది' గురించిన ప్రస్తావన ఉంది".

"బళ్ళారిలో ఉన్న లంబాడాలు తమ పూర్వీకులు ఉత్తరదేశం నుంచి మొగలాయి చక్రవర్తుల కాలంలో దక్షిణానికి వచ్చి స్థిరపడిపోయినారని చెప్పుకుంటారు. మొగలాయి చక్రవర్తుల పాలనాకాలంలో లంబాడాలు మొగలాయిల సైన్యంతో సైనికులకు కావలసిన సామానులను యుద్ధ సామగ్రిని ఎద్దులపై వేసుకొని ఉత్తరం నుంచి దక్షిణానికి వచ్చారని మహమ్మదీయ సైనికులతోపాటు ఇక్కడనే స్థిరపడిపోయినారని పరిశోధకుల అభిప్రాయం. లంబాడాలు మొదట మొఘల్ సైన్యంతో దక్షిణానికి వచ్చారు. టిప్పుసుల్తాన్‌కు బ్రిటీష్ సైనికులకు ఆహార ధాన్యాలు సరఫరా చేశారని ఎడ్గర్ థర్టన్ గారు వివరించారు.

ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

"బంజారాలు వర్తకులుగా దేశంలోని ఏ ప్రాంతం నుంచి వలస వచ్చారనే విషయంలో ఏకాభిప్రాయం లేదు. బంజారాలు వ్యాపారులుగా ఉత్తర భారత దేశ నివాసులని క్రీ.శ. 14వ శతాబ్దంలో మహమ్మదీయ సైనికులు దక్షిణ భారతదేశానికి వెళ్లినప్పుడల్లా వాళ్లతో బంజారాలు కూడా వచ్చారని హెచ్.ఎం. కౌల్ పేర్కొన్నారు. మొదటిసారిగా చరిత్రలో బంజారాల గురించి క్రీ.శ. 1504లో మహమ్మదీయ రాజు సికిందర్ దోల్పూర్‌పైన దాడి చేసినపుడు చెప్పబడింది. ఇంకొకటి వాళ్లు దక్షిణ భారతదేశానికి ఎప్పుడు వలస వచ్చారనే దానికి సంబంధించిన సమస్య. అందరు లంబాడాలు ఉత్తరం నుంచి దక్షిణానికి వచ్చినట్లు అంగీకరిస్తున్నప్పటికి వీళ్లు ఏకాలంలో వచ్చారనేది ఖచ్చితంగా తెలియడంలేదని క్రూక్ వివరించారు. "లంబాడాలు ఆహార ధాన్యాల వ్యాపారస్తులుగా మొఘల్ సైన్యంతో క్రీ.శ. 17వ శతాబ్దంలో దక్షిణ భారతదేశానికి వచ్చారని సయ్యద్ సిరాజుల్ హసన్ పేర్కొన్నారు. "డా॥. డి.ఆర్. ప్రతాప్ క్రీ.శ. 1340 మహమ్మద్ బిన్ తుగ్లక్ కాలం నుంచి మొగలాయి సైనికులకు ఆహార ధాన్యాలు సరఫరా చేశారని తెలిపారు". ఇంతేగాక డా॥. కె. మోహన్‌రావు లంబాడాలు ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా రాజస్థాన్ మార్వార్ ప్రాంతం నుంచి మొఘల్ సైనికులతోపాటు వీళ్లు దక్షిణానికి వలస వచ్చారని వివరించారు".

పరిశోధకుల అభిప్రాయాలను అనుసరించి లంబాడాలు ఉత్తరాది నుంచి దక్షిణాదికి వ్యాపార రీత్యా ఆయా సందర్భాలలో వలసలు వచ్చి వివిధ ప్రాంతాలలో స్థిరపడి తమ ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలను, భాషను నిలుపుకుంటూనే ఆయా ప్రాంతాలలోని ప్రాంతీయ భాషలను నేర్చుకొని ప్రత్యామ్నాయ రవాణ సౌకర్యాలు ఏర్పడేంతవరకు వ్యాపారానికి మారుపేరుగా నిలిచారని చారిత్రక విషయాల వల్ల స్పష్టమవుతుంది.

## లబాన్ మార్గాలు :

చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే లంబాడాలు అతి ప్రాచీనకాలం నుంచే పశుసంపదను గణనీయంగా వృద్ధి చేసుకొని భారతదేశమంతటా సంచార వ్యాపారం చేస్తూ గౌరవప్రదమైన జీవనం గడిపారని తెలుస్తోంది. తమ మాతృభూమియైన రాజస్థాన్, మేవాడ్, మాళవ ప్రాంతాల నుంచి లక్షలాది 'ఎడ్లు', ఎండ్లబండ్లపై సంచులలో ఉప్పు, నిత్యావసర సరుకులు, సుగంధ ద్రవ్యాలను దేశం నలుమూలలు సరఫరా చేసేవారని చరిత్ర చెబుతుంది. అంతేగాక వీళ్లు వ్యాపారం నిర్వహిస్తూ ఉత్తరాది నుంచి దక్షిణాదికి సూటిగా రాగలిగే నేర్పుగలవారని తెలుస్తోంది. లంబాడాలు నిత్యావసర వస్తువులను రవాణా చేస్తూ ప్రయాణించిన 'బండ్ల'దారులే లబాన్ మార్గాలయ్యాయి. నేటికి ఇవి చారిత్రకాధారాలుగా నిలుస్తున్నాయి.

చరిత్రకారులు ఎస్.ఆర్. కనీట్కార్, ఎం.ఎ.టి.సి.డి గార్లు తమ పుస్తకం "హిస్టరీ ఆఫ్ ఇండియా" (1934)లో క్రీ.పూ. 600 సంవత్సరాల నుంచి క్రీ.శ. 350 వరకు ఏర్పడిన ఆ కాలం నాటి పరిస్థితులను అప్పటి ప్రజల స్థితిగతులను ఈ గ్రంథంలో విశ్లేషించారు. లబాన్లు వ్యాపారం చేస్తూ నిత్యావసర వస్తువులను దేశంలోని సుదూర ప్రాంతాలకు రవాణా చేస్తూ విక్రయించే వారని తెలిపారు. అంతేగాక ఆనాటి లబాన్ మార్గాలపై ఆధారాలను ఈ విధంగా పేర్కొన్నారు.

1. ఒరుకజ్ నుంచి నలందా వరకు గల మధ్య ప్రాంతం సముద్రతీర నగరాలను కలుపుతూ ఏరిత్రియాన్ (అరేబియా) సముద్రతీరం వెంట మార్గం చూపబడినది. దీనిని క్రీ.శ. 180 సంవత్సరాల తర్వాత వ్రాసినట్లు గుర్తించారు. అదేవిధంగా కోరమండల్, పూర్వ సముద్రతీర ప్రాంతం గుండా కూడా మార్గాలను గుర్తించడం జరిగింది.
2. ఉత్తర భారతంలో గంగానది తీరం ద్వారా గుర్తించిన మార్గం బౌద్ధాలయా (కాశి-గయా)లతో కలిపారు. దీని రచన కాలం క్రీ.పూ. 4వ శతాబ్దం నుంచి ఉన్నట్లు గుర్తించడమైనది.

3. మధ్య మహారాష్ట్ర నుంచి వెళ్లే మార్గానికి సంబంధించిన సమాచారాన్ని దక్షిణాన శాత వాహనుల కాలం నాటి శిలా శాసనాల ద్వారా గుర్తిం చారు. క్రి.పూ. 200 సంవత్సరాల నుంచి క్రీ.శ. 140 సంవత్సరాల మధ్య ఈమార్గాన్ని ఉపయోగించు కున్నట్లుగా అవగతమవుతున్నది.
4. దేశం ఉత్తర, పశ్చిమ భాగాన గుర్తించిన మార్గాన్ని శిఖిందర్ మార్గమని అంటారు. సుమారుగా క్రీ.పూ. 732 నుంచి 220 మధ్య వరకు ఈ మార్గాన్ని ఉపయోగించినట్లుగా కుషానుల శిలాశాసనాల ద్వారా గుర్తించబడిందని గ్రంథ రచయిత తెలిపారు.
5. ఈ మార్గములో తెలుపబడిన ఆయా భాగముల, ప్రాంతముల పేర్లను గమనించినట్లయితే సుమారుగా క్రీ.పూ. 200 సంవత్సరాల నుంచి క్రీ.శ. 400 సంవత్సరాల వరకున్న పేర్లన్ని ఇందులో రాయబడినట్లు రచయిత గుర్తించారు.

ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ మ్యూజియం నుంచి బి.చీనియా నాయక్ గారు సేకరించిన పై ఆధారాలను బట్టి చారిత్రక అంశాలను అనుసరించి లంబాడాలు క్రీ.పూ. 600 సంవత్సరాల క్రితం నుంచే వ్యాపారం చేశారనే విషయం బుజువవుతుంది.

ఉప్పు మతృక కలిగిన లవణ పదమే లమన్, లమాణి, లభాణ, లబాన్, లంబాడి, లంబాడ అనే పర్యాయ పదాలు పుట్టుటకు కారణమై ఆ తర్వాత కాలక్రమంలో అవి రూపాంతరం చెందినట్లు తెలుస్తోంది. ఉప్పును సంస్కృతంలో లవణమంటారు. లంబాడ భాషలో 'లూణ్' అంటారు. లూణ్ను ఒక ప్రాంతం నుంచి మరో ప్రదేశానికి చేరవేయడానికి లంబాడా భాషలో భాడ (బాడుగ) అని అంటారు. వీరు చేసే వృత్తిని బట్టి వీరికి లవణం నుంచి లూణ్ భాడ నుంచి బాడ లూణ్ + భాడ = లుంబాడ, లంబాడగా ఈ శబ్దం రూపాంతరం చెంది ఉంటుంది. అదేవిధంగా లవణ వ్యాపారులే లంబాడాలయ్యారని చరిత్రకారులు చెబుతున్నారు. లంబాడాలు నిత్యం సరుకులను రవాణా చేస్తూ ప్రయాణించిన రహదారుల వల్లనే లబాన్ మార్గాలు ఏర్పడినాయనేది స్పష్టమవుతోంది. ఈ లబాన్ మార్గాలే ఆ తర్వాత బ్రిటీషు వాళ్లకు రైలు, రోడ్డు మార్గాలు వేయడానికి దిక్సూచిలా ఉప యోగపడినాయని వరంగల్ మాజీ ఎం.పి. రవీందర్ నాయక్ గారన్నారు.

వర్తకం కోసం భారతదేశంలో ప్రవేశించిన పోర్చుగీసు, డిచ్చి, ఫ్రెంచి, ఆంగ్లేయులు దేశాన్ని కబళించడానికి యత్నాలు ప్రారంభించారు. ఇందుకు ఆంగ్లేయుల ఆశలు చిగురించాయి. వీరు భారతదేశ సార్వభౌమాధికారాన్ని హస్తగతం చేసుకొని పాలన సాగించారు. వీళ్ల పాలనలో దేశానికి నష్టం జరగడంతో పాటు మేలు కూడా జరిగిం దనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరి పాలనా కాలంలో క్రమంగా ఆధునిక విజ్ఞానం వికసించడంతో పాటు రైలు, రహదారులు ఏర్పాటు చేయడంతో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడ్డాయి. వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. ఎప్పుడైతే రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందాయో అప్పటి నుంచి లంబాడాల వ్యాపారం సన్న గిల్లడం మొదలైంది. ఆధునిక వాహనాల జోరు వీరి సంచార వ్యాపార జీవనానికి ఒక గొడ్డలి పెట్టు అయిందని చెప్పవచ్చు.

ఎందరో పాశ్చాత్య, పాశ్చాత్యేతర పరిశోధకులు, లంబాడాల కథాగాయకులు ఉల్లేఖనాలను వివిధ రకాల ఐతిహ్యాలను పరిశీలించినట్లయితే లంబాడాలు (రాజ పుత్రులు) పూర్వకాలం నుంచి వ్యాపారస్తులుగాను, రాజ్యాధిపతులుగాను, వ్యవసాయం చేసినవారుగాను, వివిధ వృత్తులను ఆశ్రయించిన వారుగాను కన్పిస్తారు. ఢిల్లీ రాజ్యం పతనం పృధ్వీరాజ్ చౌహాన్ మరణంతో వీరి రాజరిక వైభవాలు మసకబారి క్రీ.శ. 1576లో అక్బర్‌తో జరిగిన యుద్ధంలో ఉదయపూర్ను పరిపాలించే రాణా ప్రతాప్ సింగ్ రాథోడ్ పరాజయంతో అవిపూర్తిగా పరి పూర్ణమయ్యాయని చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తోంది.

ఇక వీరి వ్యాపార విషయాలను విశ్లేషిస్తే క్రీ.పూ. 600 సంవత్సరాల నుంచి ఆంగ్లేయుల యుగం వరకు వ్యాపారంలో వీళ్లు గుత్తాధిపత్యాన్ని వహించారని స్పష్ట మవుతోంది. ఆనాడు దేశంలో వివిధ ప్రాంతాలను పరిపాలించే రాజులకు, ఆ తర్వాత వచ్చిన మొఘులాయి లకు, ఆంగ్లేయులకు ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులతోపాటు యుద్ధ సామగ్రిని కూడా రవాణా చేస్తూ లంబాడాలు తమ ఘనతను చాటుకున్నారు.

లంబాడాలు అడవి దారిన ప్రయాణిస్తున్నప్పుడు ఆనవాళ్లుగా చెట్ల కొమ్మల్ని విరిచివేస్తూ, రాళ్లను కుప్పలుగా పేర్చుకుంటూ వెళ్లేవారట. ఈ చిహ్నాలను గుర్తుబట్టి వారి సంబంధికులు వాళ్లు ఎటువైపు వెళ్లారో తెలుసు కునేవారట. ఇది వారి బుద్ధి సూక్ష్మతకు నిదర్శనాలుగా నిలుస్తాయి. ఈ విధంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉన్న వీరి జీవితాలు ఆధునిక ఉగం రావడంతో క్రమంగా అవస్తలపాలయ్యాయి.

నాడు ముస్లిం దండయాత్రల వల్ల రాజ్యాలు, ఆంగ్లేయుల వల్ల వ్యాపారం మందగించి బ్రతుకు భారమై పొట్టచేత పట్టుకొని దేశం నలుమూలలు చెల్లాచెదురై గుంపులు గుంపులుగా తలోదారి పట్టి ఆయా ప్రాంతా లకు తండోప తండాలుగా వలసలు వెళ్లి, ఊళ్లకు దూరంగా అడవులకు దగ్గరగా తమకు నచ్చిన ప్రదేశాలలో తండాలను ఏర్పరచుకొని తమ సమూహం నుంచి ఒకరిని పెద్ద (నాయక్)గా ఎన్నుకొని అతని పేరు తండాకు పెట్టుకొని నాయక్ కనుసన్నల్లో మెదలుతూ అడవి భూముల్లో వ్యసాయం చేస్తూ అన్ని రకాల పంటలు పండిస్తూ స్వయం సమృద్ధిని సాధించే ప్రయత్నం చేస్తూ ఇతర సమాజాలకు దూరంగా తమ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షిస్తూ జీవించేవారు.

నేడు కూడా లంబాడాలు స్థిరనివాసులై వ్యవ సాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భూముల్లేని వారు కూలినాలి చేసుకుంటున్నారు. మరికొందరు పొట్టచేత పట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితులు నేడు వీరిలో నెలకొని ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరికి షెడ్యూలు తెగలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించడంతో ఇప్పుడిప్పుడే వీళ్లలో కొందరు చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నారు. పేదరికం వల్ల వీరి పిల్లలు చాలామంది విద్యకు దూరంగా ఉంటున్నారు. ప్రభుత్వాలు ఇంకా వీళ్లను ఆదుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇకముందు లంబాడాలు తమకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆశించిన రీతిలో ఆర్థికంగా, సామాజికంగా ప్రగతిపథంలో పయనిస్తారని ఆశిద్దాం.

**ఆధార గ్రంథాలు :**

1. భూక్యా బాలాజీదాస్, బంజారా వంశావళి చరిత్ర, పుట : 3.
2. బ్రిగ్స్ ద చారమ్స్, కలకత్తా విశ్వవిద్యాలయం ప్రెస్, 1920, పుట : 29.
3. సయ్యద్ సిరాజుల్ హాసన్, Castss & Tribes of the Nizam Dominions, Vol. 1 pg. 16.

❖❖❖

ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

# "అనువాద సాహిత్యం - ఆవశ్యకత - ఒక పరిశీలన"

- డా॥. పి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి, ఏలూరు జిల్లా

**ఉపోద్ఘాతము :**

తెలుగు సాహిత్యంలో అనువాదం లేదా అనువాద సాహిత్యం యొక్క పాత్ర విశిష్టమైనది. కేవలం ఒక సాహిత్యంలోని విశేషాంశాలను, కావ్యాలను, గ్రంథాలను మనకు నచ్చిన వాటిని మన అవసరాల కోసం ఆ భాష మీద పట్టు కలిగిన వారు మాత్రమే ఆ యా కాలాలలో వాటిని అనువదించారు. అయితే ఇప్పుడు అనువాదాలు చేసుకోవడం కేవలం మన పాండిత్య ప్రకర్షకు ఆన వాళ్ళు మాత్రమే కాదు. అది నేడు నిత్యవసరమైన వస్తువుగా మారిపోయింది.

మారుతున్న ప్రజల జీవన సరళి, ప్రపంచీకరణ ప్రభావం రిత్యా ఈ రోజు తప్పకుండాఅనువాదాల అవసరం ఎంతైనా వుంది. ఒకప్పుడు కేవలం సాహిత్య పరంగా మాత్రమే ఉన్న అనువాదాలు నేడు శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక, పాత్రికేయ, ప్రసార మాధ్యమాల రంగాలలో విస్తృతి బాగా పెంచుకుని అవసరమైనదిగా మారింది. అనువాదాల అవసరం ప్రయోజనం అవశ్యకత తెలుగు భాషలోనూ, సాహిత్యంలోనూ ఎంత విశిష్టత పెంచుకుందో ఈ వ్యాసం ద్వారా ఒక పరిశీలన చేద్దాం.

**అనువాద ప్రక్రియ :**

తెలుగు సాహిత్యంలో అనువాదాలు ఎంతో ప్రముఖ భూమికను సంతరించుకున్నాయి. అందువల్ల అనేక భాషలలోని పద సంపద, సాంస్కృతిక, కవితారీతులు మనం తెలుసుకోవడానికి ఉపయుక్తంగా ఉంది. నిజానికి అనువాదాలను ప్రోత్సహించకపోతే ఒక భాష లేదా సాహిత్యం సంపూర్ణతను సంతరించుకొనవచ్చనే అభిప్రాయం కూడా నేటి ఆధునిక విమర్శకులలో కనిపిస్తుంది. మన భాష ద్వారానే అన్నిటిని సృష్టించు కోవచ్చు, ఇతర భాషల సాహిత్యం అవసరం లేదు అనే ప్రాచీన సనాతన వాదుల వాదనలు ఇప్పుడు బలంగా లేవు. అది సరైన విధానం కాదనే అభిప్రాయం వుంది.

అనువాదం ఒక సాహిత్య ప్రక్రియగా గుర్తించి ఆ కోణంలో రచనలు చేసినట్లయితే అది ఒక ప్రమాణికతను పొందుతుంది. తద్వారా మంచి సాహిత్యం పుడుతుంది. ఎదో ఒక కావ్యాన్ని గ్రంథాన్ని అంశాన్ని తీసుకుని దానిని బాగా చదివి మన భాషలోని రాయడం అనువాదం కాదు. భాష, పదసంపద, కాల పరిస్థితులు, జీవన సంస్కృతులు, అవసరత ఇలా ఎన్నో అనువాదంతో ముడి పడి వున్నాయి. వాటిని మనం అర్థం చేసుకుని సరైన రీతిలో స్పందించి అనువదిస్తే గొప్ప సాహిత్యం ఈ తరానికి అందించవచ్చు.

కంప్యూటర్, టి.వి., సినిమా, టెలిఫోన్, రేడియో, మీడియా వంటి నిత్య అవసరమైన రంగాలలో నేడు అనువాదాల ఆవశ్యకత వాడకం బాగా పెరిగింది. ప్రజల అవసరాలకు తగినట్లుగా ఆయా భాషలలోని సమా చారాన్ని మన మాతృ భాషలోకి అనువదిస్తే ప్రతి ఒక్కరు వాటిని వినడం, చదవడం ద్వారా నేర్చుకుని, తెలుసు కుంటారు. నేడు విద్యా రంగంలోనూ అను వాదాల ఆవశ్యకత పెరిగింది. విదేశి విద్య ద్వారా విద్యా రంగం ప్రధాన భూమిక వహిస్తుంది. ప్రజలకు అవసరమైన వాటిని సేకరించి వాళ్ళ భాషలో అందించడం ద్వారా అనువాదం ప్రాముఖ్యతను పెంచుతుంది.

తెలుగు సాహిత్య రంగంలో అనువాదం ఒక ప్రక్రియగా మారడం తప్పకుండా మనం ఆస్వాదించ వలసిన విషయం. ప్రపంచీకరణ విధానమే దీనికి నిదర్శనం. భాష, సంస్కృతి, సాంకేతికత ఒక భాషలోని అంతర్గతశక్తి. దానిని అనువాద పద్ధతి ద్వారా ప్రతి ఒక్కరు తెలుసుకోవడానికి, నేర్చుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఎంతో మంది ఆధునిక కవులు అనువాద సాహిత్యం మీద విశేషమైన పరిశోధన, పరిశీలన చేశారు. దానిలోని మంచి, చెడులను విపులీకరించారు. మనం దానిని సరిగా అర్థం చేసుకుంటే అనువాద ప్రక్రియ తప్పకుండా గొప్ప సాహిత్యంగా మారుతుంది.

**భాష - సంస్కృతి - సాంకేతికత :**

**భాష :**

అనువాదాలలో ప్రధానంగా భాష అవశ్యకత ఎక్కువగా ఉంది. మనం నాగరికత వికాసం వైపు ప్రయాణం చేస్తున్న తరుణంలో తప్పకుండా భాషను బలోపేతం చేయడమే కాకుండా భాషా సంపదను పెంచుకోవలసిన అవసరం వుంది. భాషా వికాస దశ ఎప్పుడూ కొత్తగానే ఉంటుంది. పదసంపద, సంక్లిష్టత, ప్రౌఢత, నిగూఢత, భాషా వికాసానికి అవసరం. ఇవి మనలోనూ ఉంటాయి. మన అవసరాలకు తగినట్లుగా మనం సృష్టించుకోవడం జరుగుతుంది. అయితే వాటిని ప్రముఖమైన భాషల నుండి తీసుకుని మన భాషలో కలుపుకుని వాడటం వలన మన భాష యొక్క ఆవశ్యకత, విస్తృతి పెరుగుతుంది.

నాగరికత ద్వారా భాష సుసపన్నం అవుతుంది. ఒక భాష ప్రాంతీయ భాష ఉన్నప్పుడు దాని పరిణితి తక్కువగా వుంటుంది. అదే భాష జాతీయ, అంతర్జాతీయ భాషగా మారితేనే ఆ భాష యొక్క ఆవశ్యకత, అవసరం పెరుగు తుంది. ఆ ప్రభావం భాష యొక్క అభివృద్ధికి దోహద పడుతుంది. తెలుగు భాష కూడా ప్రతి కాలంలోనూ అనేక భాషలతో కలసి ఆ భాషల పద సంపదను తనలో కలుపుకుని సుసంపన్నం అయ్యింది. సంస్కృతం, హింది, ఉర్దూ, ఇంగ్లీష్ వంటి భాషల ప్రభావం మన మీద ఎక్కువగా కనిపిస్తుంది. మన భాష వికాసానికి అనువాదం ఎంతో అవసరమైంది కూడా.

**సంస్కృతి :**

అనువాదాల ద్వారా మనకు సమకూరే ప్రయోజనం సంస్కృతి పెరగడం. ఇది అనేక భాషలలోని ప్రజల అలవాట్లు, ఆచారాలు, ఆలోచనలు, ఆహారం, దైనందిన జీవితం, సంప్రదాయాలు, దుస్తులు, మొక్కలు, జంతువులు ఇలా ఎన్నో మనకు తెలియని వాటిని మనం తెలుసుకోవడానికి అనువాదం ఉపయోగపడుతుంది. అనువాద సాహిత్యం వల్ల ఆయా కాలాలలోని భౌగోళిక పరిస్థితులు, జీవన సంస్కృతులు మనం తెలుసుకోవచ్చు. అది నాగరికత వికాసానికి ఉపయోగపడుతుంది.

ప్రతి తరంలోనూ ప్రపంచంలో ప్రతి చోట సంస్కృతి అంతర్గతంగా కొనసాగుతూనే ఉంటుంది. దానికి అనువాద సాహిత్యం ఒక అవసరంగా మారుతుంది. కేవలం నేడు సాహిత్యం వినోదం కోసం మాత్రమే కాదు. దాని పరమావధి విజ్ఞాన సముపార్జన. అందువల్ల అనువాద సాహిత్యం యొక్క విస్తృతి పెరగడం వలన ప్రపంచ నాగరికత వికాసాన్ని త్వరగా తెలుసుకుని అర్థం చేసుకుని ముందుకు వెళ్ళగలం. సంస్కృతి ఎప్పుడు కాలానుగుణంగా మారుతుంది. ఇందులో ప్రజలు మానసిక వికాసం ఆధారపడి వుంటుంది. అది సున్నితమైనది. ఆ భావోద్వేగ స్థితి వల్లన గొప్ప నాగరికత తరం నుండి తరానికి మారుతుంది. అనువాద సాహిత్యం ఈ మార్పుకు పునాదిగా మారుతుంది.

**సాంకేతికత :**

అనువాద సాహిత్యంలో శాస్త్ర సాంకేతికత అవసరం పెరిగింది. ఏ సమాజమైనా, భాష అయినా తనను ఎప్పటికప్పుడు కొత్తగా మారుతుంటేనే మనుగడ సాధిస్తుంది. సాంకేతికతను వాడడం వల్లనే గొప్ప సాహిత్యాన్ని సృష్టించవచ్చు. సాంకేతికత లేకపోతే నాగరికత వికాసం జరగదు. మన సమాజం ఆ భావాలను నిత్య జీవితంలో అర్థం చేసుకునే స్థాయికి ఎదగదు. అందువల్ల సాహిత్యంలోనూ, నిత్య జీవన అవసరాలలోనూ తప్పకుండా సాంకేతికత పరిజ్ఞానం పెంచడం వల్లన గొప్ప సాహిత్యం పుడుతుంది.

సాంకేతికత ఒక భాషకు పరిమితమైనది కాదు. అందువల్ల ఏ భాషలోనైతే మనకు అవసరమైన ఆది సాంకేతిక విజ్ఞానం వుందో దానిని అనువాదాల ద్వారా తెచ్చుకుని మన భాషాభివృద్ధిని ఉపయోగించుకోవాలి. తద్వారా సాహిత్య అవసరాలను, అవకాశాలను ఇవ్వాలి. దానిని అనువాద సాహిత్యం ప్రధాన భూమిక పోషిస్తుంది. ఆధునిక సాహిత్యంలో ఎంత ఎక్కువగా సాంకేతిక

పరిజ్ఞానం పెరిగితే అంత ఎక్కువగా అది అభివృద్ధిని పొందుతుంది. దానికి అనువైనది  అనువాద సాహిత్యం అనుట సముచితమే

**అనువాదం - ఆవశ్యకత :**

తెలుగు సాహిత్యంలో అనువాదాల ఆవశ్యకత పెరిగింది. అనువాదం సాహిత్య ప్రయోజనమే కాకుండా శాస్త్ర ప్రయోజనంగా మారింది. అందువల్ల అనువాదం అవసరమైంది. నేటి ప్రసార మాధ్యమాలు ఎక్కువగా అనువాదాలు వాడుతున్నారు. దేశంలో అనేక పథకాలు, ప్రజలకు అందుబాటులోకి లేవడానికి అనువాదం తప్పనిసరి. ప్రభుత్వాల మధ్య సమన్వయం చేయడంలో అనువాదాల అవసరత పెరిగింది. విదేశి రాయబార కార్యక్రమాలలోనూ, విదేశాంగ విధానంలోనూ, ఆర్థిక రంగ సహాయసహకారాలలోనూ పొరుగు దేశాలతో జరిపే వ్యవహారాలలోనూ అనువాదం తప్పని సరిగా మారింది.

ప్రపంచ నలుమూలల నుండి విజ్ఞాన అన్వేషణ సాగిస్తున్న నేటి ఆధునిక తరానికి అనువాద సాహిత్యం, ఆవశ్యకతగా మారింది. నేటి వార్తా పత్రికలు, ఇంటర్నెట్, టెలివిజన్ ఛానళ్ళు  దేశ, విదేశీయ పరిజ్ఞానంతో ముందుకు పోతున్నాయి. ఇందులో ప్రజలను భాగ స్వామ్యం చేస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రంగాలు అనువాదం మీద ఆధారపడ్డాయి. తెలుగులో ఎంతో మంది అనువాద ఆవశ్యకత గురించిన వ్యాసాలు, సమీక్షలు చేస్తున్నారు.

అనువాదం సాహిత్య ప్రతిమల వికాసానికి బలాన్నిస్తుంది. అనువాదం లేక పోతే సాహిత్యం వికాసం లేదని విమర్శలు కనిపిస్తున్నాయి. సంస్కృతంలోని, గొప్ప సాహిత్యాన్ని తెలుగులోకి తెచ్చుకుంటున్నాము. ఇది భాషాభివృద్ధికి, సాహిత్య వికాసానికి దోహద పడుతుందనే కోణంలోనే ఆలోచించవలసిన అవసరం ఉందనేది నేటి ఆధునికుల అభిప్రాయం. ఇది సముచితమైనదే.

అనువాదాలు సాహిత్యంలో రాకపోతే మనం ఎన్నో అమూల్యమైన విషయాలను, గ్రంథాలను, వ్యక్తులను సిద్ధాంతాలను, సాహిత్యాన్ని కోల్పోయి ఉండే వాళ్ళము అనేది సత్యమే. తెలుగులో వచ్చిన అనువాదాలు తెలుగు సాహిత్యాన్ని ఉన్నత స్థాయికు చేర్చాయి. ఆధునిక సాహిత్యంలో వివిధ వాదాలు, ధోరణులు, ఉధ్యమాలు జరుగుతూనే వుంటాయి. దీని ద్వారానే ప్రాంతీయ భాష బలోపేతానికి అనువాద సాహిత్యం ఒక ప్రేరణ కావాలి. అప్పుడు భాష, సాహిత్యం విశ్వజనీనం అవుతుంది. దానికి అనువాద సాహిత్య ఆవశ్యకత ఎంతైన వుంది.

**ముగింపు :**

“అనువాద సాహిత్యం - ఆవశ్యకత - ఒక పరిశీలన అనే ఈ వ్యాసం ద్వారా తెలుగు సాహిత్యంలో అను వాదాలు ఎక్కువగా రావాలని నేను కాంక్షిస్తున్నాను. సాహిత్యంలో కొత్తదనం వల్ల భాష అవసరం వినియోగం పెరుగుతుంది. భౌగోళిక, సాంస్కృతిక, సాంకేతికత, భాష అనువాదాల విస్తృతిని పెంచుకుంటాయి. సాహిత్యం ఎప్పుడూ సమాజ ప్రయోజనాన్ని కోరుతుంది. ఆధు నికతను ఇష్టపడుతుంది. ప్రేరణ కల్గిస్తుంది. మారుతున్న సమాజ అవసరాలకు తగినట్లుగా సాహిత్యం కూడా మారవలసిన అవసరాన్ని మనం గుర్తించి నట్లయితే తప్పకుండా అనువాదాల ఆవశ్యకత తెలుస్తుంది. తెలుగు సాహిత్యంలో అనువాదాలు ఒక స్వతంత్రతను సంతరించుకుని ఉన్నాయి. తెలుగు సాహిత్య పరిపుష్టికి అనువాద సాహిత్యం యొక్క ఆవశ్యకత ఎంతో ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగులో అనువాదం - ఎ.వి.కె.చైతన్య.
2 తెలుగు భాషా సంస్కృతి - అనువాదం - భాస్కరరెడ్డి.
3. అనువాద కథ - ఇండియన్ కల్చరర్ ఫోరమ్.
4 అనువాదం ఒక కళ - ఎమ్.డి. ఉస్మాన్‌ఖాన్.

❖❖❖

# పల్లెభాష - మాండలిక పదజాలం - నిర్మాణం

- డా॥. జి. శైలమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్, పబ్లికేషన్స్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

భాష నిత్యం మారుతూ వుంటుంది. ఆదాన, ప్రదానాలు నిత్యం జరుగుతుంటాయి. భాషకు ఇదొక సహజ లక్షణం. భిన్న సంస్కృతుల ఆచార సంప్ర దాయాలకు సంబంధించిన ఆలోచనల భావ ప్రకటనను తెలియజేస్తాయి. సమాజంలో భిన్న కులాలవారు నివసిస్తున్నారు. వారు నిత్యం అనుసరించే ఆచారాలు మరొక సామాజిక వర్గానికి భిన్నంగా వుంటాయి. ఈ క్రమంలో కొత్త పద సృష్టి జరుగుతూవుంటుంది. భాషా వ్యవహర్తలు తమ మాతృభాషను మరచిపోకుండా వుండాలి. భాష జీవంలో వుండాలంటే వ్యవహర్తలుండాలి. భాషలో భాగమే మాండలికం, యాస.

అచ్చతెనుగు సంపద వర్ణం, పదం, పదాంశం, వాక్యం, వాక్యంలో వున్న సంబంధాలు, రకాలు, భాషలో వున్న పదజాలం కింది కులాల వాడుక భాషలో నేటికి నిలిచే వున్నాయి. వాటిని మనం సేకరించగలిగితే పెద్దమొత్తంలో పదసంపద భావితరాల వారికి అందుబాటులో వుండే అవకాశం వుంది.

''నల్లరేగటిసాల్లు' కథా సంపుటిలో ముఖ్యంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు చిత్రించారు. ఆ సమస్యల చుట్టు అలముకున్న బాధలన్నీ ఈ కథా సంపుటిలో వున్నాయి. మాదిగల భాష, యాస, వారు మాటాడేటపుడు పదాలకి మధ్యలో హల్లులను తొలగించడం, మరి కొన్నింటిని వర్ణవ్యత్యయం చేయడం కొన్ని పదాలు పదాదిలో దీర్ఘంరావడం, పరుషాలు సరళాలు కావడం, వాక్యాల మధ్య విరామం లేకుండా వుండటం ఈ గ్రంథం ద్వారా కాని భాషా విశేషాలు, నిర్మాణం తెలుసుకోవచ్చు.

## సామెతలు : (Proverbs)

1. ''అవ్వేడ్వంగ బిడ్డేడ్సినట్టు'' - మాన్యెం - జూ.సు. పుట:18.

ఏమ్మంచి తమ్మి అంత కరువు గొట్లాడ్తంది వూరికి పిడికెడు బూడిది బుట్టకుంటైతంది. సరేగనీ వూల్లెట్లున్న త్తమ్మీ....'' ''గట్లనే వున్నది. అవ్వే......''

2. ఎలుమోలున్న ఊరుపాడు ఎనుపలున్న కొట్టం పాడు - చిం.బా. పని - పుట:219.

చిందువాండ్లు బగ్గడోల్లని మోటుగ మాట్లాడతరని అటువోయె ఇటురాయే అంటరని, కుక్కల కొడుకులని, సాడుదాగినోడా అని తిడతరని వాళ్లు జల్దిరారు. ఆల్ల ఆడోల్లను పిల్లగాండ్లనూ రానియ్యరు. ఆల్లదో నీల్గుడు లోకం అంటరు గదా. ఏలుమోలున్న......''

3. 'గడియ తీరిక లేదు దమ్మిడి ఆమ్దాని లేదు' - మాన్యం - పుట:22.
4. డొక్కల్ల బుట్టిన డక్కలోల్లతోని కంచం పొత్తేగాని మంచం పొత్తులేదు'' మాన్యెం - జూ.సు. పుట:19.

రాజక్క ఒక మన్నెపైనను చేస్కున్నది. ఆమె రూపు జూసి చానమంది మొజుపడ్డా మంత్రాలత్తయని భయపడి ముందుకురాలే'' డొక్కల్ల......''

5. మగవాడి అదుపులేని పిల్లలు ముగుతాడులేని ఎద్దులని లోకోక్తి - పుట:199.
6. 'వూరు మీది సద్ది వుట్టి మీది సమరు' - మాన్యెం - జూ.సు. పుట:21

వూరులో అందరినడిగి అన్నం తింటారు. వండి వుట్టి మీద పెట్టె పని లేదు. మిగిలితే ఉట్టిమీద పెట్టు కుంటారు.

7. సల్లకొచ్చిగురిగి దాసినట్లు పుట: 171.

## జాతీయాలు : (Idioms)

1. అంబాద మనిషి - తెలియనివాడు.

పెండ్లం యాడికి జెపితె గాడికె - పుట.178.

2. ఉప్పరి పనులు - చిన్న చిన్న పనులు పొలం పనులు కాకుండా చేసే మిగిలిన పనులు "ఆళ్ళు ఉప్పరి పనులు మాని పొలాల్ల నాగండ్లు కట్టింద్రు.
3. గలిజు లెక్కలు - మురికి పనులు, భయం భక్తి లేని పనులు.

మూడుసు బొక్కతోటి నన్ను తయారు సేస్తవా గిట్ల గలిజు లెక్కలు సేసినావు.

4. నోటిపాదోడు - తక్కువ మాట్లాడేవాడు.

మొగుడు ఎల్లప్ప నోటిపాదోడు

5. నోసుకొని పుట్టినవే: గీ కూలినాల్జెయ్యాలె, అండాలె పెట్టాలె అనే ముచ్చటేలేదు. "నోసు......" పుట:21.
6. పొట్టగంజి జీతగాడు - దినసరికూలి

రోజూవారి కూలీ, వెట్టిచాకిరీ కూలీ దినాం రానీకె ఏడైతది పొట్టగంజి జీదగాడాయె - పుట:179.

3. తిట్లు : ప్రతి సామాజిక వర్గంలో నిత్య వ్యవహారంలో సర్వసాధారణంగా వుంటాయి.

1. ఆని కులంల నాగలుగులు - మాన్యెం. పుట:23.
2. ఆని తండ్రికి నాసాడు,
3. ఎవడు బొందిచ్చిండో
4. గీకులం నాశనంగాను,
5. దీనంట్ల పీనిగెల్ల

## క్రియల చివర మార్పు :

క్రియాంతంలో టకారం, డకారం రావడం సహజం. వీరి ఉచ్చారణలో (డు) రావడం జరుగుతుంది. రేఫ ఉచ్చారణ వుంటుంది.

1. అమ్మొస్తుంద్రు
2. ఎవరొచ్చింద్రు
3. కట్టింద్రు
4. కిసుక్కుమన్నది = నవ్వుతుంది.
5. తిసింద్రు
6. తిర్గ వట్టింది = తిరుగుతుంది.
7. పోతుంద్రట
8. బెలిల్లింద్రు = బయటకు వెళ్లారు.

## క్రియలపై నామవాచకాలపై 'తాళ్ళ' తల ప్రత్యయం చేరుట :

1. అడిగే తాళ్ళకు
2. అనే తాళ్ళకు
3. అమ్మ సెప్పె తాళ్ళకు
4. ఎదురొచ్చెటాళ్ళకు
5. కోచ్చే తాళ్ళకు - (యింటి కోచ్చేతాళ్ళకు)
6. గంటయ్యే తాళ్ళకు
7. వెలిగించేంతల
8. పడేతాళ్ళకు
9. పిలిసే తాళ్ళకు
10. లంగలేసుకునే తాళ్ళకు
11. సూసే తాళ్ళకు

## చ - స: 'చ' పలకాల్సిన చోట 'స', 'త' కారవుచ్ఛారణ :

1. ఒక్కతానికి - ఒక్క చోటికి
- "కాళ్ళన్ని ఒక్కతానికి ముడ్చుకుంట బిర్ర బిగుసుకపోతున్నాయి. భూ.బి. - పుట:3.
2. చందమామ - సందమామ
3. చప్పట్లు - సప్పట్లు
4. చాటింపు - సాటింపోలే
5. చినుకు - సినుకు - చిగురు - సిగురుటాకుల "ఆనసినుకులకు సిగురుటాకుల లెక్క తడిసి ముద్దవుతనే" భూ.బి. - పుట:3.
6. చిన్నగ - సిన్నగ
7. చీకటి - సీకటి
8. చుట్టు - సుట్టు
9. చూసిన - సూసిన
10. చూస్తున్నాయి - సుస్తన్నయి
11. చెప్పె - సెప్పెతాళ్ళకు
12. చెరువు - సెర్వుకాడికి
13. చేసిన - సేసిన
14. నీళ్ళు చల్లి - నీళ్ళుసల్లి
15. సాపేతాళ్ళకు - చాపేటప్పటికి

'నాయినా...... నాయినా..... పై సలియ్యే పైసలియ్యే' అంట

సేతులు సాపేతాళ్ళకు - భూ.బి.పుట:2.

16. సేతులు - చేతులు

## హ్రస్వ దీర్ఘాలు : హ్రస్వం ఉచ్ఛారణ :

పదాదిలో హ్రస్వ ఉచ్ఛారణ ఉండాల్సింది దీర్ఘ ఉచ్ఛారణ రావడం జరుగుతుంది.

1. ఊదర - ఉదన (ఉదనగోట్టం)
2. కొడతారు - కోడ్తరు
3. కొత్త - కోత్త
4. గొట్టం - గోట్టం
5. తంగేడుపూలు - తాంగేడుపూలు
6. పొద్దు - పోద్దుగాల
7. పొయ్యి - పోయ్యి
8. పొలం - పోలం
9. బొట్టు - బోట్టు
10. వరసలు - వారసలు
11. వొకతి - వోకతి (ఒకటి)

8. 'వ - ఆ' - 'వ' వుండాల్సిన చోట 'ఆ' ఉచ్ఛారణ వుండటం.

'ఆనసినుకులకు సిగురుటాకుల లెక్క తడిసి ముద్దవుతనే' భూ.బి. - పుట:3.

'వాన' - ఆన

వాటిని - ఆటిని

వాకిట్ల - ఆకిట్ల

వాళ్ళ - ఆళ్ళ పొలం

వాళ్ళ - ఆల్ల

9. అ బదులు గ ఉచ్ఛారణ: పదాదిలో 'అ' ఉండాల్సిన చోట 'గ' ఉచ్ఛారణ వుంటుంది.

అది - గది - గది సూచి నా ముఖం నల్లగా మారిపోతుంటే.

అట్ల - గట్ల - నువ్వుగట్ల మొఖం ఎందుకు పెట్టావు.

10. పదమధ్యలో 'ర'కార లోపం: ఊరుకోడు - ఊకోదు, వూకోదని

11. "క్ష - ష" ఉచ్ఛారణ: క్షణంలో - షనంల క్ష / ష ఉచ్ఛారణ

**12.** అ - ఎ ఉచ్ఛారణగా మారుట:

'కెని' - 'కని' క-అ, 'ఎ' చేరి 'కెని' అయింది.

అమ్మకడుపుల కెని వచ్చిన పసిపోరలు సల్లగాలికి ఉక్కిరి బిక్కిరైనట్ల కాళ్ళున్ని ఒక్కతానికి ముడ్చుకుంటాయి" భూ.బి. -పుట:3.

**13.** 'ఇ' - ఆగమంగా వచ్చి చేరుతుంది. పదాల ముందు 'ఇ' ఆగమంగా వస్తుంది.

పైసలు పడిన సంతోషంల పుస్తకాలు తీసుకుని

ఇస్కులుకు ఉర్కినము (భూ.బి.-పుట:2)

స్కూలు - ఇస్కూలు.

14. డ, ప : ఉచ్ఛారణలో కనుమరుగవుట. డ, ప కు బదులుగా 'న, మ' అనునాసిక ఉచ్ఛారణ వస్తుంది.

- గన్మట్ల - గడపట్లో

"నాయిన కనుమరుగైయే దాకా గన్మట్ల నిలవడి నాయినను మురిపెంగ సూస్తున్న" భూ.బి.2

15. హ - క : హకార ఉచ్ఛారణ చేయాల్సిన చోట 'క కార ఉచ్ఛారణ వుంటుంది.

సైకిలుక్యాడిలు - సైకిలు హ్యాండిలు

"నాయిన సైకిలు క్యాడిలుకు సంచిని తగిలేసు కుంట"

(తగిలించుకోవడం) (పు:2, భూ.బి.)

16. న - కార, వకారలోపం: పదాలు వాక్యాలలో కలిపి మాట్లాడేటప్పుడు వకారం, నకారం లోపిస్తుంది. వీటికి బదులుగా యడాగమం రావడం.

"యింట - వినుట - "

(అరె సెప్తుంటే గూడ యింట లేవేందే" పుట:1, భూ.బి)

'ప' పకారం పలకాల్సిన చోట - 'వ' కార వుచ్ఛారణ వీరి భాషలో వుంది.

ఇనవడనట్లే - ఇనపడనట్లే / (ప/వ)

17. ద్విత్వ'ళ' కార ప్రయోగం: 'ళ్ళు' - పదాలకి చివర, పాటలు పాడేటప్పుడు నామానికి చివర 'ళ్ళు' ద్విత్వ మూర్ధన్య 'ళ' కారం రావడం విశేషం.

- వాగుళ్ళు పారేను / వరదళ్ళు పొంగేను / ఆలు గళ్ళు దాటేను/ ఆకిళ్ళు నిండేను "వా" - భూ.బి.పుట:3. వర్షాలు వచ్చి పంటలు బాగ పండాలని రైతులు సంతోషంగా పాడుకుంటారు.

వాగుళ్ళు - వాగులు / వరదళ్ళు - వరదలు / అలుగుళ్ళు - అలుగులు/

ఆకిళ్ళు - వాకిళ్ళు / భూముళ్ళు - భూములు / గుండెళ్ళు - గుండెలు.

**18.** ధ్వన్యనుకరణ : వీరి వాడుక భాషలో ఎక్కువగా ధ్వన్యనుకరణ పదాలు వస్తాయి.

1. ఆడుకుని, ఆడుకుని "ఆలీంద్ర పురుగుల తోటి ఆడుకుని ఆడుకుని మేము అలిసిపోతాం" - భూ.బి. - పుట : 3.
2. ఏమ్లే ఏమ్లే - ఏమిలేదు.

ముసిముసిగా నవ్వుతా "ఏమ్లే...ఏమ్లే....అంట" భూ.బి.- పుట:5.

3. ఒకలం వట్టక ఒకలం: 'ఒకలం' అనే పదం రెండుసార్లు వచ్చింది. ఒకరెంబడి ఒకరు వెళ్లాం అనే అర్థాన్ని స్ఫురిస్తుంది.

"నేను సెల్లీ నాయిన పనికి పోతున్నడని సమజయ్యి ఒకలం వట్టక ఒకలం నాయిన సైకిలు కాడికి ఉర్కచ్చి హ్యాండీలు పట్టుకున్నాం" భూ.బి.పుట:2.

4. కిల్ల కిల్ల - కిల్ల కిల్ల నవ్వింది.
5. గిట్ల గిట్ల - గిట్ల గిట్ల మట్టంగా రొండుగా పెట్టాలి.

ధ్వనిని అనుసరించి వచ్చే పదాలు సందర్భాన్ని బట్టి ధ్వన్యనుకరణలు వస్తుంటాయి.

6. గిద్ద గిద్ద - నా ఆర్కతులు సూసి గిద్ద గిద్ద ఉర్కొచ్చి
7. గున్న గున్న : ఆలీంద్ర పురుగులు భూతల్లి వడిల పగడాలు సల్లినట్ల గున్నగున్న నడుస్తున్నాయి (భూ.బి.పుట:3)
8. తక్వ తక్వ - తక్వ తక్వ చేసుకుంట పొట్టి
9. తిర్గుతా తిర్గుతా
10. నడ్మ నడ్మ - పక్కపక్కనే

- నడ్మ నడ్మ ముద్దబంతి, పోకబంతి పూలు నువ్వా నేనా అన్నట్ల పెర్గుతున్నయి - భూ.బి. పుట:5.

11. పేరుస్తా పేరుస్తా
12. రపరప - తొందరగాకోయడం.

ఓనరుగా ఆటిని పక్కకు కొడవలితో జరుపుతనే రప రప గడ్డిని కోయవట్టింది - భూ.బి.5

13. రఫ రఫ - రఫ రఫ తెంపుతుంటే
14. రయ్యి రయ్యి - వేగంగా

అమ్మను సూసిన సంతోషంల రయ్యి రయ్యిన మేక పిల్ల లెక్క వరాల పొంటి అమ్మకాడికి" భూ.బి. - పుట:5.

15. లోల్లి లోల్లి - "పోరగాండ్ల మందరం కలగా పులగంగా లోల్లి లోల్లిగా సెప్తుంటే" - భూ.బి. పుట:4. అల్లరి = అందరు ఒక్కసారిగా చెప్పడం
16. సట్ట సట్ట - వేగంగా వెళ్లడం.

(: ఆ మాట యిని గూడ ఇనవడనట్లే సట్ట సట్ట పోలం దిక్కు పోతుండు) భూ.బి.పు:1.

17. సర్రు సర్రు : నేలను నాగలి దున్నేటప్పుడు భూమి రెండు భాగాలుగా విడిపోయేటప్పుడు చేసే శబ్దాన్ని సర్రు సర్రున అని ప్రయోగించారు.

"నాగలి భూమిని సర్రు సర్రున చీరేస్తా పోతుంటే పొల్లం గుల్ల వారవట్టింది" పుట: భూ.బి. పుట:3.

19. సమయవాచకాలు :

ముఖం తిప్పి తాళ్ళకే - నిలువునా, అడ్డంగా ముఖం తిప్పి తాళ్ళకే బెల్లయింది (పు:5, భూ.బి.)

ఆయల్ల - ఆ దినం, ఆ వేళ, ఆ రోజు.

**20.** పురుగులు : ఆలీఁద్ర పురుగులు, జింగన్నలు

"యింగ కొన్ని దినాలైతే జింగన్నలు దోరుకుతాయి" - పుట:భూ.బి.4.

**21.** మొక్కలు, పూలు, కాయలు :

గడ్డిముండ్లు, పల్లేరుకాయులు, గడ్డిమొక్క, తుమ్మచెట్టు, కొర్వెచెట్టు అడవి మల్లెచెట్టు

ఉప్పుపూలు, గునుగుపూలు, తాంగేడు పూవులు, బెల్లంతపూలు

ముద్దబంతి, పోకబంతి, తుర్కబంతి - బంతిలో రకాలు.

ఆనిగెంకాయ - సొరకాయ

22. వారాల పేర్లు - వర్ణలోపం : (ఇ, వ)

శనారము - శనివారము

ఐతారము - ఆదివారము

"ఆరం దినాలు తిర్గక ముందే పోలాలల్ల యిత్తనాలు వడినయి శనారము ఐతారము వచ్చిందంటే యింటిల్లాదులం పోలంకాడనే" భూ.బి.-పుట:3.

యింటిల్లాదులం - ఇంటిల్లపాది, ఇంట్లో అందరు

యింటిల్లాదులం - పదాల నూతన సృష్టి మాండలిక పదజాలం అనేకం పల్లెవాసుల వ్యవహారికభాషలో దర్శనమిస్తాయి.

**23.** ఆంగ్ల, హిందీ పదాల ఉచ్చారణ :

పల్లెవాసుల ఉచ్చారణలో ఇతర భాషాపదాలు మార్పు చెందిన విధానం :

1. ఇస్కులు - స్కూలు
2. ఈజీగ - ఇజీగ
3. కామోష్‌గా - కామ్‌గా - మౌనంగా వుండటం.

అందరి దిక్కు టీచరు చూసేసరికల్లా అందరం చాలా కామోష్‌గా వున్నం - పుట:4

4. కిలాసు టీచర్ - క్లాస్ టీచరు.
5. బెల్లయి - బెల్ - గంట మ్రోగడం.
6. యింటరుబెల్లు - ఇంటర్‌వెల్లు / విరామ గంట
7. యిస్కటు - షర్టు - చొక్కా.
8. సమజయ్య సమజ్‌గానట్ల - అర్థమవడం - హిందీ.

24. మాండలిక పదజాలం :

1. అదరాబదరా = తొందరగా
2. అద్దున - అందులోను పు:179
3. ఆరున్నొక్క రాగం = ఏడురాగాల్లో ఒకరాగం (ఆరో రాగం), ఏడుపు
4. ఆర్కతులుసూసి = చేతులవైపు చూసి
5. ఆలతు - వైపు (పొయ్యిల గాలి ఉదుతా నా ఆలతు సుస్తనే వుంది) భూ.బి.పు:8.
6. ఉదన గొట్టం = గాలి ఊదే గొట్టం
7. ఎద్దు ముడుసు బొక్క = ఎద్దు మాంసపు ఎముక
8. ఎద్దుముడుసు బొక్క - ఎద్దు ఎముక
9. ఎఱ్ఱయి - ఎరుక, తెలిసి
10. ఓదిగే యాలకు = సాయంత్రం (సూర్యుడు)
11. కీక బెట్టింది - కేకపెట్టింది
12. కొప్పెర - ముసుగు గుడ్డగా చేసుకోడం. అమ్మకొంగును కొప్పెర సేసుకుని సీకటిపడే యాల్లకు యిల్లు సేరుతుంటాం - భూ.బి. - పుట:4.
13. గంద్కనే = అందుకనే.
14. గన్మకాడ = గుమ్మం దగ్గర
15. గన్మట్ల = గుమ్మంలోనే
16. జరైనంకా = కొంచెం సమయం అయినాక
17. జాలట్లకు - నీళ్లతొట్టె
18. తపుకు = పెద్ద ప్లేటు, డీసు
19. తాపుకల - పళ్లెం.

"తెచ్చిన పూలను తాపుకుల పేరునస్తుంటే నడ్మకుడుకపెట్టి గౌరమ్మను"

20. తెంపుతది - గొడవలను పరిష్కరిస్తుంది.
21. దప్పు - డప్పు

22. దమ్మార్సుకున్నరు - దాహం తీర్చుకున్నారు
23. నా ఆలతు = నా వైపు.
24. నెర్రేల్ల - పగుళ్లు, నెర్రిలు - పగుళ్లు నెర్రేలలల్లో నెర్రిలు పడిన నేల్లో - నెర్రేలల్ల అని వాడుకభాషలో వున్నాయి.
"కోరలు సాచిన నెర్రేలల్ల పాలుగారినట్ల నీల జల్లులు" ఏరులై పారినయి" భూ.బి.- పుట:2.
25. పత్తా యించుకోడు - నిర్ణయించుకోడం.
26. పూరకాంగనే - పూర్తికాగానే
27. పూరగయ్యింది = పూర్తయింది.
28. పొయ్యి పొందిచ్చి - పొయ్యిని వెలిగించి
29. బగారన్నం - అన్నం
30. బిక్కసచ్చినా - భయపడిపోవడం
31. బిర్ర బిగుసుకపోవడం : చలికి వణికిపోవడం.
32. బువ్వ - అన్నం
33. మస్తుకోపం = ఎక్కువ కోపం
34. మలుపుకొని - తిప్పుకొని
35. మర్లుట - తిరుగుట (ఎనుకకు మర్లిసూస్తా)
36. మిక్కుటంగా - ఎక్కువగా పు:179
37. యిస్స - హక్కు
38. యిస్సదారి - హక్కుదారి
39. రంజిగ - ఖచ్చితంగా
తక్వ కులపోల్లకీ బతుకమ్మ పండగ లేదు అని రంజిగ అనేంతలనే - భూ.బి. - పుట:7.
40. రొట్టెబిల్ల = చిన్న జొన్నరొట్టె - 180
41. లెంకులాడ్తుంటే - వెతుకుతుంటే
42. వంతన = సంప్రదాయం, వంతు, మనయిండ్లల్ల బతుకమ్మ ఆడడు వంతన లేకుండా పోయింది.
43. వరంపొంటి - వరుసగా కోసుకుపోవడం భూ.బి.5 ("వరంపొంటి కోసున్న గడ్డినంత ఒక్కతానికి కుప్ప లేస్తావున్న" భూ.బి. -పుట:5)
44. వశపడకొచ్చింది = వశపర్చుకోవాలో తెలియడం లేదు.
45. వొంతనలేదు - "వొంతన లేదంటే గాబతుకమ్మను మన మాదిగోళ్ళ యిండ్లల్ల సెయ్యగూడదంట" - భూ.బి.పుట:7.
46. సిమిట - పట్టకారు
47. సిమిని = దీపం (అమ్మయిండ్లకు పోయి సిమిని వెలిగించేతల)
48. సియ్య - మాంసం
49. సోంచాంచక - ఆలోచన చేయకుండా, ఆలోచించకు
50. సోంచిల - మనస్సులో (నా సోంచిల బతుకమ్మ సుడులు తిర్గతనే వుంది - భూ.బి.పుట:7)

తెలుగు భాషలో ప్రాంతాన్ని బట్టి ఒక్కో మాండలికం వాడుకలో వుంటుంది. తెలంగాణా మాండలికం, రాయల సీమ మాండలికం, శ్రీకాకుళం మాండలికం భిన్నంగా వుంటాయి. ప్రామాణిక భాష నేటి పత్రికా మాధ్యమాల్లో వుంటున్నాయి. మాండలిక పదాలు ఒక్కో సాంఘిక సమూహంలో భాషా వ్యవహర్తలు వృత్తిని బట్టి, కులాన్ని బట్టి ఏర్పడిన జీవన విధానంలో భాగంగానే భాష ఏర్పడు తుంది. వారి భాషలో సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యక్ష మవుతాయి. జూపాక సుభద్ర, గోగుశ్యామల సంపాద కత్వంలో వెలువడిన "నల్లరేగటి సాల్లు" కథాసంపుటిలో వచ్చిన కథల ఆధారంగా మాండలిక, పల్లె పదాల పరిశీ లన చేయడం జరిగింది.

**ఆధార గ్రంథాలు :**

జూపాక సుభద్ర, గోగుశ్యామల - "నల్లరేగటిసాల్లు" ప్రచురణ - 2006.

❖❖❖

# కాళోజీ జీవన రేఖలు

– డా॥. బోయిన్‌పల్లి ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల (స్వ), నిజామాబాద్.

కాళన్నను యాది చేస్కోవడమంటే... తెలంగాణ భాషను, యాసను యాది చేస్కోవడమే; తెలంగాణ ఉద్యమాల చరిత్రను యాది చేస్కోవడమే; రాజకీయ, సాంఘిక చైతన్యాలను యాది చేస్కోవడమే; సామాన్య ప్రజల హక్కుల సాధన ఉద్యమాలను యాది చేస్కోవడమే; వేయి సంవత్సరాల ధిక్కార చరిత్ర కలిగిన ఓరుగల్లును యాది చేస్కోవడమే; పాల్కురికి సోమన, బమ్మెర పోతనల వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఒక యోగి, యోగకవిని యాది చేస్కోవడమే.

కాళోజీ నారాయణరావు కాళోజీ - కాళన్నగా తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితుడు. సాధారణంగానే జీవించి అసాధారణమైన రీతిలో ప్రజల మదిలో నిలిచిపోయిన ప్రజలమనిషి కాళోజీ. సార్థకమైన జన్మ కాళన్నది. మాటలకు చేతలకు నడుమ ఏమాత్రం అంతరం లేని మనిషి కాళోజీ. సామాజిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాలన్నింటిలో తనదైన ముద్రవేసి ప్రజాజీవితాన్ని ప్రభావితం చేసిన వైతాళికుడూ, ప్రజాకవీ కాళోజీ.

'మొదటి ప్రపంచ యుద్ధంతోపాటు నేను భూమిమీద పడ్డను' అని తన ఆత్మకథలో చెప్పుకున్నట్లుగా... కాళోజీ 1914 సెప్టెంబర్ 9 నాడు కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్ళి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మది కర్ణాటక; తండ్రి కాళోజీ రంగారావుది మహారాష్ట్ర. నిజాం సంస్థానానికి చౌథ్ వసూలు చేయడానికి కాళోజీ రంగారావు తాత గుండోపంత్ మహారాష్ట్ర నుండి వరంగల్ జిల్లాకు వచ్చాడు. అలా వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. కాళోజీ ప్రాథమిక విద్యను మడికొండలో చదివాడు. ఉన్నత విద్యను వరంగల్, హైదరాబాద్‌లో చదివాడు. 1939లో న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. 1940లో న్యాయవాద వృత్తిని చేపట్టాడు. అదే సంవత్సరం కాళోజీకి రుక్మిణీబాయి (యాదక్క)తో పెళ్ళి జరిగింది. వారికో కుమారుడు పేరు రవికుమార్.

వరవరరావు సార్ అన్నట్లు... వరంగల్‌లో చూడాల్సినవి రెండే. ఒకటి - వేయి స్తంభాలగుడి (కాకతీయ రుద్రదేవుడు నిర్మించిన చారిత్రాత్మక దేవాలయం. హనుమకొండ నగర నడిబొడ్డున ఉంది. అది మనవారసత్వ సంపద). రెండు - కాళోజీ బ్రదర్స్ (ఒకరు మన కాళోజీ, మరొకరు కాళోజీ అన్నగారైన కాళోజీ రామేశ్వరరావు గారు). కాళోజీని ఏడునెలల వయసున్నప్పుడు అన్న రామేశ్వరరావు భుజంమీద ఎత్తుకున్నాడంటే ఇక ఆయన చనిపోయేవరకూ మోసాడు. అంటే తాను జీవించిన 88 ఏళ్ళలో 83 ఏండ్లు నా అన్ననే ముళ్ళ కిరీటం వంటి నన్ను, నా సంసారాన్ని భరించాడు అని తన అన్న గురించి చాలా గొప్పగా చెప్పుతాడు కాళోజీ.

కాళోజీ సమాజం గురించి పట్టించుకుంటే, తన సంసారాన్ని అన్ననే ఇంకో ఆలోచన లేకుండా జీవితాంతం పోషించాడు. పట్టించుకున్నాడు.

'ఎన్నేండ్లు వచ్చినను చిన్నవాడనటంచు / అతి
గారవము తోడ అన్ని సమకూర్చుచు /
ఆటలకు పాటలకు అవకాశమిచ్చిన / అన్నయ్యకీ
'గొడవ' అర్పితము చేతు'

అని కాళోజీ తన 'నా గొడవ' ను అన్న రామేశ్వరరావుకే అంకితం ఇచ్చాడు.

కాళోజీ (1914-2002) చరిత్ర ఉద్యమాల చరిత్ర... తెలంగాణ ఉద్యమాల చరిత్ర కాళోజీ చరిత్ర... కాళోజీ చిన్నప్పుడు మడికొండలో వాళ్ళ నాన్న రంగారావుగారి దగ్గర, వానమామలై వెంకటాచార్యుల దగ్గర చదువుకున్నాడు. గంగిరెడ్డు కవి పల్లా దుర్గయ్య, అభినవ పోతన వానమామలై వరదాచార్యులు క్లాస్‌మేట్స్ అవడం వల్ల కాళోజీకి చిన్నతనంలోనే కొంత సాహిత్య వాతావరణం

ఏర్పడిందని చెప్పవచ్చు. దానికి తోడు కుటుంబ వాతావరణం వల్ల కలిగిన కన్నడ, మరాఠీ, ఉర్దూ భాషల పరిచయం - నిరంతర పఠనం కాళోజీలో కవి పుట్టడానికి కారణమయ్యాయి. బాల్యంలో కాళోజీ తల్లి రమా బాయమ్మ మరాఠీ వీరుల గురించి ముఖ్యంగా వీర సావర్కర్ గురించి కథలు కథలుగా చెప్పేది. రాజకీయంగా తిలక్ దృక్పథం కలిగిన కాళోజీ మేనమామ పండిత సర్దేవ శాస్త్రి గారితో కలిసి ఆర్యసమాజ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల తెలంగాణ ప్రజల దుస్థితి, నిజాం నిరంకుశ పాలన కాళోజీకి చాల చక్కగా అర్థమయ్యాయి.

పదహారేళ్ళ వయస్సులో అంటే 1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. ఇక్కడే అతనిలో ఉద్యమబీజం పడింది. అదే సంవత్సరం 1930లో జోగిపేటలో మొదటి నిజాం ఆంధ్ర మహాసభ జరిగింది. తర్వాత వరుసగా పన్నెండు మహాసభలు జరిగాయి. అన్నింటిలో కాళోజీ పాల్గొన్నాడు. కాళోజీకి ఇంటర్ చదువుతున్నప్పుడు క్షయ వ్యాధి వచ్చింది. క్షయసోకిన ఊపిరితిత్తిని తీసేశారు. అప్పట్నించి కాళోజీ ఒంటరి ఊపిరితిత్తివాడైనా పోరాట పటిమతో తన ఎదిరించే శక్తిని మాత్రం కోల్పోలేదు. హైస్కూల్‌లో చదివేటప్పుడు గణపతి ఉత్సవాల్లో పాల్గొనే విద్యార్థులకు ఒకపూట సెలవు ఇవ్వలేదని 1600 మంది విద్యార్థుల సంతకాలు సేకరించి, విద్యార్థులే సెలవు ప్రకటించుకున్నట్లుగా ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం ఇచ్చాడు కాళోజీ. అలాంటి తిరుగుబాటు తత్వం, స్వేచ్ఛాప్రియత్వం కాళోజీలో 16 ఏళ్ళ వయసులోనే ఆరంభమయ్యాయి. ప్రజల అభీష్టం వైపు నిలబడడం, ప్రజలకేది కావాలో దానికోసం పోరాడడం కాళోజీ తత్త్వమైంది.

వ్యక్తిపరంగా కాళోజీని మంచి ఆర్గనైజర్‌గా చెప్పవచ్చు. 16 ఏళ్ళ వయసులో గణపతి ఉత్సవాలు, గ్రంథాలయోద్యమాలు, ఆర్యసమాజ కార్యక్రమాలు, కాంగ్రెస్ సత్యాగ్రహ ఉద్యమాలు, నిజాం ఆంధ్రమహాసభ పోరాటాలు మొదలైన వాటిని వయసుకు మించిన శక్తితో సమర్థవంతంగా నిర్వహించి ఆనాటి ఉద్యమ పెద్దలతో శెభాష్ అనిపించుకున్నాడు కాళోజీ. తర్వాతి కాలంలో పౌరహక్కుల ఉద్యమాల్లోను, ప్రజాపోరాటాల్లో, ప్రజా చైతన్య కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండి యువతతో షహర్ అనిపించుకున్నాడు కాళోజీ. తన 88 ఏళ్ళ జీవితకాలంలో వచ్చిన అన్ని ఉద్యమాల్లో పాలు పంచుకున్న అపూర్వ వ్యక్తిత్వం కాళోజీది. 17 ఏళ్ళ వయసులో 1931లో కాళోజీ గురువుగారైన గార్లపాటి రాఘవరెడ్డిగారి సాహచర్యం వల్ల కాళోజీలో కవితా రచనకు ప్రేరణ కలిగింది. కాళోజీ కవిత్వాన్ని ఒక తక్షణ అవసరంగా భావించాడు. ఎందుకంటే సమకాలీన రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజలను చైతన్యపరచడానికి తాను చేసే ఉపన్యాసాల కంటె కవితలే సూటిగా, శక్తివంతంగా ఉపయోగపడతాయని కాళోజీ కవితా రచనను తలకెత్తుకున్నాడు. అయితే కాళోజీకి కవిత్వం పరమావధి కాదు. ప్రజా చైతన్యం పరమావధి. అందుకే కాళోజీ కవిత్వం టెక్నిక్ కవిత్వం కాదు, కమ్యూనికేటివ్ కవిత్వం.

ఒక మనిషి తాను బతికిన కాలంలో కలాన్నీ, గళాన్నీ ఒకే వాడితో ఉపయోగించి రచనలోను, ఆచరణలోను ఒకే నిశిత వైఖరితో పోరాటం కాళోజీ జీవితంలో మనకు ప్రస్ఫుటమౌతుంది. నిజాం నిరంకుశ పాలనకు ప్రజలు విసిగి, బతుకు చితికి ఎదురు తిరుగుతున్న రోజుల్లో కవిగా కాళోజీ 'నా గొడవ'ను ప్రకటిస్తూ ముందుకు సాగాడు. సంక్లిష్టమైన తెలంగాణ సామాజిక జీవితంలో పౌరహక్కులకు ఏ స్థాయిలో భంగం కలిగినా ప్రతిఘటించాడు. బాధితులను చూసి కన్నీరు కారుస్తూ చలించిపోయాడు. ఆ నేపథ్యమే కాళోజీని ప్రజాకవిని చేసింది. తన చుట్టుపక్కల జరిగే ప్రతి విషయానికి స్పందించి తన ఆలోచనతో - అసమ్మతితో; నిరసనతో - ధిక్కరణతో... ప్రతిఘటనతో సమాజంలో ఉన్న వంకరలను సరిదిద్దడానికి చేసిన బృహత్తర ప్రయత్నమే కాళోజీ కవిత్వం.

ఎన్నో సందేహాలు - ఏవేవో సమాధానాలు; ఎన్నో ప్రయత్నాలు - మరెన్నో సంఘర్షణలు కాళోజీ జీవన ప్రస్థానంలో అతన్ని నీడలాగా అనుసరించాయి. ఈ క్రమంలో ఎన్నో ఇజాలు కాళోజీని ప్రభావితం చేసినా ఏ ఇజానికి లొంగకుండా 'ప్రజాయిజానికి' బద్ధుడై సమాజంలో జరుగుతున్న అలజడిని నిర్మొహమాటంగా అక్షరబద్ధం చేసిన ప్రజల మనిషి - ప్రజాకవి కాళోజీ. శ్రీశ్రీ కాళోజీని ఫ్రాన్స్ కవి లూయీ ఆరగాన్‌తో పోల్చాడు. సంచార జ్ఞానం విషయంలో వేమన, సానె గురూజీలతో పోల్చుతాడు. స్థూలంగా... 1.1930ల నుండి ఆంధ్ర మహాసభ గురించి, 2. నిజాం వ్యతిరేక పోరాటం - రజాకార్లపై ప్రతిఘటన గురించి, 3. నిజాం తలపెట్టిన సంస్కరణలు - కుహనా బాధ్యతాయుత ప్రభుత్వం గురించి, 4. రాజ్యహింస గురించి, 5. స్వాతంత్ర్యంపై తొలగిన భ్రమ గురించి, 6. గాంధేయవాదిగా నెహ్రూ పాలన, ఆర్థిక, రాజకీయ విధానాల పట్ల తీవ్ర ఆందోళన గురించి, 7. నెహ్రూ కుటుంబ పాలన - ఇందిరా ఇండియాగా నియంతీకరణ గురించి, 8. ఎమర్జెన్సీ గురించి, 9. చైనా, పాకిస్తాన్‌లతో యుద్ధాల గురించి, 10. ఎమర్జెన్సీ తర్వాత తాను బతికున్నంతవరకు దేశ రాజకీయ సామాజిక స్థితిగతుల పట్ల, పరిపాలన పట్ల, పాలకుల పట్ల తీవ్ర ఆగ్రహం గురించి, 11. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష - పోరాటం గురించి కాళోజీ కవిత్వం చెప్పాడు.

## ఉద్యమ ప్రస్థానం :

కాళోజీ 1940లో న్యాయవాద వృత్తిని ఆరంభించాడు. అదే కాలంలో స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని అత్యంత క్రియాశీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో మూడుసార్లు జైలుకు కూడా వెళ్ళాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, రజాకార్లకు వ్యతిరేక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు. 1969-70 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ కాళోజీ క్రియాశీలక పాత్ర నిర్వహించాడు. తన ప్రియమిత్రుడు మాజీ ప్రధాని పి.వి. నరసింహారావుగారితో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల వందే మాతరం ఉద్యమంలో పాల్గొన్నాడు.

## రాజకీయ ప్రస్థానం :

స్వాతంత్ర్యానంతరం 1958 నుండి 1960 వరకు కాళోజీ ఉపాధ్యాయుల ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్ మొదటి శాసనమండలికి ఎం.ఎల్.సి.గా ఎన్నికయ్యాడు. 1978లో ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీచేసి ఓడిపోయాడు. 2001లో ప్రత్యేక తెలంగాణ కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి ఓటేయమని పిలుపు ఇచ్చేవరకు బహుషా కాళోజీ అంత క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్న కవి తెలుగు ప్రాంతంలో మరొకరు లేరు అని ఘంటాపథంగా చెప్ప వచ్చు. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేయడం తాను రాజకీయాల్లో చేసిన మొదటి, చివరి తప్పు అని కాళోజీ తన ఆత్మకథలో చెప్పుకున్నాడు. ఇక ఆ తర్వాత ఏ పార్టీలోను ఉండలేదు.

## సంస్థల్లో సాహిత్య సేవ :

తెలుగు సారస్వతానికి ఇతోధిక సేవచేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు వ్యవస్థాపక సభ్యుడు కాళోజీ. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో సభ్యుడుగా పని చేశాడు. 1953లో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగా కూడా పనిచేశాడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో ఆంధ్ర సారస్వత పరిషత్తు రెండవ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో ఎంతో చొరవ చూపించాడు.

## రచనా ప్రస్థానం :

1.అణాకథలు, 2. నా భారతదేశ యాత్ర, 3. కాళోజీ కథలు, 4. పార్థివ వ్యయం, 5. నా గొడవ, 6. జీవన గీత (ఖలీల్ జిబ్రాను 'ది ప్రొఫెట్' కు అనువాదం), 7. తుది విజయం - మనది విజయం, 8. తెలంగాణ ఉద్యమ కవితలు, 9. ఇదీ నా గొడవ (ఆత్మకథ), 10. బాపూ! బాపూ!! బాపూ!!!.

ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

## పురస్కార ప్రస్థానం :

1. 1968లో 'జీవనగీత' కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ అనువాద పురస్కారం, 2.1972లో స్వాతంత్ర్య సమరయోధునిగా భారత ప్రభుత్వ సత్కారం, 3. 1975లో బూర్గుల రామకృష్ణారావు స్మారక తొలి అవార్డు, 4. 1992లో భారత ప్రభుత్వ పద్మభూషణ్ పురస్కారం, 5. 1992లో కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, 6. 1996లో భారత ప్రభుత్వ పద్మవిభూషణ్ పురస్కారం, 7. 1996లో విశాఖ సహృదయ సాహితి వారి గురజాడ అవార్డు, 8. 1996లో మద్రాస్ కళాసాగర్ వారి విశిష్ట పురస్కారం, 9.1996లో నాగపూర్ యూనివర్సిటీ వారి సత్కారం, 10. 1997లో ఉండేల మాలకొండారెడ్డి విజ్ఞాన పీఠం అవార్డు, 11.2000 లో రామినేని ఫౌండేషన్ అవార్డు ఇంకా ఎన్నో ఎన్నెన్నో అవార్డులు కాళోజీని వరించి, వాటికే గౌరవాన్ని ఆపాదించుకున్నాయి.

మనిషి జీవించేది ఒకే ఒక్కసారి. ఉన్న ఒక్క జీవితాన్ని కూడా కుట్రలతో, కుతంత్రాలతో, అదుపులేని అంతశ్శత్రువులైన అరిషడ్వర్గాలతో, కపట విలువలతో బతకడం నిరర్థకం అని కాళోజీ జీవిత, సాహిత్యాల నుండి చక్కని సందేశాన్ని అందిపుచ్చుకోవాలి. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించిన... 1977లో ఎమర్జెన్సీ తర్వాత ఇందిరాగాంధీని ఎదిరించి జనతాపార్టీని పెట్టిన 'లోక్‌నాయక్' జయప్రకాశ్ నారాయణ గారి మరణవార్త విన్న ఆయన వీరాభిమాని కాళోజీ ఆయన గురించి "పుటుక నీది - చావునీది - బతుకంతా దేశానిది" అన్న మాటలు కాళోజీకి కూడా నూటికి నూరుపాళ్ళు వర్తిస్తాయి. ఎందుకంటే కాళోజీ జీవితమంతా ప్రజాపక్షమే. పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకిచ్చిన మహనీయుడు కాళోజీ.

"అతిథి వోలె వచ్చినాను..." అని చెప్పుకున్న కాళోజీ 2002 నవంబర్ 13 నాడు మనందరినీ విడిచి తెలంగాణ భాష - యాసలో; తెలంగాణ ఉద్యమ చరిత్రలో; తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యంలో; సామాన్య ప్రజల హక్కుల సాధన ఉద్యమంలో చిరంజీవిగా నిలిచిపోయాడు. చివరికి తన పార్థివ దేహాన్ని కాకతీయ యూనివర్సిటీ మెడికల్ కళాశాలకు దానంచేసి మరణించిన తర్వాత కూడా ఉపయోగపడ్డాడు. 2002 నవంబర్ 14 నాడు ప్రారంభమై నవంబర్ 16 వరకు కొనసాగిన కాళోజీ అంతిమయాత్ర నభూతో న భవిష్యతి... మనుష్యులున్నంత కాలం కాళోజీ ఉంటాడు. కాళోజీ అమర్ రహే!

## ఉపయుక్త రచనలు :

1. కాళోజీ నారాయణ రావు 'నా గొడవ'
2. పాలపిట్ట సెప్టెంబర్ 2013 సంచిక
3. దినపత్రికలు : 1. ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణా 9 సెప్టెంబర్ 2013
   2. ఆంధ్రజ్యోతి 16 సెప్టెంబర్ 2013

❖❖❖

ISSN No. : 2456-4702 -
RNI No. APTEL/2003/12253

# ఆంధ్ర మహాభారతం - రాజనీతి

- డా॥ చిన్నం రాజారామ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి), తెలుగు శాఖ, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, నెల్లూరు.

**సంక్షిప్త పరిచయం :**

పంచమవేదంలో ఒకటి ఆంధ్ర మహాభారతం. ఇందులో ఎన్నో విషయాలు మనకు కనిపిస్తాయి, ముఖ్యంగా రాజనీతి. ఆంధ్ర మహాభారతంలో సంప్తాంగాలైన రాజ్యం, రాజు, మంత్రి, కోశం, మిత్రుడు, సైన్యం, దుర్గం వంటి అంశాలల్లో రాజనీతిని ఏ విధంగా కనబరిచారో తెలపడమే ఈ పరిశోధన వ్యాస ముఖ్య ఉద్దేశ్యం.

**ముఖ్యాంశాలు :**

సప్తాంగాలు, రాజనీతి, జనపదం, అరాజిక రాజ్యం, మిత్రత్వం, మూలస్థంబం, రాజ్యాభిషేకం.

**ఉపోద్ఘాతం :**

ఇతిహాసం, మహాకావ్యం, పంచమవేదం అనబడే ఈ మాహాభారతంలో రాజ్యవిషయాలెక్కువగా కనిపిస్తాయి. ఏ సాహిత్యంలోనూ రాజనీతి గురించిన విషయాలు ఇంత కట్టుదిట్టంగా రాయబడలేదు. ప్రతిధర్మమూ భారతాన్నుంచి తీసుకోవచ్చు. భారతంలో చెప్పని విషయం లేదు. అలాగే భారతంలో చర్చించని రాజనీతి కూడ లేదు. ఈనాడు రాజనీతికి ఉన్న అర్థం పూర్వమున్న అర్థానికి భిన్నంగా కనిపిస్తుంది. ఏ విధంగానైనా శత్రువుల్ని లేదా పరపక్షం వాళ్ళని అణగదొక్కి తాను అధికారంలో వుండటానికి అవలంభించే పద్ధతులు అనే అర్థంలో నేడు రాజనీతి వాడబడుతోంది. అన్ని ధర్మాల్లోకి రాజధర్మం లేదా రాజనీతి గొప్పది. ఎందుకంటే, సర్వ ధర్మాల్ని రక్షించేది రాజూ లేదా రాజనీతి కాబట్టి. ధర్మం సక్రమంగా నడపబడుతూ వుంటే రాజ్యం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుంది. కాలాన్ని బట్టి భారతం ఒక ప్రాచీన గ్రంథం అని భావించినా, భారతంలోని రాజనీతి, రాజధర్మాలు నేటి సమాజంలో కూడా కనిపిస్తాయి. ప్రాచీనం అనేది కాలంలోనే కానీ రాజధర్మాలలో కాదని చెప్పొచ్చు.

రాజనీతి అంటే రాజ్యం అవలంభించే నీతి. అంటే రాజ్యపాలనకు అవసరమైన సాధన సామాగ్రిని చేకూర్చుకొని వాటిని సమన్వయం చేసి తెలివితో అధికారాన్ని ప్రయోగించి పరిపాలన చెయ్యడాన్ని రాజనీతి అనవచ్చు. సంస్కృతాంగ్ల నిఘంటువులో రాజనీతికి “Royal conduct or Policy, Politics” అనే అర్థాలివ్వబడినాయి. రాజ్య సప్తాంగాల్లో రాజు కూడా ఒక అంగమే. అయినప్పటికి, రాజ్యాన్ని నడిపే బాధ్యత రాజుది. అందువల్ల రాజు అయినవాడు రాజ్యపాలన చేసే విధానాన్ని తెలిపేది రాజనీతి. సంస్కృత భారతంలోని శాసనపర్వం పూర్తిగా రాజధర్మాల్ని గురించి తెలుపుతుంది. కవిత్రయ భారతంలో అలాంటి ప్రత్యేక విభాగం లేదు. కానీ శాంతిపర్వంలో 2, 3 అశ్వాసాలు చాలా వరకు రాజధర్మాల్ని గురించే వివరించినాయి. బృహస్పతి, మహేంద్ర, భరద్వాజ ప్రముఖులు రాజధర్మాను శాసకులుగా కవిత్రయ భారత శాంతి పర్వం చెప్తుంది. మహాభారతంలోని రాజనీతిని గురించి ముఖ్యంగా సప్తాంగాలైనా రాజ్యం, రాజు, మంత్రి, కోశం, మిత్రుడు, సైన్యం, దుర్గం వంటి అంశాల గురించి ఈ వ్యాసంలో పరిశీలించడం జరిగింది.

**రాజ్యం - రాజనీతి :**

భారతం శాంతి పర్వం ప్రకారం ప్రారంభంలో రాజ్యం కానీ, రాజుకానీ లేడు. అది కృతయుగం. ధర్మమార్గంలో క్షేమంగా బ్రతుకుతుండేవారు. రాను రాను ప్రజల్లో కోరికలు అధికం కాసాగినాయి. క్రమంగా కామం, రోగం, మదం ప్రజల మనస్సుల్లో ప్రబలమైనాయి.

“రాజ్య” శబ్దం “రాజన్” అనే సంస్కృత శబ్దంపైన “ల్యబ్” ప్రత్యయం చేరడం వల్ల ఏర్పడింది. రాజు అనేవాడు ప్రజల్ని రక్షించి సంతోష పెట్టేవాడు. అట్లాంటి రాజు ప్రజల సంతోషం కోసం ఏర్పరచుకున్న వ్యవస్థ

రాజ్యం. రాజు ఒక్కడే ఈ పనులన్నిట్నీ చేయ్యలేడు. అతనికి అనుచరవర్గం ఒకటి కావాలి. భారత శాంతి పర్వంలో "రాజ్యాంగసప్తకం" అనే ప్రయోగం ఉంది. శాంతి పర్వంలో రాజు సప్తాంగాల్ని కూడా చూసుకోవాలి అని ఉంది. సప్తాంగాలేవి అంటే - "స్వామి, అమాత్య, జనపద, కోశ, సైన్య, మిత్ర, దుర్గాలు" (మ.భా.శా.ప. అశ్వా.2 - 285 ప, పు. 156). ఈ ఏడు అంగాల క్రమం భారతంలో ఈ విధంగానే అన్ని చోట్ల పాటించబడలేదు. శాంతిపర్వంలోనే ఇంకో చోట "స్వామి, అమాత్య, రాష్ట్ర, దుర్గ, కోశ, సుహృత్, బలంబులు" (మ.భా.శా.ప. అశ్వా.2 - 203ప, పు. 137) అని ఇంకో క్రమంలో చెప్పబడింది. అయితే రాజు కూడా సప్తంగాలలో ఒకరని చెప్పొచ్చు. అలాగే రాజు మాత్రం ప్రధానమైన అంగంగా కనిపిస్తుంది.

మహాభారతంలో "జనపదం, రాష్ట్రం, భూమి, విషయం, దేశం" అనే పదాలు 'జనపదం' అనే అర్థంలో వాడబడినాయి. రాజ్యాన్ని పరిపాలించే రాజును బట్టి, ఆ రాజు చేత పరిపాలింపబడే భూవిస్తీర్ణాన్ని బట్టీ, ఆ రాజు అధికారాల్ని బట్టి రాజ్యాల్ని విభజించవచ్చు. రకరకాల రాజ్యాలు మహాభారతంలో చెప్పబడినాయి. అరాజక రాజ్యంలో రాజనేవాడు ఉండడు. ఆదిపర్వంలో "అరాజకం బయిన రాజ్యం" (మ.భా.ఆది.ప. అశ్వా.4 - 218ప, పు. 236) అకలంకంగా గాంగేయుడు పరిపాలిస్తునట్లు సత్యవతి చెప్తుంది. రాజు అనేవాడు లేడు. శాంతనుని కొడుకులైన చిత్రాంగద విచిత్ర వీరులు చనిపోతే రాజు లేకుండా రాజ్యం వుంది. తన తండ్రి కోసంగా చేసిన ప్రతిజ్ఞ ప్రకారం భీష్ముడు రాజు కావడానికి అంగీకరించలేదు. అప్పుడు భారత రాజ్యానికి రాజులేకనే పరిపాలన సాగింది. రాజు అనిపించుకోకుండా ధృత రాష్ట్రునికి పట్టాభిషేకం జరిగేంతవరకు భీష్ముడా రాజ్యాన్ని పరిపాలించినాడు. రాజు లేకుండా ప్రాథమిక దశలో రాజ్యం అల్లకల్లోలంతో వుండేది. దీన్ని కూడా "అరాజకం" అని చెప్పొచ్చు.

దుర్యోధనుడు యువరాజు కాకపోయినా యువరాజైన ధర్మరాజుకంటే ఎక్కువే అధికారం చెలాయించేవాడు. దీని వల్ల యౌవ రాజ్యాభిషేకం పొందిన యువరాజే రాజ్యాధికారాన్ని చెలాయించేవాడు కాదు. రాజు కుమారులూ యువరాజు అవుతాను అనుకున్నవారు కూడా రాజ్యాధికారం చెలాయిస్తారు. చెల్లుతుందీ అని కూడా చెప్పవచ్చు. ధర్మరాజు రాజైనప్పుడు యువరాజైన భీముడు కూడా ఇంత అధికారం చెలాయించలేదు. దుర్యోధనుడు యువరాజు కాకుండానే అధికారం చెలాయించి రారాజు అనిపించుకున్నాడు.

ప్రాచీన రాజ్యాలన్నీ ఏదో ఒక మతానికి అనుకూలంగానే ఏర్పడినాయి. మత ప్రమేయం లేని పరిపాలనా విభాగం లేదు. మతాచార్యుల చేతుల్లో రాజ్యాలుండేవి. పాశ్చాత్య రాజ్యాల్లో చర్చి అధికారం ఉండేది. రామాయణ, భారతాల్లో పురోహితుల ప్రభావం ఉండేది. రామునికి వశిష్టుడూ, ధర్మరాజుకు ధౌమ్యుడూ పురోహితులు. భారతంలో హిందూమత ప్రభావం అధికంగా కనిపిస్తుంది. బ్రాహ్మణులకు రాజనీతిపైన ఎంత పట్టుండేదో తెలుసుకుంటే రాజ్యంపైన మత ప్రభావం ఎంతగా వుండేదో తెలుస్తుంది. బ్రాహ్మణులు ధర్మాలకు మూలమైన వేదాల్ని కాపాడుతారు. కాబట్టి వాళ్లని రక్షించి సహాయం చెయ్యడం రాజు విధి.

రాజ్యం ఏవిధంగా ఏర్పడినా, ఎన్ని రకాల రాజ్యాలున్న ప్రజల్ని, వాళ్ళ ఆస్తుల్నీ రక్షించడం కోసం రాజ్యం అవతరించింది. అంతేకాదు దుష్టశక్తుల్ని అరికట్టి ప్రజల్ని రక్షించడం రాజ్య ప్రధానమైన కర్తవ్యం. యుద్ధంలో విజయం సిద్ధించాలంటే కొన్ని మతపరమైన కార్యాలు చెయ్యాలి. యజ్ఞాలు చెయ్యడం కంటే యుద్ధంలో పోరాడిచస్తే స్వర్గానికి వెళ్తారని "ఇంద్రాంబరీష సంవాదక్రమం" (మ.భా.శా.ప. అశ్వా.2 - 427ప, పు. 185) చాటుతుంది. 'రాజ్యబద్ధులై ప్రజలు నడుచుకోవాలి. రాజుకు ప్రజ శరీరం, ప్రజకు రాజు ఆత్మ, కాబట్టి ఒకరికొకరు అన్యోన్య పరాజితులై ఉండాలి' అని శాంతి పర్వం చెప్తుంది.

**రాజు - రాజనీతి :**

ధర్మరక్షణకు, ప్రజాసంక్షేమానికి ఒక రాజుని నియమించుకోవడం గానీ ఎన్నుకోవడం గానీ జరగాలని శాంతి పర్వంలో "బృహస్పతి వసుమనుడనేరాజుకు చెప్పిన రాజధర్మ ప్రకారం" (మ.భా.శా.ప. అశ్వా.2 - పు.152) లోకధర్మరక్షణ కోసం రాజు అవసరం ఎంతో చెప్తుంది.

విచిత్ర వీర్యుడు చనిపోవడం వల్లా, అతని కుమారులు లేని కారణంగా అరాజకం ఏర్పడింది. కురుసామ్రాజ్యంలో, అనావృష్టి, క్షామం, వ్యాధుల్తో ప్రజలు బాధపడసాగినారు. గోవులకు గోపాలుడెట్లో ప్రజలకు రాజు ఆ విధంగా రక్షణ యివ్వాలి. అందువల్ల ప్రజారక్షణకు ప్రజాశ్రేయస్సుకు రాజు తప్పకుండా అవసరం. రాజుకు ఒకడే కొడుకు అయినప్పుడు యువరాజెవరు? అని ప్రశ్నరాదు. అనేకులున్నప్పుడు జేష్టుడే సామాన్యంగా రాజవుతాడు. రాజులేని సమయంలో యువరాజు సర్వాధికారిగా చేయబడతాడు. భీముతో మల్లయుద్ధం చెయ్యడానికి నిశ్చయించిన జరాసంధుడు తన కుమారుడైన సహదేవుని రాజ్యాభిషిక్తునిజేసి వెళ్ళినాడు. తండ్రి మాట వినని వాడు రాజుకాడు. యయాతి పెద్దకొడుకును కాదని చిన్నవాడైన పూరుని సామ్రాజ్యానికి అభిషిక్తుని చేసినపుడు సర్వప్రకృతి జనాలు "అగ్రజన్ముడు... యదుడు... ఉండగా పూరుని రాజుని చేయుతగునా అన్నారు. అందుకు యయాతి యదుడు నాకు అగ్రతనయుడే తల్లిదండ్రుల మాటవిననివాడు పితృధనానికి అర్హుడు కాడు" (మ.భా.ఆది.ప. అశ్వా.3 - 195ప, 201, పు.168, 69) అని అంటాడు.

రాజ్యఅస్థిత్వం రాజుపైన ఆధారపడివుంది. అందువల్ల రాజు ముందు ఆత్మరక్షణ చేసుకోవాలి. రాజ్యంకోసం రాజును చంపడానికి ఇంటా బయటా ప్రయత్నాలు జరగవచ్చు. ఇంటి విషప్రయోగం వంటివి జరగకుండా జాగ్రత్త వహించాలి. బయట్నించి కలిగే ప్రమాదాలు తెలుసుకోవడానికి గూఢచారుల్ని వినియోగించాలి. వేదాల ప్రకారం యజ్ఞాలూ దానాలు చెయ్యడం రాజు విధులు. యుద్ధాల్లో చాలా అధర్మాలు చెయ్యాల్సి వస్తుంది. అందుకు యుద్ధం తరువాత యజ్ఞాలూ దానాలు చేస్తే పునీతులవుతారు. ధర్మరాజు రాజసూయయాగమూ, అశ్వమేధయాగమూ చేసి రకరకాల దానాలు చేసినాడు. దుర్యోధనుడు వైష్ణవయాగం చేసి భూరి దానాలు చేసినాడు.

**మంత్రులు - రాజనీతి :**

భారతం మంత్రులు రాజ్యసప్తాంగాల్లో భాగాలుగా చెప్తుంది. రాజును మంచి మార్గంలో నడిపించి సంక్షేమ రాజ్య ప్రతిష్ఠాపన చెయ్యాలంటే వీళ్ళ సహాయ సహకారాలు అవసరం. "మంత్రి"కి మహాభారతంలో అనేక పర్యాయ పదాలున్నాయి. మంత్రీ, సచివుడూ, అమాత్యుడూ, మూలభృత్యుడూ అనేవి కూడా భారతంలో మంత్రికి రూపాంతరాలుగా కనిపిస్తాయి. "సహాయుడు" అనే పదం కూడా మంత్రి శబ్దానికి సమానార్థంలో వాడబడింది. మంత్రుల గుణాలతో బాటు వాళ్ళ సామర్థ్యాన్నీ యుక్తుల్నీ రాజు పరీక్షించాలి. కౌంటిల్యుడు దీనికి నాలుగు రకాల రహస్య పరీక్షల్ని చెప్తాడు. ధర్మార్థకామ భయమూలకమైన పరిక్షలలో నెగ్గిన వాళ్లని మంత్రులుగా నియమించాలి అంటాడు. పురోహితుడు కూడా మంత్రివర్గంలోని వాడే అవుతాడు. ప్రధానమంత్రి కంటే కూడా రాజు పురోహితునికే ఎక్కువ గౌరవాన్నిస్తాడు.

రాజుకున్న అధికారాన్ని దుర్వినియోగం చెయ్యకుండా మంత్రులు అడ్డుకోవాలి. ద్యూతం వద్దని ధృతరాష్ట్రునికి మంత్రి అయిన విదురుడూ, నలునికి అతని మంత్రులూ, ఎన్ని చెప్పినా వాళ్ళు వినలేదు. పాండవుల రాజ్యాన్ని వాళ్ళకిమ్మని ధృతరాష్ట్ర దుర్యోధనులకు విదురుడు ఎన్ని సార్లు చెప్పినా వినలేదు. భారతంలో చాలా చోట్ల మంత్రులు రాజుల్ని సన్మార్గంలో నడపలేక పోయారని చెప్పొచ్చు. మంత్రులపైన రాజ్యరక్షణాభారం ఉంటుంది. యుద్ధ సమయాల్లో బయటి శత్రువుల్నుంచి రాజ్యాన్ని రక్షించాలి. కత్తి పట్టి యుద్ధం చెయ్యాలి. రాజు అకస్మాత్తుగా

చనిపోతే చిన్నవాడైన యువరాజును సంరక్షించి రాజును చెయ్యాలి. పరిక్షిత్తుని అకస్మికమరణానంతరం జనమేజయుని రాజుగా చేసి అతను పెద్దవాడయ్యే వరకు అతన్ని, రాజ్యాన్ని రక్షించినారు.

రాజూ మంత్రుల మధ్య వున్న సంబంధాన్ని బట్టి రాజ్యక్షేమం నడుస్తుంది. రాజే సర్వాధికారి. తనకు నచ్చని వాళ్ళను తీసివేయవచ్చు. విదురుడు "పాండవులకు సాయం చెయ్యమన్నాడు" దానికి కోపమొచ్చి ధృతరాష్ట్రుడు "వాళ్ళ దగ్గరికే వెళ్ళు" (మ.భా.అరణ్య ప. 154 పు, పు.15) అని తరిమేసినాడు. తర్వాత సంజయుని పంపించి పిలిపించుకున్నాడు. కొన్ని సందర్భాల్లో తప్పితే రాజూ మంత్రుల మధ్యలో మంచి సంబంధాలున్నట్లే భారతంలో కనిపిస్తుంది.

**కోశం - రాజనీతి :**

రాజుకు ఇచ్చే గౌరవం కూడా కోశాన్ని బట్టి ఉంటుంది. కోశ సమృద్ధి లేకపోతే తనకిందివాళ్ళే రాజును గౌరవంగా చూడరు. బలవంతులైన ఇతర రాజులు కూడా చిన్న చూపు చూసి అవమానపరిచే విధంగా సంధి చేసుకోమంటారు. బలవంతుడైన శత్రురాజు దండెత్తి వచ్చినప్పుడు కోశ సమృద్ధి లేకపోతే ఇబ్బందులపాలు కావలసివస్తుంది. అదే కోశం సమృద్ధిగా ఉంటే ధనమిచ్చి ప్రాణాల్ని రక్షించుకోవచ్చు. వరదలూ, కరువులు, యజ్ఞాలు, దానాలు మొదలైనవి సమస్తం కోశ సమృద్ధితో ముడిపడివుంటుంది. రాజు ప్రధానమే అయినా, కోశం లేకుంటే రాజు స్థానం కూడా ప్రశ్నార్థకమే అవుతుంది.

**సైన్యం - రాజనీతి :**

కోశం, సైన్యంలో ఏది గొప్ప అనే విషయంపైన వాదోపవాదాలున్నాయి. "సైన్యం లేకపోతే కోశం రక్షింపబడటం కష్టం, కాబట్టి కోశం కంటే సైన్యమే ప్రధానమైంది" అని కౌణపదంతుడు అంటాడు. పులి సింహాల్లాంటి చురుకుదనం, ధైర్యం, సాహసం, గంభీరమైన కంఠస్వరం, బాగా పరుగెత్తడం, మెలుకువ గలిగిన వాళ్ళని సైన్యంలో చేర్చుకోవాలి. సైన్యం తృప్తిగా ఉండే విధంగా చూడాలి. "జీతాలు సరిగా యివ్వకపోతే సైన్యం శత్రునికైనా ఎగ్గుతలపెడుతుంది. కాబట్టి వాళ్ళకు సరైన కాలంలో తగిన జీతాలిస్తున్నావా? అని నారదుడు ధర్మారాజును అడుగుతాడు" (మ.భా.సభా.ప. అశ్వా.1-37-38 ప, పు.562).

రాత్రుల్లో యుద్ధం చెయ్యకూడదు అని భారతంలో చెప్పినా రాత్రి యుద్ధం జరిగింది. భారతంలో ద్రోణుని నాల్గవనాటి రాత్రి యుద్ధంలో కరదీపాల వెలుగులో యుద్ధం జరిగింది. కౌరవుల కంటే పాండవులు కరదీపికల్ని ఎక్కువగా ఏర్పాటు చేయించినారు. యుద్ధ వ్యూహాల్లో సైనికుల్ని నియమించిన తర్వాత రాజూ, సేనాపతీ సైనికులకు ఉత్తేజాన్ని కలిగించే ఉపన్యాసం చేస్తారు. యుద్ధంలో గెలిస్తే విజయ సుఖాలూ, మరణిస్తే స్వర్గ సౌఖ్యాలూ ప్రాప్తిస్తాయని చెప్పాలి. యుద్ధ ప్రారంభంలో భీష్ముడు, ధర్మారాజూ తమ తమ సైన్యాలకు పై విధమైన హెచ్చరికలు చేసినారు.

**మిత్రుడు - రాజనీతి :**

రాజుకు సద్గుణుడు అయిన మిత్రుడు లభిస్తే కలిగే లాభం సువర్ణాదుల వల్ల కూడా కలగదు. బృహస్పతి "నిజమైన మిత్రుడు తన ప్రాణానిచ్చి అయినా రాజు ప్రాణాన్ని కాపాడుతాడు. కష్ట సమయాల్లో ఆదుకుంటాడు. మిత్రుడూ వెండీ బంగారూ  బుద్ధీ యీ నాలుగూ మానవుని దారిద్రాన్ని పారదోలుతాయని" (మ.భా.శా.ప. అశ్వా.3-484ప, పు.284) చెప్పాడు. కృష్ణుడు పాండవులకు మేనమామ కొడుకు. అతని మిత్రత్వం వల్ల పాండవులు చాలా సమయాల్లో కష్టాల నుంచి గట్టెక్కినారు. అశ్వత్థామ ప్రయోగించిన నారాయణాస్త్రాన్నుంచి పాండవుల్ని రక్షించినాడు. కృష్ణుని ప్రేరణ వల్ల అర్జునుడు కర్ణుని చంపినాడు. పాండవుల్ని శపించకుండా గాంధారిని ఓదార్చినాడు. అన్నదమ్ముల్లో సేవాపతుల్లో వచ్చే కలతల్ని ఎప్పటికప్పుడు తీర్చి మైత్రిని నెలకొల్పేవాడు. ఇలా మిత్రునిగా పాండవులకు ఎన్నో కష్టసమయాల్లో సహాయం చేశాడు.

**దుర్గం - రాజనీతి :**

దుర్గానికి సమానార్థకంలో పురం కూడా కవిత్రయ భారతంలో వాడబడింది. పురం అంటే పరిపాలన, సైన్య ప్రాధాన్యం కలిగిన వూరు. పరిపాలనకు సంబంధించిన కేంద్ర స్థానపురం కోటగోడలతో చుట్టి వుంటుంది. ఇందులో రాజ్యపాలనా యంత్రాంగమే కాకుండా సైన్య సంబంధమైనవి కూడా ఉంటాయి. ఇది రాజ్యానికి రాజధాని. కవిత్రయ భారతంలో శత్రువు దుర్భేద్యమైన దుర్గాలుగా ద్వారక, గిరిపుర్వజరాలు చెప్పబడినాయి. గిరిదుర్గాలు భారతంలో చాలా తక్కువగా వున్నట్లు కనిపిస్తుంది.

**ముగింపు :**

మహాభారతంలోని రాజనీతి నిత్యనూతనమైనది. ఎందుకంటే, ఇందులోని రాజనీతి నాటి సమాజంలోనే కాక, నేటి సమాజంలోనూ, రాజకీయాలలోనూ, కుటుంబాలల్లోనూ, వైయక్తిక జీవితాలలోనూ కనిపిస్తుంది. రాజనీతికి చిరునామా మహాభారతం అని అభివర్ణించ వచ్చు. మహాభారతంలో ఏ పక్షంలో ఏ పాత్రలో చూసిన రాజనీతికి సంబంధించే ప్రధానంగా కనిపిస్తుంది. అందువలన రాజనీతి మహాభారతానికి మూలస్థంబం గానూ కనిపిస్తుంది. ఎల్లలు లేని రాజనీతి, రాజ ధర్మాలు వలనే మహాభారతం అంత గొప్పగా కనిపిస్తుందని కూడా చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. నారాయణాచార్యులు, పుట్టపర్తి - మహాభారత విమర్శనము, 1965.
2. సంపత్‌కుమార్, ఎ (సం) - రాజనీతి శాస్త్రం, రాజనీతి సిద్ధాంతం - సంస్థలు, 1985.
3. సుబ్రహ్మణ్యశాస్త్రి, పెండ్యాల - మహాభారత చరిత్రము, 1933.
4. చెంగారెడ్డి. డి - శ్రీమద్రాంధ్ర మహాభారతం - రాజనీతి, 1989.
5. తిరుమల తిరుపతి దేవస్థానములు - శ్రీమదాంధ్ర మహాభారతం, 2008.
6. Manorama Jauhari - Politics and Ethics in Ancient India, A Study of based on the Mahabharata, 1968.
7. Williams .M.M - Sanskrit - English Dictionary, 1961.

❖❖❖

# ఆధునిక కావ్యేతిహాసం మట్టి - మనిషి - ఆకాశం

**- సి. బాలమణి,** తెలుగు అధ్యాపకులు, టి.ఎస్.ఆర్.డి.సి., ఆర్మూర్, నిజామాబాద్.

ఆచార్య సి.నారాయణ రెడ్డిగారు రాసిన 'మట్టి మనిషి ఆకాశం' అన్న కావ్యేతిహాసం ప్రతీకాత్మకమైనది. ప్రతీకకావ్యాలను ప్రతిభావంతులైన కవులు తప్ప అల్పప్రతిభావంతులు రాయలేరు. ఈ కావ్యేతిహాసం కథావిరహితమై, మహాశిల్పభూమిగా ఉన్నది. ఖండ కావ్యాలలో శిల్పరీతులు తక్కువపరిధిలో ఉంటాయి. బృహత్కావ్యాలలో శిల్పాన్ని పోసగించడం కష్టం. ఈ కష్టసాధ్యమైన కార్యాన్ని సి.నారాయణ రెడ్డిగారు ఎలా సాధించారో ముదిగొండ వీర భద్రయ్య ఆధునిక కావ్యేతిహాసం మట్టి - మనిషి - ఆకాశం గ్రంథంలో పరిశీలించారు.

ఎంతమంది ఎన్నిరకాలుగానైనా భావించడానికి వీలున్నది కావ్యం, ఎంతమంది ఎన్నివిధాలుగానైనా వ్యాఖ్యానం చేయటానికి అవకాశం కల్పించేది ఆధునిక ఇతిహాసం. తెలుగులో సినారె ఈ రెండింటిని మిశ్రమంచేసి ప్రయోగించారు. 'విశ్వంభర' ఇతిహాసకావ్యం. మట్టీ-మనిషీ - ఆకాశం కావ్యేతిహాసం. విశ్వంభరలో మానవోత్పత్తి వికాసాలగురించి తాత్త్వికంగా చేసిన దర్శనాన్ని ప్రతీకాత్మక కళాభివ్యక్తి ద్వారా ఐతిహాసికస్పృహతో చిత్రించారు. 'మట్టి-మనిషీ-ఆకాశం'లో మానవజీవన సంవేదన పరమార్థాన్ని యుగచైతన్య స్ఫూర్తితో అభివ్యక్తికళాశిల్పసుందరంగా ఆవిష్కరిస్తూ దానికనువైన తాత్త్వికభూమికలను ఐతిహాసిక స్పృహతో స్పృశించారు. 'విశ్వంభర'లో సినా ం మనిషిని వస్త్వాశ్రయంగా చిత్రిస్తూనే ఆత్మీయంగా ఆవిష్కరించారు. 'మట్టీ-మనిషీ-ఆకాశం'లో మనిషిని ఆత్మీయంగానేకాక ఆత్మా శ్రయంగా మలచుకోవటానికి ప్రయత్నించారు. 'మట్టీ-మనిషీ-ఆకాశం'లో మనిషిలోని క్రోధాత్మక విప్లవ ప్రవృత్తివలన కలిగే జీవనవిషాదాన్ని వివేచించి, మారణ తత్త్వాన్ని మనసులో శమింపచేసే స్థితమతితో మానవుడు సాధించే అనంత కాలజ్ఞాన సంవేదనను ప్రధాన భావాత్మకసంవేదనగా పోషించారు సినా రె. దానికి అనుబంధమైన కరుణాస్నేహం సర్వజీవసమభావం మొదలైన సంవేదనలను తాత్త్విక ప్రాతిపదికలతో తోడుచేశారు. అంతటి గాఢమైన దానిని సులువుగా చేశారు ముదిగొండ వీరభద్రయ్యగారు.

ముదిగొండ వీరభద్రయ్యగారు విమర్శకులలో తలమానికం వంటివారు.విమర్శ సూత్రాల వివేకాన్నీ, అనువర్తిత విధానాల వినియోగాన్నీ, ఏది చెప్పినా క్రొత్తగా చెప్పే టెక్నిక్కూ, కలాన్నీ కవితలోని బలాన్నీ గౌరవించే విశాలభావాన్నీ, అవిచ్ఛిన్నమైన ఆలోచనధారలో అభ్యుదయాన్ని దర్శించే వ్యక్తిత్వాన్ని, పలుకులో వాడినీ, వేడినీ, సత్యంకోసం వాడుకొనే సాహసాన్నీ, విమర్శ సంస్కృతిని వల్లించటం కాకుండా జీవితంలో పండించు కొన్న సంస్కారపరిపాకాన్ని కలిగిన సౌమ్యుడు ముదిగొండ వీరభద్రయ్య. అందుకే ఆయన గురించి ఆచార్యా జీ.వి.సుబ్రహ్మణ్యం గారు "విమర్శకులలో కొందరు సిద్ధాంతాలూ, సూత్రాలూ నిర్మిస్తారేకాని వాటిని అనువర్తించి చూపటంలో శ్రద్ధచూపించరు. మరికొందరు అనువర్తిత విమర్శనుండి సాపేక్ష విమర్శసూత్రాలను నిర్మిస్తారు. కొందరు ప్రసిద్ధ విమర్శసూత్రాలకు లక్ష్యాలుగా కావ్యార్థాలను వివేచిస్తారు. వీరందరూ ఒక ఎత్తు. ప్రక్రియను బట్టి, ప్రయోగాన్ని బట్టి విమర్శవిధానాన్ని రూపొందించుకోవాలని భావించే అనువర్తిత విమర్శకులు మరొక ఎత్తు. డాక్టర్ వీరభద్రయ్యగారు ఈ చివరికోవకు చెందుతారు." (మట్టి మనిషి ఆకాశం వస్తు సంవిధానం, ముందుమాట, ఆచార్య జీవి సుబ్రహ్మణ్యం) అంటూ ముదిగొండ వీరభద్రయ్య గారి విస్తృత వ్యాఖ్యానాన్ని ప్రశంసించారు.

ఈ కావ్యంలో మూర్తిమంతాలుగా కనపడే 'మట్టి-మనిషీ-ఆకాశం 'తత్వతః అమూర్తాలే. మూర్తిమంతమైన

పాత్రలను అమూర్తాలుగా మార్చే టెక్నిక్లో బలమైన పాత్ర నిర్వహించేది ప్రతీకశిల్పం. ప్రతీకకల్పనం ప్రతిభామూలం. కవి తన కావ్యంలో అభివ్యక్తికి అనువైన సంభారన్నంతా సంపన్నం చేసికొన్న సాహిత్యమహిమ ఈ టెక్నిక్లో ఉం టుంది. దాన్ని వివరిస్తే వస్తువులో భాసించే విభిన్న అంశాలమధ్య అభివ్యక్తికళద్వారా కవి సాధింపదలచుకొన్న ఏకవాక్యతా శిల్పం బహిర్గతమౌతుంది. మట్టీ ఆకాశాల ప్రతీక స్వభావాలనూ, వాని అనుసంధాత అయిన మానవపాత్రనూ సోదాహరణంగా నిరూపించిన తీరు సమన్వయసుందరంగా ఉంది. అభివ్యక్తికీ, శిల్పానికీ ఉ న్న తేడా చెప్పారు. అభివ్యక్తిలో ఎక్కడ అందంఉన్నా మనసారా ప్రశంసించారు. శిల్పంలోని మర్మాలను తాత్త్విక స్పృహతో, కళాసూత్రాలతో వ్యాఖ్యానించారు. తెలుగులో ప్రతీకలను వివరించి అనువర్తితవిమర్శలో వివరించి చెప్పటంలో వీరభద్రయ్యగారు అందెవేసిన చేయిగా ఇదివరకే ప్రసిద్ధిచెందారు. ఇందులో వారు విమర్శ వివేకంలోని లోతులను ప్రదర్శించారు

''తత్త్వంగా ఒక జ్ఞానాంశగా తెలిసికొనేటట్లు చేయదీకావ్యం. తత్త్వాన్ని పాఠకుడు అనుభవించేటట్లు చేస్తుంది ఈ కావ్యం''అన్నారు ముదిగొండ వీరభద్రయ్య గారు. అనుభవం మట్టి-జ్ఞానం ఆకాశం. ఆ మట్టిని ఆకాశంతో కలిపినవారు కవి సినారె . ఆకాశాన్ని మట్టితో కలిపి నిలిపినవారు విమర్శకుడు వీరభద్రయ్య. కావ్యాన్ని విమర్శించేటప్పుడు కవిదృక్పథాన్ని అనుసరించి కావ్యార్థా లను అనుశీలించటం ఉత్తమపద్ధతి. దానికి పోషకంగా స్వీయ వ్యుత్పత్తిని, వివేకాన్ని వినియో గించటం ఉత్తమ విమర్శకుని ప్రవృత్తి. ఈ రెండూ ఈగ్రంథంలో వీర భద్రయ్య గారు చేశారు. ఈ కావ్య విశిష్టలక్షణాలను వీర భద్రయ్య గారు ఇలా విశ్లేషించారు.

''వెనక్కి వెళ్లిపోతే నిద్ర ఎకస క్కమాడదూ?
ఇంతలో ఓ పండువెన్నెల రవ్వ
కిటికీలోంచి గదిలోకి రాలిపడింది
నిన్న వీధిమలుపు తిరుగుతున్నప్పుడు
తళుక్కున పలకరించిన చిరునవ్వే అది.
ఏరుకొని పర్సులో దాచుకోవాలనిపిస్తుంది.
చేతికందితే కదా!''

(డాక్టర్ సి.నారాయణ రెడ్డి, మట్టి మనిషి ఆకాశం, వస్తు సంవిధానం, వీరభద్రయ్య)

అంటూ కవి పాత్రలను ఎలా ప్రవేశ పెట్టాడో వివరించాడు. ఈ 'ఘట్టం' మనిషి కలగంటున్న ఘట్టం. నిద్ర పట్టీపట్టని దృశ్యం. అయితేఇందులోకి ఒక పాత్ర ప్రవేశం చేయించాడు కవి. కిందిపాదాలలో 'చంద్ర బింబమే అందమైన ముఖమవుతుంది' అన్నారు కాబట్టి ఇది ఒక స్త్రీ విషయమే. ఆ స్త్రీ నవ్వినవ్వు. ఆ నవ్వు చంద్రజ్యోత్స్నలాగా ఉన్నది. స్వప్నంలోకి ఆ నవ్వు వచ్చింది. పండువెన్నెల రవ్వ కిటికీలోంచి గదిలోకి రాలిపడింది' అని ఒక మధుర దృశ్యాన్ని ప్రకృతి చిత్రాల రూపంలోకి అనువదించి చిత్రించారు నారాయణ రెడ్డి గారు. కావ్యమంతా కూడా పాత్రలు ఇలాగే ఉంటాయని ముదిగొండ వీరభద్రయ్యగారు వివరించారు. మనిషికి చుట్టూతా ప్రాకృత విషయాలే పదార్థాలు. అవే పాత్రలుగా ప్రవేశిస్తాయి: నిష్క్రమిస్తాయి: ప్రబోధిస్తాయి: మనిషిని నిలుచోబెడ్తాయి అని అన్నారు.

ఈ కావ్యంలోని ప్రతీకలు ఎలా ఉన్నాయో ముది గొండ వీరభద్రయ్యగారు చూపించారు.

''భూమ్యాకాశాల లాలనలో పెరిగిన బిడ్డకదా!
ఆ క్షమాగుణం ఆ దయాగుణం ఎక్కడికి పోతాయి?''
అని అతడు మట్టీఆకాశాలనుంచి నేర్చుకొన్న దయ, క్షమలను మనిషిలో ఎత్తిచూపుతాడు కవి. కావ్యారంభంలో 'మట్టీ, మనిషీ ఆకాశం-వీటి చుట్టే అల్లుకుంది సృష్టి కథాసూత్రం' అని రాస్తూ తానురాస్తున్నది సృష్టికథ అని సూచించారు. సృష్టికథ అంటే అన్ని నమూనాల జీవజాలం కథ అని అర్థం కాదు. దివ్యత్వాన్ని పుణికిపుచ్చుకొని, దానికి ప్రతిరూపంగా ప్రవర్తించే మానవత్వం కథే సృష్టికథ. మానవత్వం కథకు ముగింపు ఉండదు. మానవత్వం దిగజారకుండా మానవుడు మరేదో ఉన్నత విషయానికి

పరిణమించడానికి సాగిపోవడమే ఈ ‘కథ’కు ‘అంతం’. ఇంకొక చోట ఇలా.

‘జగతిని రంగస్థలంగా మార్చుకొని
గగనాన్ని మకుటంగా మలచుకొని
అందరిలో తన బింబాన్ని చూసుకొంటూ
అందరి ఆశయాలను తనలో శ్రుతి చేసికుంటూ
నిత్యచైతన్యంతో నిలిచే మనిషి
నిష్క్రమణ లేని పాత్రధారి నిఖిల
విశ్వంభరా పురోగతుల
నియతిని కాపాడే సూత్రధారి” మనిషికి ముగింపు లేదు. అందుచేత అతనికి నిష్క్రమణ లేదు. అయితే అతడు చేయాల్సిన పని విశ్వంభరప్రగతికి ఏది నియతో దాన్ని కాపాడడం. ఇందుకుగాను, అంటే విశ్వంభరను నిలిపి ముందుకు నడిపే నియతిని తెలిపేది ఒకటి మట్టి, మరొకటి ఆకాశం. ఈ రెండు ప్రతీకల పరమార్థం విశ్వంభరా పురోగతుల నియతిని మనిషి కాపాడడం. ఆ మనిషి దిగజారకుండా రమణీయంగా కావ్యనిర్మాణం చేసి అతని చైతన్యాన్ని ప్రోదిచేయడం. ఈ లక్ష్యంతోనే ఈ కావ్యరచన జరిగిందని ముదిగొండ వీరభద్రయ్యగారు నిరూపించారు.

కావ్య పరమార్థం గురించి చెప్తూ కళాత్మకతను పొందిన వస్తువు పాఠకుణ్ని ఒప్పించడం, లొంగదీసుకోవడం, అతణ్ని తనలో లీనం చేసికొని అతనివ్యక్తిత్వంలో తానొక ముఖ్యాంశం కావడం-ఇవన్నీ కావ్యపరమార్థాలే అన్నారు.

ఈ కావ్యంలోని మొదటి-చివరి అధ్యాయాలు పరమార్థాన్ని స్పష్టంచేస్తున్నాయని చెప్పారు.

“మొండికేసి కూచున్న కొండను
పాదాల గునపాలు తొలుచుకుపోతాయి” అంటూ మానవుడికేదీ అసాధ్యంకాదని అన్నింటినీ స్వాధీనపరచుకుంటాడు. అన్నిటినీ జయిస్తాడు. దీన్ని సాధించేశక్తి అతనిలోని ఉందని చెప్పారు. ఇంకా

‘దీపం వూపిరికున్న తెగింపు
మనిషి ప్రాణానికి లేకుంటే యెలా?
డీకొన్న కరటాన్ని తిప్పి కొట్టినప్పుడే
తీరం స్థిరంగా నిలిచేది.
సంక్షోభాన్ని నిలువునా చీల్చుకుపోయినప్పుడే
సమస్యల ఆంతర్యం తెలిసేది.
ఆత్మవిశ్వాసం శిథిలమయినప్పుడెల్లా
ఏ వెలుగు వేళ్లో తాకుతాయి గోరువెచ్చగా.”

ఈ కావ్యంలోని పంచప్రాణాల్లో ఒకప్రాణంలాంటివి ఈ పాదాలు. తెగింపు, తిప్పికొట్టడం, చీల్చుకుపోవడం అన్నవి సమస్యాపరిష్కారానికి కవి మనిషికి అందిస్తున్న ఆయుధాలు. ఆత్మవిశ్వాసం అన్నదేమో అస్త్రం. ఆత్మవిశ్వాసం కోల్పోయినప్పుడు అది అంధకారం. ప్రకృతి సహజంగానే ఏదో వెలుగువచ్చి దాన్ని పోగొడ్తుంది. ఏ వెలుగువేళ్లో గోరువెచ్చగా తాకడం అన్నది కవిత్వీకరణలో ఎంతో గొప్ప అభివ్యక్తి కావడంతోపాటుగా, పరమార్థ సాధనకు ఎంతగానో ఉపయోగపడ్తున్నపాదం. నిజానికి ఈ అంధకారం ప్రాకృతమైందికాదు. అది మనిషి మనస్సులోని ఒక అవ్యక్తకోణం తప్ప మరేమీకాదంటారు. ఐతే కావ్యపరమార్థంలో కళాత్మకతను పొందినవస్తువు పఠితకు అనుభూతిని కల్గించడంతో పాటు కావ్య సందేశాన్ని పఠితులకు జీవధాతువుగా మార్చగలుగుతుందని బోధించాడు.

ఈ కావ్యంలో మనిషి మనస్సుకు ఆధార భూమిక అని మనిషిని నారాయణ రెడ్డిగారు ప్రధానీకరించిన దానిని విశ్లేషించారు. మనిషిని విశ్వప్రగతిని కాపాడే నిత్యచైతన్యమూర్తిగా గుర్తించారు. అతడు ‘స్థితమతిగా రూపొందుతేనే విశ్వప్రగతి అని నిష్కర్షగా చెప్తారు. ఐతే మనిషిచేతనకు ఆధారభూమి మనిషిమనస్సే. ఈ మనస్సుని గురించిన పరిశీలన కవితాత్మకంగా కవి ఈ కావ్యంలో గాఢంగా చేసి చైతన్యవికాసానికి తోడ్పడ్డారు. మనస్సుయొక్క ఆంతర్యం తెలియకపోవడంచేతనే మనిషి జ్ఞానానికి దూరమవుతున్నాడని కవి ఆవేదనపడ్తూ, మనిషికి అతని మనస్సు ఆంతర్యాన్ని స్పష్టీకరించారు. అసత్యంలో కూరుకుపోయిన మనిషిని సత్యంవైపుకి

తిప్పడం అంత తేలిక విషయంకాదని గుర్తిస్తూ నారాయణ రెడ్డిగారు

"అంత సులభం కాదు
అభూతకల్పనల రజతయవనికల పైన
యదార్థ దృశ్యాల ప్రదర్శన.
మనోభూమిక ఆంతర్యం తెలిస్తే
వ్యోమభూముల నిగూఢజీవరహస్యాలు
నేత్రాంచలాల మీద నిలుస్తాయి" అని అంటారు. కావ్యపరమార్థసాధనకు ప్రధానమైన మనిషి మనస్సుని కవితాత్మకంగా విశ్లేషించారు కవి. మనస్సు అంతర్యం తెలిస్తే సమస్త విశ్వరహస్యమూ ఆవిష్కారమవుతుందంటున్నారిక్కడ. అట్లా తెలియనప్పుడు అసత్యాల వెండితెరమీద ఎంత సత్య ప్రదర్శన జరిగితే మాత్రం ఏం లాభం అంటారు ముదిగొండ వీరభద్రయ్య గారు.

ద్వేషం దాని దుష్ప్రభావం గురించి చెప్తూ కవి ఈ కావ్యంలో చేసిన దాని గురించి ఇలా అంటారు ముదిగొండ వీర భద్రయ్య "ద్వేషం హత్య చేస్తుంది. అది వ్యక్తి స్థాయిని దాటి సమూహస్థాయిలోకి ఒక వ్యూహం ప్రకారం ఎప్పుడైతే ప్రయోగించబడ్డుందో. అప్పుడది తీవ్రవాదంగా, హింసావాద సిద్ధాంతంగా దాని ఆచరణగా, అప్రజాస్వామిక దుశ్శక్తిగా రూపొందుతుంది. మానవీయమూల్యాలపై అచంచల విశ్వాసమున్న మహాకవికి దీన్ని ఎండగట్టక తప్పదు. అందుచేత ద్వేషం పునాదిగా హింసా వాదాన్ని తిరస్కరించడంకోసం, ద్వేషచిత్రణ, దాని దుష్ప్రభావ చిత్రణ పైవిధంగా నారాయణ రెడ్డిగారు ఎంతో బలంగా చేశారీ కావ్యంలో." అని విశ్లేషించారు. (డాక్టర్ సి. నారాయణ రెడ్డి, మట్టి మనిషి ఆకాశం, వస్తు సంవిధానం, వీరభద్రయ్య)

ఈ కావ్యంలోని ప్రత్యేకలక్షణం సమకాలీనమైన ఏ సంఘటనను కానీ, చారిత్రికాంశాన్నికానీ వాచ్యంగా చెప్పకపోవడం. ఈకావ్యం మొత్తంలో ఈ లక్షణాన్ని అపవాదంలేకుండా కవి కాపాడారు. మనిషిలోని ఏ ప్రవృత్తి అతడి మంచీచెడూ కార్యకలాపాలకు కారణమో ఆ ప్రవృత్తినే కవి శాస్త్రజ్ఞుడిలాగా కాకుండా ఒక ఆధ్యాత్మిక తాత్త్విక కవిలాగా విశ్లేషించి అతడి చైతన్యాన్ని స ైనమార్గంలో పెట్టడానికి పూనుకున్నారు అని ముదిగొండ వీరభద్రయ్య తెలిపారు.మారణతత్త్వానికి కత్తిని ప్రతీకగా నిలిపారు కవి. ఇది స్పష్టప్రతీక. పరిత- కత్తి దేనికి ప్రాతినిధ్యం వహిస్తుందో తెలిసికోడానికి పెద్దగా కష్టపడ నక్కరలేదు. ఐతే కవి దాన్ని వాడి, తన ఇతివృత్త పరమార్థానికి వినియోగించిన తీరు నవ్యమైందని అన్నారు.

"మారణతత్త్వం ఒంటపడితే
పరమసాధుమూర్తుల నాడుల్లో
విధ్వంసక విషవీచికలు అకాలంగా వికటిస్తాయి.
ప్రకృతి గర్భంలో వికృతి విచలనం మొదలవుతుంది.
నమ్ముకున్న జీవన దాయకులే
అకాల మృత్యుకారకులవుతారు" మనిషి సహజంగా సాధుమూర్తి అయినా మారణతత్త్వానికి లొంగిపోతే విధ్వంసక ప్రవృత్తి పాలవుతాడు. అది ప్రకృతిని వికృతీకరిస్తుంది. ఇక్కడి గొప్పవిషయం ప్రకృతిని రెండర్థాలతో వాడుకోవడం. ఒకటి తనకు బహిరంగా ఉన్న దృశ్యమాన ప్రకృతి. తనలోని మానవప్రకృతి. మారణతత్త్వం ఒంటపట్టినాక మనిషి ప్రకృతి వికృతిని పొందడ మారంభిస్తుందన్న మాట అందమైన తాత్త్వికసత్యం. పదార్థం ఒక రూపంలోంచి మరొకరూపంలోకి మారు తుంది. రూపాంతర ప్రాప్తివేళనే మనం మృత్యు వంటున్నాము. పరిణామ క్రమంలో మృత్యువు ఒక ముఖ్యదశ. అది సహజంగా సృష్టినియతిననుసరించి ప్రాప్తించాల్సిందేతప్ప. మానవుడి చేతన అపమార్గం పాలయి దాన్ని ప్రకృతికి బలాత్కారంగా కల్గించకూడదు. అట్లా కలిగిస్తే దాన్ని అప్పుడు 'హత్యా 'మృత్యు వంటున్నాము. ఇట్లాంటి ఘట్టం పరిణామాన్ని తిరోగమింపజేస్తుంది. కవి దీన్ని నిరోధిస్తూ ఈ మారణ తత్త్వాన్ని ఎండగట్టుతున్నాడని వీర భద్రయ్య అభిప్రాయ పడ్డారు.

మట్టీ మనిషీ ఆకాశం అన్న ప్రతీకాత్మక కావ్యంలో సి.నారాయణ రెడ్డిగారు ప్రదర్శించిన శిల్పరీతుల్ని

ఈరచనలో విశ్లేషించాడు. ప్రతీకకావ్యం హృద్యంగా ఉంటూనే, పాఠకుని నుంచి కావ్య మర్మజ్ఞతను కోరుకుంటుంది. ప్రతీకలతో కావ్యేతి హాసాన్ని రచించి సి. నారాయణ రెడ్డిగారు  తెలుగు సాహిత్యచరిత్రలో శాశ్వత స్థానాన్ని పొందారు. ప్రతీకలతో ఏకబిగిన ఇంత దీర్ఘమైన కావ్యాన్ని, కావ్య పరమార్థం ఎక్కడా చెడకుండా నిర్వహిస్తూ, గొప్ప శిల్పదృష్టితో ఇంత మంచికావ్యాన్ని విమర్శించడం కష్టమైన పని. ఈ కావ్యంలో వీర భద్రయ్య గారు తెలిపినవి కాక ఇంకా ఎన్నోమర్మాలు, సూక్ష్మాలు ఉండి ఉండవచ్చును.

**ఆధార గ్రంథాలు :**

1. మట్టి మనిషి ఆకాశం - డా. సింగి రెడ్డి నారాయణ రెడ్డి
2. ఆధునిక కావ్యేతిహాసం మట్టి మనిషి ఆకాశం- ఆచార్య ముదిగొండ వీర భద్రయ్య

❖❖❖

# వరవరరావు కవిత్వం - పర్యావరణ వాదము

- *పంతంగి భాస్కర్,* పరిశోధకుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

**వ్యాస సంగ్రహం :**

వరవరరావు ప్రకృతి ప్రేమికుడు, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తారు, భవిష్యత్ తరాల వారి అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బ తీయకుండా ప్రస్తుత తరాలు తమ అవసరాలను తీర్చుకోవాలి అనే సుస్థిర అభివృద్ధి స్పృహ ఆయన కవిత్వంలో కనపడుతుంది పర్యావరణ వినాశనానికి పాల్పడే అభివృద్ధి నమూనాను ఆయన తన కలం ద్వారా ప్రశ్నిస్తారు, పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడే వారికి బాసటగా నిలుస్తారు. ప్రకృతి వినాశనం కాకుండా అభివృద్ధి ఎలా ఉండాలో ఏమి చేయాలో తెలిసినవారు కవి వరవరరావు ఈ వ్యాసంలో వరవరరావు పర్యావరణ చైతన్యాన్ని అవగాహనలోకి తెచ్చుకోవటం, వారు ఆరు దశాబ్దాలగా రాసిన వివిధ కవితా సంపుటాలైన చలినెగళ్లు (1968), జీవనాడి (1971), ఊరేగింపు (1974). స్వేచ్ఛ (1978), సముద్రం (1983), భవిష్యత్తు చిత్రపటం (1986), ముక్తకంఠం (1990), ఉన్నదేదో ఉన్నట్లు (1996), ఆ రోజులు (1998), దగ్ధమవుతున్న బాగ్దాద్ (2003), మౌనం ఒక యుద్ధ నేరం (2003), అంతస్సూత్రం (2006), బీజభూమి (2014)లలోని కవితలను పర్యావరణవాద దృష్టికోణంలో చూడడం ఈ వ్యాసపరిధి.

**కీలక పదాలు :**

పర్యావరణ వాదం, జీవ వైవిధ్యం, వాతావరణ మార్పు, ప్రకృతి విపత్తులు, భూతాపం, జాతుల అంతర్థానం, పేటెంట్ హక్కులు, అటవీ చట్టాలు, పట్టణ వరదలు, భూకంపాలు.

**ఉపోద్ఘాతము :**

పర్యావరణాన్ని సంరక్షించడం, పునరుద్ధరించటం మరియు దాని అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన విశాల తాత్విక చింతన, సామాజిక స్పృహతో కూడిన విశాల భావజాలాన్ని పర్యావరణవాదము అని పిలుస్తారు.

"పర్యావరణ వాదం" అనే పదం పర్యా వరణ పరిరక్షణ మరియు పర్యావరణ ఆరోగ్య మెరుగుదల, ముఖ్యంగా పర్యావరణ మార్పుల కారణంగా జంతువులు, మొక్కలు, మానవులు మరియు అభౌతిక కారకాలపై ప్రభావాన్ని ఏకీకృతం చేసే చర్యలను పరిగణనలోకి తీసుకునే భావజాలం, విస్తృతతత్వ శాస్త్రం మరియు సామాజిక ఉద్యమాన్ని సూచిస్తుంది.

పర్యావరణవాదము అనేది శాసనపరమైన మరియు నీతి నియమాలను ఆధారంగా చేసుకుని అంతర్జాతీయంగా కుదుర్చుకున్న కొన్ని చట్టాలు ఒడంబడికల ఆధారంగా ఒక సిద్ధాంతపరంగా సాగే ఉద్యమము. పర్యావరణ వాదం అనేది సాహిత్యంతో ముడిపడి ఉన్న అంశంగా 1962లో రేచల్ కార్సన్ అనే అమెరికన్ ఆవరణ శాస్త్రవేత్త పురుగుమందుల వాడకం వలన నేల, నీటి వనరులకు మరియు మానవుడు ఇతర జలచరాలకు ఏ విధంగా హాని కలుగుతుందో అనే విషయాలను "సైలెంట్ స్ప్రిం గ్" అనే పుస్తకంలో వివరించారు. ఈ సాహిత్య రచన పర్యావరణవాదానికి నాందిగా పేర్కొనవచ్చు.

1.2. ఆధునిక తెలుగు సాహిత్యంలో పర్యావరణ వాదం ఆధునిక తెలుగు కవులైన రాయప్రోలు సుబ్బారావు, గుర్రం జాషువా, కృష్ణశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ మొదలైన కవుల రచనలలో ప్రకృతి, పర్యావరణం సంబంధించిన విషయాలు గోచరిస్తాయి. వీరి రచనలలో ప్రకృతి వర్ణన, ప్రకృతి ఆరాధన కనబడుతుంది, దుద్దెల పుల్లయ్య "వృక్ష విలాపం (2000)", "మాలకొండారెడ్డి చెట్టు" కవిత, వడ్డేపల్లి కృ ష్ణ "చెట్టే ప్రగతికి మెట్లు" అనే కవిత, జయంపు కృష్ణ "చెట్లకు నమస్కా రం" అనే కవిత, పాపినేని శివశంకర్ "ఆకుపచ్చని లోకం" అనే కవిత, ఏవి రామానాయుడు "దినప్రస్థానం"

అనే కావ్యం, డాక్టర్ పి. విజయలక్ష్మి పండిట్ "సముద్ర సంపదలను కాపాడుకో" అనే కవిత, అద్దేపల్లి ప్రభు "పిట్టలేనిలోకం" అనే దీర్ఘ కవిత, కే విల్సన్‌రావు "ఉద్యమించోయ్" అనే కవిత, ఏం సత్యవతి "కిట్ -కీ" అనే కవితలు పర్యావరణ పరిరక్షణ స్పృహతో వెలువడ్డ కవితలు.

## వరవరరావు కవిత్వం - పర్యావరణ వాదం (పర్యావరణ స్పృహ -చైతన్యం) :

వరవరరావు వివిధ కవితా సంపుటిలలో రచించిన "భోపాల్ - పొగగొట్టపు భూంకార ధ్వని" "రిజర్వు చీకట్లోకి వెన్నెల పాకిందని" "కాగితం విశ్వరూపం" కవితలను "ఉక్కు చెట్టు" "నోరున్న మనిషి" "అభివృద్ధి అనగా ఇళ్ళు కూల్చి రోడ్లు వేయుట", "మన్నెం మనుగోపుల", "జంట నగరాల్లో సైబర్ తుఫాను" , "పులి కవితలను, "అంతస్సూ త్రం", "సరుకుల దాహం", "బూమ్మీద బువ్వకు లేదు", "బోధివృక్షం లేని బుద్ధపార్కు", "దిష్టిబొమ్మపై పిట్టలు వాలనీండి", "సర్కసు పులి - పసిపాప లాంటి కవితలు", "విత్తనం చనిపోతూ" మొదలగు కవితలలో జీవవైవిద్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధి, పర్యావరణ కాలుష్యం, అభివృద్ధి నిర్వాసిత్వం మానవ ప్రేరిత ప్రకృతి విపత్తులు లాంటి పర్యావరణ చేతన /స్పృహ కనిపిస్తుంది.

జీవ జాతుల మధ్య ప్రత్యేకతలను తెలియజేసేదే జీవ వైవిధ్యం. భౌమ, జలావరణ వ్యవస్థల్లోని సమస్త జీవజాతుల మధ్య జన్యుపరమైన, జాతి సంబంధిత, ఆవరణ వ్యవస్థల తీరుల్లో ఉన్న తేడాలను జీవ వైవిధ్యం అంటారు. వరవరరావు "నోరున్న మనిషి" కవితలో వివిధ జీవ రాశులు తమ విద్యుక్త ధర్మాన్ని ఏవిధంగా నిర్వర్తిస్తున్నారో వివరిస్తూ మానవుడి ప్రకృతి విరుద్ధ ప్రవర్తనను దుయ్య బట్టారు. ఆవరణ వ్యవస్థలోని కోకిల, నెమలి, పాలపిట్ట, జమ్మి చెట్టు, పక్షులు, చేపలు ఇలా ప్రతీ జీవరాశి తన విధులను సక్రమంగా నిర్వహిస్తుంది, కానీ మనిషి తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడంలో విఫలమౌతున్నాడు మనిషి యొక్క ఈ దైన్యాన్ని "నోరున్న మనిషి" కవితలో "కాల్టేతులు కడుపే కానీ నోరులేని మనిషికి మంచీ చెడూ ఎవరు చెప్పాలి" అని ప్రశ్నిస్తూ కవితను ముగించాడు.

"ఎండాకాలం మొదలు కాగానే కోకిల
వసంతాగమనాన్ని గానం చేస్తుంది
వేయికళ్లు విప్పుకుని నెమలి
వర్షాగమన హర్షానికి నాట్యం చేస్తుంది
అడవిలో చెట్లమీద పక్షులు
అల్లకల్లోలంగా అరుస్తూ
గరిక మేసే పశువుకూ గంతులేసే శిశువుకూ
పులి రాకను హెచ్చరిస్తాయి
కాల్టేతులు కడుపే కానీ నోరులేని మనిషికి
మంచీ చెడూ ఎవరు చెప్పాలి?

(ఉన్నదేదో ఉన్నట్లు కవితా సంకలనంలోని
"నోరున్న మనిషి" కవిత)

### 2.1. వంగడాల అంతర్థానం :

రైతు తన సొంత పొలంలో తను నిర్ణయించుకున్న పంటలు వేయడానికి అనర్హుడవుతున్నాడు. మార్కెట్ శక్తులు అతన్ని శాసిస్తున్నా యి. విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు అన్నీ కూడా బహుళజాతి సంస్థల చేతుల్లో ఉన్నాయి. ఇటువంటి విషయాలనే వరవరరావు "విత్తనం ఛనిపోతే ' కవితలో స్పష్టం చేశాడు.

"మొగ్గలోనే తుంచేయడం కాదు
విత్తనాన్నే చిదిమేసే నూతన ఆర్థిక సంస్కృతి
ఇంక విత్తనాల పండుగల్నీ
ఏరువాకల్నీ , ఆకుపచ్చదనాన్నీ
పెత్తనం సహించదు"

('విత్తనం చనిపోతూ...' (బీజ భూమి))

### 2.2 దేశీయ వంగడాల మీద హక్కులు కోల్పోవడం :

జన్మభూమి కవితలో వరవరరావు ప్రాచీన కాలం నుండి భారతదేశంలో వండినన్తన్నటు వంటి, ఆయుర్వేదంలో వివిధ రోగాలని నయం చేయడానికి

ఉపయోగిస్తున్న పంటలైన కాకరకాయ, వంకాయల మరియు జామ కాయ మీద మన దేశం పేటెంట్ పొందలేకపోవడాన్ని, ఆ విషయంలో ప్రభుత్వం ఉదాసీనతను కవి భావాలను వెలిబుచ్చారు. ఇది కవికిగల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి తార్కాణం. జన్మభూమి కవిత 1999 లో కాకర, వంకాయ మరియు జామల మీద మేధో సంపత్తి హక్కులు కోల్పోయిన సందర్భంలో రాసిన కవిత

"కాకర వంకాయలపై
పేటెంటు పోతేనేం
కార్గిల్ బటాలిక్‌లను
కదనాన గెలిచాము
సీమపండుపై హక్కు
చేజారిపోతేనేం
మంచుకొండపై జెండా
మళ్లీ ఎగరేసాము

(ఉన్నదేదో ఉన్నట్లు కవితా సంపుటిలోని జన్మభూమి కవిత)

వరవరరావు "రిజర్వ్ ఫారెస్ట్‌లోకి వెన్నెల పాకింది" అనే కవితలో విలువైన అటవీ సంపదను ఎవరు దోచుకున్నారని, అటవీ నిర్మూలన వలన పర్యావరనానికి నష్టం చేకూరుననే స్పృహతో , అడవిని కన్న తల్లిలా కాపాడుకునే ఆదివాసి ఎన్నడూ కూడా నీడనిచ్చే చెట్టును నరకడని, కూడు పెట్టే అడవిని కాల్చడని కవితను ప్రారంభించాడు, వివిధ చట్టాల ముసుగులో దోచుకునే దొంగలను గురించి వివరిస్తూ చివరగా, దోచుకునే దొంగే "రిజర్వ్ అడవి" అని చెప్పి అడవిలోకి ప్రవేశిస్తే చైతన్యవంతమైన ఆదివాసులు తమ హక్కుల కోసం పోరాడుతారని ఆశాభావంతో కవితను ముగించారు. అడవులు పర్యావరణ పరిరక్షణలో కీలకమైనవి, అటవీ చట్టాలలోని లొసుగులు అడవిని సంరక్షించకపోగా అటవీ సంరక్షకులనే భక్షకులుగా చిత్రీకరిస్తున్నా యి.

అడవి వెన్ను మీదనే కాదు కడుపుమీద కొట్టి
అడవి నోటికడ్డంగా ప్రాజెక్టులు కట్టి
రిజర్వా యర్లలోంచి ధాన్యాగారాల్లోకి
శ్రమజలాల ముత్యాల రాశులు కొలుచుకొని
చీకటి చావుల బతుకుల్ని ఇంధనంగా కాల్చుకొని
నగరారణ్య న్యాయ ఉక్కు వ్యవస్థను
అడవి రక్తమాంసాలతో సిమెంటు చేసి
అడవి పేగుల కాగితాలపై
అభయారణ్య మరణశాసనాలు రాసి......

("రిజర్వు చీకట్లోకి వెన్నెల పాకిందని.." కవిత )

వరవరరావు "మన్నెం మనుగోపులం "కవితలో గిరిజనుల అమాయకత్వం వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని భూస్వాములు, వ్యాపార వర్గాలు, ఇతర సంపన్న వర్గాలు అనేక పద్ధతుల ద్వారా గిరిజన గూడాల్లోకి ప్రవేశించి వేలాది ఎకరాలు ఆక్రమించుకుని కాఫీ ఎస్టేట్లు, పొగాకు లాంటి వాణిజ్య పంటలు పండిస్తూ వల్లకాడు చేస్తున్నారని కవి నర్మగర్భంగా ఉద్ఘాటించారు.

"మా రంగూ మట్టిరంగూ చూసి
ఇంక అంటితే చేతులకు నెత్తురే కదా అని
వాళ్లు మైదానాల నుంచి కారడవిలోకి
కారుచవుక ముడిసరుకుపై చాకిరీపై
కన్నేసి వచ్చారు
"పోడు పొలమయ్యాక
కాఫీ పొగాకులయ్యాక
అది అడవి ఎట్లవుతుందన్నారు
ఆదివాసులదెట్లవుతుందన్నారు.

(ఉన్నదేదో ఉన్నట్లు కవితా సంపుటిలోని మన్నెం మునుగోపులం కవిత)

**2.3 అభివృ ద్ధి నిర్వా సిత్వం - వరవరరావు కవిత్వం :**

వరవరరావు "భూమి కంపించినా చావు ఒక వార్తేనా" అనే కవితలో ఆధునిక ప్రగతి పేరుతో పర్యావరణానికి కలిగిస్తున్న హానికి వ్యతిరేకంగా పలు సందర్భా ల్లో ప్రజలు ఉద్యమించారు. భావితరాల భద్రతకు, సుస్థిరాభివృద్ధికి పోరాటాలు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను హత్తుకొని కాపాడుకున్నారు. పాలకులను ఎదిరించి

ఎందరో ప్రాణాలను పోగొట్టుకున్నారు. ప్రకృతి వనరులను అవసరం మేరకు వినియోగించుకుంటూ, కొంత భావి తరాలకు మిగిల్చే సుస్థిర అభివృద్ధి విధానాలకు వ్యతిరేకంగా అపరిమిత ప్రగతి ధ్యేయంతో భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారు. అభివృద్ధితో పాటు పెరుగుతున్న కాలుష్య కారకాలు, నేల క్రమక్షయం, ఆమ్ల వర్షాలు, గ్లోబల్ వార్మింగ్, ఓజోన్ క్షీణత లాంటి సమస్య లకు కారణమవుతున్నాయి. ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టినప్పటికీ తగిన ఫలితాలు ఉండటం లేదు. ఈ నేపథ్యంలో భూగోళ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక ఉద్యమాలు జరిగాయి. ఈ అభివృద్ధి విధానం పేదవారిని మరింత పేదవారిగా మార్చివేస్తుందని, ఈ అభివృద్ధి నమూనా గురించి కళ్ళకు కట్టినట్లు చూపించారు.

"కోయనాల నుంచి నర్మదాల దాకా
కోటికి పడగెత్తిన ప్రాజెక్టులు
కూటికి లేనోళ్లనే కాటేస్తాయి
ఎవరి వెలుగులు ఎవరికి చీకట్లో
ఎవరి పొలాలకు నీళ్లు
ఎవరి కన్నీ ళ్లో
నాగరిక భాషకూ అర్థం కాదు
అభివృద్ధి వాదానికీ అంతుపట్టదు"
(భూమి కంపించినా చావు ఒక వార్తేనా?)

ఒరిస్సాలోని టాటా స్టీల్ ప్లాంట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం కోసం భూసేకరణ చేస్తున్న సందర్భంలో అమానవీయమైన అభివృద్ధి నమూనాను వ్యతిరేకిస్తూ వరవరరావు రచించిన కవిత "ఉక్కు చెట్టు". మొగలి పొదలు, పనస చెట్టు, జీడిపప్పు, కొబ్బరి చెట్లు, వరి పొలాలు, కాలువ నీళ్లు, చేపలు, సముద్రతీరా జాలర్ల వేటలు, ఎన్నో అనుభవాలు ప్రతి మనిషికి తన నివసిస్తున్న భూమిపై ఉంటాయి.

"మర్రిచెట్టు కింద మరో మాను బతకదు
అది మన మామూలు జ్ఞానానికీ తెలుసు
సమస్తమూ పెకలించే ఒక ఉక్కు చెట్టు వస్తున్నది
ఆ చెట్టుకింద మనుషులూ బతకరు
వేల వేల ఎకరాల నేలలో
వేర్లూ ఊడలూ లేకుండా
కొమ్మలూ ఆకులూ లేకుండా
పరచుకునే లోహవృ క్షం
(ఉన్నదేదో ఉన్నట్లు కవితా సంపుటిలోని
"ఉక్కు చెట్టు కవిత")

డిసెంబర్ 3, 1984న భోపాల్లో అమెరికాకు చెందిన బహుళ జాతి సంస్థ యూనియన్ కార్బైడ్ నుండి ప్రాణాంతకమైన మిథైల్ ఐసోసైనేడ్ వాయువు)విడుదలై మొత్తం 16000 మందిని చంపేసింది. సుమారు 5 లక్షల మందికి పైగా ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యారు, ఆవేదనతో కవి సామాజిక స్పృహతో రాసిన కవిత "భోపాల్ - పొగగొట్టపు భూం కారధ్వని". ఈ కవితలో మొత్తం పర్యావరణ కాలుష్యానికి గల మూలా లను మొదటి భాగంలో చెపుతూ చివరి పాదాల్లో మూలా లకు కారణాలను వెతికి కారణమైన వారిని ప్రజలంతా కలిసి సమాధి చేస్తారని కవితాత్మకంగా అక్షరీకరించారు.

"ప్రాణవాయువు ప్రమాదమవుతుంది
చూపు చీకటవుతుంది
మాతృస్తన్యం మృత్యువవుతుంది"

కాగితం పరిశ్రమ గురించి "కాగితం విశ్వరూపం" అనే కవితను రచించారు. కాగితంపరిశ్రమకి కావలసిన ముడి సరుకు కలప, కలప గుజ్జుతో కాగితం తయారవుతుంది ఈ కలప కోసం అడవుల మీద ఆధారపడడం వాటిని నిర్మూ లించడం ద్వా రా అడవులు అంతరించిపోవడం ఒకవైపు అయితే, పరిశ్రమ నుండి వెలువడే వ్యర్థాలను నదులు, ఇతర జలాశయాల్లోకి వదలడం జల కాలుష్యం లాంటి పర్యావరణ నష్టం మరొకవైపు ఈ కవితలు ఈ రెండింటిని కవి విశ్లేషించారు

"వేలుతో కాగితాన్ని కొట్టిచూస్తే
నడుం విరిగిన మధ్యప్రదేశ్ అడవి నుంచి
వేణుస్వరం వెక్కిళ్లు వినిపించినవి

ఒక్క తెల్ల కాగితం కోసం
పిల్లలంతా కళ్లులేని కబోదులయి ఏడుస్తున్నట్లు
దేశపటమంతా కాలుష్యమైన నదీ తీరాలు
కన్నీళ్లు కనిపించినవి"

("కాగితం విశ్వ రూపం" కవిత)

కాగితాన్ని చివరగా "జీవచ్ఛవ విశ్వరూపమైనది"గా వర్ణించడం కవికి గల పర్యావరణ, సామాజిక స్పృహని తెలియజేస్తుంది.

**ముగింపు :**

ప్రకృతిని రక్షించి, తన ఉన్నతికి అనుకూలంగా మార్చుకొని దానితో సంబంధాన్ని కొనసాగించాలనే దృక్పథం వరవరరావు కవిత్వంలో కనిపిస్తుంది. విచ్చలవిడిగా ప్రకృతి విధ్వంసాన్ని కొనసాగించడం వల్లనే భూతాపం విపరీతంగా పెరగడం, వరదలు, తుపానులు, కుండపోత వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం, భూకంపాల వంటి ఉత్పాతాలు తరచూ సంభవిస్తున్నాయి. మానవ ప్రేరిత కారణాలే వీటికి ప్రధాన కారణం ప్రాకృతిక వనరులను, పర్యావరణాన్ని రక్షించుకోవడం ద్వారా భూగ్రహ జవసత్వాలను కాపాడుకోవాలి, భూమండలం తిరిగి పూర్తి జవసత్వాలను సంతరించుకోవడానికి సాధనమవుతాడు. భూ గ్రహాన్ని పరిరక్షణ ద్వారానే మన భావితరాలూ సుఖసంతోషాలతో జీవించగలుగుతాయి.

వరవరరావు ప్రకృతి విధ్వంసం వలన జరిగే నష్టాలను కవితాత్మకంగా మన ముందు నిలిపారు. జీవవైవిధ్యాన్ని దెబ్బ తీస్తున్న అంశాలేవో గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవాలి. ప్రకృతిలో జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ద్వారానే మానవుడు తన మనుగడ నిలుపుకోగలుగుతాడు. వాతావరణ మార్పులకు అడ్డుకట్ట వేసి సుస్థిరాభివృద్ధి సాధించగలుగుతాడు.

**ఉపయుక్త గ్రంథసూచి:**

1. అర్చన ప్రసాద్ - వామపక్షవాదులు - పర్యావరణ వాదం, ప్రజాశక్తి బుక్ హౌస్, 2006.
2. ఆర్థిక అభివృద్ధి - పర్యావరణం తెలుగు అకాడమీ, హైదరాబాద్, 2018.
3. ప్రభాకర్ ఏకే- "బాహుళ" పర్స్పెక్టివ్ పబ్లికేషన్స్,హైదరాబాద్, 2018.
4. పాణి "వరవరరావు కవిత్వ విశ్లేషణ వ్యక్తిత్వ మే కవిత్వం" - మలుపు బుక్స్, హైదరాబాద్, 2019.
5. వరవరరావు కవిత్వం 1957-2017 Vol I &II, స్వే చ్ఛా సాహితీ, హైదరాబాద్, 2017.

❖❖❖

# పల్లిపట్టు నాగరాజు కవిత్వం - దళిత స్పృహ

- గుత్తా సరిత, పరిశోధకురాలు.

దళిత జీవిత నేపథ్యం నుండి ఎదిగి వచ్చిన పల్లిపట్టు నాగరాజు హృదయ వేదన నుండి పుట్టిన కవిత్వంలో ప్రతి పదం వెనుక ఆవేదన, ఆర్ద్రత, బాధ, ఆత్మాభిమానం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. అంటరానితనమనే మదగజాన్ని అంతం చేసి, కులమతాలనే గజ్జి కుక్కలనీ పారద్రోలడానికి తన కలాన్ని బలంగా చేసుకొని ముందుకు సాగుతున్న మట్టిలో మాణిక్యం మన పల్లిపట్టు నాగరాజు.

కాళ్ళూ చేతులు కాయలు కాసేలా
కయ్యల్లో మట్టినిపిండి
బువ్వమెతుకునో, సంగటికవణాన్నో
ముదిగారంతో పెట్టి సాకిన
ఇంటినెత్తిమీద ప్రేమ కొంగుకు,
ఇంటి కప్పును మోసిన గుండెనిట్టాడికి,
........... కుశాలాగా!

కాళ్ళూ చేతులు కాయలు కాసేలా మట్టిని పిండి, బువ్వపెట్టి బ్రతుకునిచ్చిన తల్లిదండ్రులకు తన మొదటి కవితా సంపుటి (యాలై పూడ్సింది)ని అంకితం ఇచ్చాడు. పల్లిపట్టు నాగరాజు 1987, మే 22న రాఘవయ్య, భూలక్ష్మీ దంపతులకు జన్మించాడు. 2016 లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. పల్లిపట్టు నాగరాజు తెలుగు కవి, రచయిత, ఉపాధ్యాయుడు. నాగరాజు గారు రాసిన 'యాలై పూడ్సింది' వచనా కవితా సంపుటికి 2022 లో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది.

దేహం ఉంది
దేహంలో
అందరికున్నట్టే
నెత్తురూ ఉంది
వెంటాడి వేటాడే
కులంకత్తీ ఉంది

కరిచింది
పామైతే
మందుంది
భయం లేదు
కాటేస్తున్నది
కుల సర్పం

శ్రమ నాదే
చెమట నాదే
పంట చేలు
ఎవరెవరివో
దోసిట్లో
అంటుముద్ద

తోటకు
పాదులు చేసినా
కలుపు తీసి
నీళ్లు పోసిన
మావి
నిషిద్ధ పాదాలే

ఒకడికి కులం
ఏనుగయింది
ఇంకొకడికి
గుర్రం అయింది
మాకు మాత్రం
పాడౌతున్నది.

నేను పీల్చే గాలే
అందరూ పీల్చేది
నేనున్న నేలే
అందరూ ఉండేది

నా ఇల్లెందుకు
ఊరవతల?

ఇతని కవిత్వాన్ని హృదయనేత్రాలు తెరచి చదువుతుంటే కులవ్యవస్థను తగలబెట్టడానికి, సమాజంపై విరుచుకుపడాలనే ప్రజ్వల జ్యోతి మనలో రగులుతుంది. జీవితానుభవ దృష్టి కోణం నుండి కవిత్వం రాశాడు. ఇతని కవిత్వంలో దళిత జీవన వాస్తవికానుభవం వలన కలిగిన వ్యధ కనిపిస్తుంది. అందరూ పీల్చే గాలే నేను పీలుస్తున్నప్పుడు అందరూ నడిచే నేల మీద నేను నడుస్తున్నప్పుడు నా ఇల్లెందుకు ఊరవతల ఉందని, కలిగినోళ్ళకే కట్టకింద కయ్యలెందుకుంటాయని ఆవేదన వ్యక్తం చేశాడు. అగ్రవర్ణాల పేరు తగిలించుకొని దళితులను నేటికి చిన్నచూపు చూస్తున్నారు. సమాజంలో కనిపించే న్యాయాన్యాయాలు, మంచిచెడులు నిశితంగా పరిశీలిస్తూ తనదైన శైలిలో వివరించే ప్రయత్నం చేసేవాడే కవి.

ఎవరికైనా చావు భయం వుంటాదేమో
మాకెప్పుడు 'ఆవుభయం' పట్టుకుంది
అదేం గాచ్చారమో?
ఆవును చూస్తే దిగులేస్తావుండాది
పిలకాయలక్కూడా ఆవు బొమ్మ జూస్తే...
చలీజ్వరం వొస్తావుండాది

ఆవును చూస్తే మా చావును మేము చూస్తున్నట్టుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆవు మాంసం తిన్నారనే నెపంతో దళితులపైన దళిత కుటుంబాలపైన దాడులు చేయడం జరిగింది. ఇలాంటి పరిస్థితులను పల్లిపట్టు నాగరాజు తన కవిత్వం ద్వారా నిరశించాడు. ఇది అన్యాయం అని స్పష్టం చేశాడు. నిజజీవితంలోనే కాదు కలలో కూడా ఆవులు దళితులను తరుముతున్నట్టుందని వాపోయాడు. ఆవు పేరుతో మనుషులపై చేస్తున్న దాడులను తన కవిత్వంతో ఖండించాడు. ఆవు పేరుతో జరుగుతున్న అరాచకాల వలన దళిత జీవితం అభద్రతలోకి వెళ్లిందని తన కవిత ద్వారా తెలియజేసే ప్రయత్నం చేశాడు. ఆవు తోలుతో తయారు చేసిన చెప్పులేసుకొని ఊరేగే పెద్ద మనుషులంతా ఆవును చంపితింటారన్న నెపంతో దళితుల మీద దాడి చేయడం ఎంతవరకు న్యాయమని తన కవిత్వంతో ప్రశ్నించాడు.

ప్రతీక్షణం ఒక గాయమో పుండో
ప్రతీ దినం ఒక చీదరింపో చీత్కారమో
సన్మానంగా మోస్తూ
కదిలే కాలాన్ని చూస్తూ
ఎవరు రాయి విసిరినా
ఎక్కడ గాయం నెత్తురు చిందినా
దుఃఖ ప్రళయంలో చిక్కుకున్న నేను
నా దుఃఖాన్ని ఏ చెట్టుకింద దించి భుజం మార్చుకోవాలి!

సమాజంలో సాంఘిక అసమానతలవలన చిన్ననాటి నుండి కవి హృదయం ఎంత మగ్గిపోయుంటుందో ఈ కవితలో మనం చూడవచ్చు. చీదరింపులకు చీత్కారాలకు గురై దుఃఖ ప్రళయంలో చిక్కుకున్న దళితుల వేదన స్పష్టంగా కనబడుతుంది. దళిత కుటుంబ బతుకుల్లోని సంఘర్షణ, వేదన, లేమితనం, కుంగుబాటు, ఆకలి పూటల అనుభవంలో నుంచి వచ్చిన కవిత్వంతో ప్రజలలో సామాజిక స్పృహ కలిగించడానికి ప్రయత్నిస్తున్నాడు. యుగాలు మారిన తరాలు మారిన కులమత భేదాలు మనుషుల మధ్య అడ్డుగోడల్లా వున్నాయి.

ఇళ్లు ఖాళీ చేయడం
ఏమంత సులభం కాదు
ఇళ్లకు
మా తండ్రుల చేతుల్ని గుంజలుగా నిలబెట్టి
మా తల్లుల దేహంలో మట్టిని తవ్వి పోసి
మా ఆశల గోడలు కట్టుకుని
మా బతుకులేవో మేం బతుకుతున్నాం
ఒక పిట్టగూడు అల్లుకున్నట్టే
మా నీడలు మేం కట్టుకున్నాం,
ఇప్పుడు...
ఏ వీధికుక్కో మొరిగిందని

ఏ గుడ్లగూబో ఉరిమిందని
ఉన్నపళంగా
మా చేతులారా బతుకుల్ని కూల్చుకొని
దిక్కులేని పక్షులై ఎగిరిపోయేటంత
చేతగాని గొర్రెలమేమీకామా...

మట్టిని తవ్వి రెక్కలు ముక్కలు చేసుకొని కట్టుకున్న గోడలను కాల్చడానికి వస్తున్న గుడ్లగూబలకు తన కవిత్వంతో గుణపాఠం చెప్పాడు. వీధి కుక్కల శబ్దానికి భయపడో, గుడ్లగూబ ఉరుములకు బెదిరిపోయో మా బ్రతుకుల్నే చేతులారా కూల్చుకొనే బలహీనులము కామని తన కలంతో సమాధానం చెప్పాడు. ఇంటి నిండా వున్న మూలుగులు, ఏడ్పులు, వేదనలను మూటకట్టుకొని రగిలిపోతున్న ఆత్మాభిమానాన్ని ఆయుధంగా చేసుకొని కుల పీడకులను తరిమికొట్టడానికి కదిలి రమ్మని కవిత్వమనే ఆహ్వాన పత్రికను పంపి ప్రజలకు స్వాగతం పలుకుతున్నాడు.

కష్టాలే తెలిసినవాడు
తరాలుగా కార్చుతున్న కన్నీళ్లకు
సరికొత్త భాషను నేర్పుతున్నవాడు
అక్షరాల మీద అంబారీ ఎక్కి
వాడవాడలా చూపుడువేలై చేరుతున్నవాడు
సమయం లేదు, ఇకనైన కదలండని
మేల్కొలుపు కవిత్వమై నడుస్తున్నాడు
అతడే
ఈ మట్టి సంతకం పల్లిపట్టు!

*- కవి యాకూబ్*

మన దేశం భూమిపైనే కాకుండా అంతరిక్షానికి కూడా వెళ్ళి అంతు తెలియని విషయాల ఆచూకి తెలుసుకొని అద్భుతాలు సృష్టించి ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది. కానీ కులసర్పం కాటుకు గురై విషపు కోరల్లో చిక్కుకున్న వారికి విముక్తి ఎప్పుడు కల్గిస్తుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. యాలై పూడ్సింది (కవితా సంపుటి) - పల్లిపట్టు నాగరాజు
2. గబ్బిలం - గుఱ్ఱం జాషువా
3. ఆంధ్ర శబ్దరత్నాకరం - బహుజనపల్లి సీతారామాచార్యులు

❖❖❖

# పులిచెరువులో పిట్టలవేట కథానికలో జమీందారుల వేట వినోదం

- పురుషోత్తం గుంట

తెలుగు సాహిత్యంపైన ఆంగ్ల సాహిత్య ప్రభావం కన్పిస్తుంది. అటువంటి ఆంగ్ల సాహిత్య ప్రక్రియలు ఆయన కథానిక, నవల, విమర్శ కవిత, నాటకం, నాటిక, స్వీయచరిత్ర, జీవిత చరిత్ర, పీఠికలు మొదలగునవి. తెలుగు సాహిత్యంలో ప్రక్రియలుగా వెలువడ్డాయి. సమాజ హితాన్ని కోరేది సాహిత్య అటువంటి సాహిత్య ప్రక్రియల్లో కథానిక ఒకటి. సమాజంలో జరిగే వివిధ సంఘటనలు తెలియజేసే ప్రక్రియల్లో కథానిక ఒకటి. అగ్ని పురాణంలోనూ, ధ్వన్యాలోకంలోనూ కథానికను ఒక గద్య కావ్య ప్రభేదంగా పేర్కొనడం జరిగింది.

"కథ అనేది మొదట్లో కుతూహలాన్ని చివర ఆలోచనల్నీ కలిగించాలి మధ్యలో చెప్పేది రక్తి కట్టిస్తూ చెప్పుకుపోవాలి"

- ఆరుద్ర

"సహజం అనిపించే అసహజం కథ"

- మల్లాది రామకృష్ణశాస్త్రి

రాసిలో తక్కువైనా వాసిలో మిన్నగా ఉండే కథల సంపుటి "మంచి ముత్యాలు" ఈ కథా సంపుటికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు 1980-81లో లభించింది. దానిని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారి చేతుల మీదుగా రచయిత అల్లం శేషగిరిరావు గారు అందుకున్నారు. అదే సంవత్సరం నూతలపాటి (గంగాధరం స్మారక) సాహితీ పురస్కారం కూడా వచ్చింది. ఈ కథానిక సంపుటి మైసూరు విశ్వవిద్యాలయంలో బి.ఏ కోర్సుకు 1985 నుండి 1988 వరకు పాఠ్యపుస్తకంగా ఉండేది. అతి తక్కువ కథలు రాసి ఎక్కువ పేరు పొందిన రచయిత అల్లం శేషగిరిరావు గారు. ఇతను వేటకు సంబంధించి రచించిన కథానికల్లో "పులి చెరువులో పిట్టలవేట" ఒకటి ఈ కథానికను అతని "మంచి ముత్యాలు" కథానిక సంపుటి నుండి గ్రహించబడినది. ఈ కథానిక జమీందారు కుటుంబ సభ్యులు విలాసం కోసం వేటాడుటను తెలియజేస్తుంది.

జమీందారు రఘురాథరావు గారు కుక్కల విషయంలో మాత్రం వ్యతిరేకి, శునక ప్రియుడి కొడుకు శునకద్వేషిగా మారాడు, అతనికి తుపాకీల మీద బాతుల వేట మీద ఉండే ఆసక్తి మరిదేనిమీద ఉండేది కాదు. ఒకరోజు రోడ్డు మీద నడుస్తున్న జమీందారు గారికి ఒక ఊరకుక్క కరిచేస్తుంది. అప్పటి నుంచి ఆయన కుక్కలను ద్వేషిస్తాడు. తర్వాత జమీందారు గారి మంది మార్బలం ఊర్లోకి వచ్చి పిచ్చికుక్కలాగా కనిపించిన ముప్పై కుక్కల వరకు చంపివేస్తారు. జమీందారు కూడా అరిచే కుక్కలు కరుస్తాయి అనే నమ్మకంతో తనకు అరచిన కుక్క కనిపించిన వెంటనే మూలనున్న తుపాకీ తీసుకుని పెళ, పెళ కాల్చేస్తాడు. ఆరోజు దారుణమైన భైరవ హత్యాకాండ జరిగింది. రఘునాథరావు గారి భార్య సరోజని, కుమార్తె మేరి. మేరిని తన మేనల్లుడు అయిన ఆనందబాబుకి ఇచ్చి పెళ్లిచేయాలని అనుకుంటాడు. మేరి తనకొక కుక్క కొనమని తన తండ్రితో అంటుంది. దానికి ఆమె తండ్రి తనకు గతంలో జరిగిన కుక్కకాటు గాయాన్ని చూపించి వద్దమ్మా అరిచే కుక్కలు కరుస్తాయి అని అంటాడు. తండ్రికి తగ్గ కూతురు ససేమిరా కొని తీరాలంది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తానంది. రెండు మూడు గ్లాసులు గోడకేసి కొట్టింది. తుపాకీతో వెంటిలేటర్స్ అద్దాల్ని భళ్ళు, భళ్ళుమని పేల్చేసింది. ఈ గొడవకి తట్టుకోలేకపోయిన తన తండ్రి మేరికి బెంగుళూరు నుంచి వెయ్యి రూపాయిలు పెట్టి ఒక కుక్కను తెప్పించాడు. ఇక్కడ తండ్రివలె కుమార్తె కూడా జమీందారివలె కోపం ప్రదర్శించడం మనం గమనించవచ్చు. తన తండ్రి శునక ద్వేషంతో శనకాలును మట్టుబెట్టాడు. కూతురు శునకాలు అంటే ఇష్టంతోనే ఇంటిలోని గ్లాసులు, వెంటి

లేటర్స్ అద్దాల్ని ధ్వంసం చేయటం జరిగింది. రఘునాథ రావు శునకద్వేషి అయినా కూతురు కోసం శునక నామకరణోత్సవానికి చిన్ననాటి మిత్రుడైన రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసరు శామ్యుల్ని కాబోయే అల్లుడు ఆనందబాబుని ఆహ్వానించాడు. ఈ నామకరణోత్సవానికి ముఖ్య అతిథులకి ప్రత్యేక విందు ఇచ్చాడు. శునక నామ కరణోత్సవం జరిపించడం వలన జమిందారి కుటుంబ స్తితి ఏవిధంగా ఉందో మనకు అవగతం అవుతుంది.

టైగర్ హంటర్ శామ్యూల్, బాతుల వేటగాడు జమీందారు రఘునాథరావు, టాప్ షూటింగ్‌లో అనుభవం గల ఆనందబాబు, చిన్నసైజు రైఫిలు షూటింగులో ఆసక్తిగల మేరి. భోజనానంతరం కూర్చొని బాతుల వేటకి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఆ బాతుల వేట పులి చెరువులో, ఆ చెరువు పేరే పులిచెరువు. పులిచెరువని దానికి ఎందుకు పేరొచ్చిందో తెలియదు. పూర్వం పులులు ఆ చెరువులోనే నీళ్ళు తాగేవంటారు. కాని నమ్మడానికి వీలులేదు. ఎందుకంటే ఆ చుట్టు ప్రక్కల పాతిక మైళ్ళ దూరంలో ఆడవంటూ లేదు. నీళ్లు తాగడానికి పులులు ఈ పాతిక మైళ్లు పనికట్టుకుని నడిచి వచ్చేవంటే నమ్మకం చాలదు. మొత్తం మీద చెరువు పేరు పులి చెరువు.

రెండు పడవల నిండా వేట సామగ్రి నింపారు. కాఫీలు, ఆరగించి మిగతాది ప్లాస్కులో నింపుకుని పట్టుకొన్నారు. మేరి ఊలుకోటు వేసుకొని కుక్కపిల్లని ఎత్తుకొని వేట సరంజామా అంతా పర్యవేక్షిస్తోంది. ఆనందబాబూ వెస్టన్ డ్రెస్‌లో 'కౌబాయ్'లా ఉన్నాడు. భుజానికి వేళ్ళాడే జోడుగుళ్ళ తుపాకీ అతనికి మంచి హుందానిస్తుంది. "పిన్ టెయిల్స్, ఎర్రబుర్ర బాతులూ బాగా ఉన్నాయి. బాగా బేబీస్‌గా ఉన్నాయి.. అక్కడక్కడ జమ్ము కోళ్ళు కూడా ఉన్నాయి. ఆలస్యం చేస్తే బేబీస్‌గా ఉన్న బాతులు చెదిరిపోవచ్చు బయలుదేరండి.. ఊ.. క్విక్" అంటూ శామ్యూల్ పడవలో ఉన్న తుపాకీ పెట్టెలు తెరిచాడు. శామ్యూల్‌కి జోడుగుళ్ళ తుపాకీ, రఘునాథరావు ఐదు తూటాలు వరుసగా పేల్చడానికి వీలైన ఒక తుపాకీని తీసుకున్నారు. తూటాలు పెట్టెలు తెరచి కోటు జేబులో తూటాలు నింపుకున్నారు."

మేరి, ఆనందబాబులు కుక్కతోపాటుగా పడవ ఎక్కి పులిచెరువులో బాతుల వేటకోసం ఉత్తరానికి ప్రయాణిం చారు. మరో పడవలో శామ్యూల్ రఘునాథరావులు కూర్చొని బాతుల వేటకోసం పులిచెరువులో దక్షిణ దిక్కుకు ప్రయాణించారు. పులిచెరువు సుమారు రెండు మైళ్ళు పొడవుంటుంది. కుడివైపు ఆనుకుని సుదీర్ఘ పర్వతశ్రేణి ఎడమవైపు అక్కడక్కడ నల్లరాతి గుట్టలు, సరిగ్గా కొలచి గట్టు కట్టినట్లు చెరువు మధ్యన ఎడమవైపు గట్టు నుంచి నీటిలోపలికి కొంతవరకూ చొచ్చుకుపోయినా ఒక నల్లరాతి గుట్ట చూడటానికి అందంగా ఉంది. దూరం నుంచి చూస్తే చెరువు రెండు భాగాలుగా విడిపోయినట్లు కనిపిస్తుంది. ఆనందబాబు తెడ్డు వెయ్యటం ఆపినా పిల్లకెరటాల తాకిడికి మెల్లగా పడవ కదుల్తూనే ఉంది. అమ్మాయి క్రీగంటి చూపులకు సమ్మోహితుడైపోతూ ఆనంద పారవశ్యంతో చిన్న ఇంగ్లీషు ట్యూను ఈలవేస్తూ తిరిగి తెడ్డు హుషారుగా జోరుగా వెయ్యనారంభించారు.

"జంయ్"మని పరుగులు తీసింది పడవ నాచును చీల్చుకుంటూ. చెరువు అవతలి వైపు నుంచి తుపాకీ కాల్పులు వినవచ్చాయి. ఆ శబ్దానికి ఈదుతున్న పిట్టలు జంయ్, జంయ్‌మని లేచ్చిపోయాయియ. కొంగలు కొక్కోమని గోలచేస్తూ భయంతో ఎగిరిపోతున్నాయి. తీతువ పిట్టలు బెదిరిపోయి టిట్టిటిటివ్, టిట్టిటిటివ్‌మని అరచు కుంటూ వలయాకారంగా నీటిమీద తిరుగుతున్నాయి. నీటి ఒడ్డున కప్పలు అదిరిపోయి, తుప్, తుప్, తుప్ మని నీటిలోకి దూకుతూ దాక్కొంటున్నాయి. పాముల నారి (పెద్దసైజు కొంగ) కార్, కార్, కార్, క్క్, క్క్... మని అరుచుకుంటూ రాతిగుట్ట మీద కూర్చొని బిత్తరచూపులు చూస్తోంది. ఇక్కడ పడవ ప్రయాణించు విధానం సహజసిద్ధంగా వర్ణించడం జరిగింది. అదేవిధంగా ప్రమాదం సంభవించినప్పుడు పక్షులు ఏ విధంగా వాటి యొక్క బాధను, భయంను వ్యక్తం చేస్తాయో మనకు దీనిద్వారా తెలుస్తుంది.

మేరి నిల్చొని నీరెండకు చెయ్యి అడ్డం పెట్టుకుంటూ దూరాన వస్తున్న బాతుల మందని చూసి, ఊశ్ చాలా పెద్ద బేచ్ ఆనంద్. నీ తుపాకీతోనే కాల్చు.. టప, టప రాలిపోవాలి అని తుపాకీ భుజానికి ఆనించి గురిపెడ్తూ సిద్ధంగా ఉన్నాడు. రివ్వున బాతుల మంద వచ్చేసింది. సరిగ్గా అనుకున్న గురికి జోడుగుళ్ళ తుపాకీ పేల్చాడు. దబ్, దబ్‌మని కొన్ని బాతులు పడిపోయాయి. నాలుగైదు దెబ్బలు తిని టప, టపమని రెక్కలు కొట్టుకొంటూ ఎగరబోయి పడ్తూ లేస్తూ నీటి మీద చట, చట కొట్టుకొంటున్నాయి. మిగతా గుంపు కార్, కార్‌మని అరుచుకుంటూ చెల్లాచెదురుగా పారిపోతున్నాయి. ఈలోగా మెరుపులా మరో రెండు తూటాలు బిగించి ధన్, ధన్‌మనిపించాడు. మరో మూడు నాలుగు రాలి పోయాయి. పిట్టల అరుపులు దెబ్బలు తిన్న పిట్టల కీచుగోల తుపాకీపొగతో నిండిపోయిందా ప్రాంతమంతా, పడిపోయిన పిట్టల్ని మేరి లెక్కపెట్టింది. మొత్తంమీద అన్నింటిని ఏరి రెక్కలు కట్టి పడవలో పడేశాడు. తుపాకీ ద్వారా బాతుల వేట ఏ విధంగా ఉంటుందో దీని ద్వారా మనకు రచయిత కళ్ళకు కట్టినట్లు చూపించాడు. ఉం డుండి అవతిభాగంలో నుంచి తుపాకులు ధన్, ధన్ మంటున్నాయి. తుపాకులు పేలినప్పుడల్లా పిట్టల అరుపులతో నిండిపోతుంది పులిచెరువు. తిరిగి తూటాలు నింపుకుని ఇంకా మీదికి బయలుదేరారు పడవ నడుపు కుంటూ. తుపాకీ ధ్వనులకు పిట్టలు బాగా అదిరి పోయాయి. పారిపోయాయేమో ఎక్కడా కనిపించడం లేదు. అక్కడక్కడ ఒకటి రెండు తెల్లకొంగలు, నీటికాకులు మాత్రం ఉన్నాయి. పక్షులకు ప్రాణాపాయం జరిగినప్పుడు అవి వాటి ప్రాణం కాపాడుట కోసం ఏ విధంగా దూరంగా పోతాయో, రచయిత వేట ద్వార మూగజీవుల దుస్థితిని మనకు కళ్ళకు కట్టినట్లు చూపించటం జరిగింది. మేరి బైనాక్యులర్స్ తీసి చెరువంతా కలయచూసింది. ఎక్కడైనా పిట్టలు కనిపిస్తాయోమోనని, దూరంగా స్నాయిపులు (ఉల్లంకిలు) మంద ఎగురుతూ ఇటు వస్తుండటం కనిపించింది. ఆనంద్ స్నాయిపులు వేటకోసం వేచిచూసి స్నాయిపులు గుంపు మధ్యగా గురిచూసి ట్రిగ్గర్ నొక్క బోయాడు. అంతే క్షణంలోనే హఠాత్తుగా అంత గుంపున్నూ ఆ వేగంతోనే రయ్‌మని వెనక్కి తిరిగి అట్నుంచి ఇటు ఇట్నుంచటు గడబిడిగా ఎగిరిపోతూ కాల్చడానికి వీలు కాకుండా పారిపోయాయి. అన్నిసార్లు వేట విజయం అవుతుందనుకోలేము కొన్నిసార్లు విఫలం తప్పదనడానికి ఈ సంఘటనే నిదర్శనం కదా!

గూడబాతుల జంటను వేటాడేటప్పుడు ఆ జంటలో ఒకటి చనిపోతుంది. మిగిలిన బాతు తన చెలి పడి పోయిన స్థలం మీద తిరుగుతుంది. చెవులు గింగురమనే ఆ అరుపులు హృదయ విదారకంగా ఉన్నాయి. ఛ! పాపం ఇందొకటి గూడబాతుల జంటలో ఒకటి చనిపోయినదాని గురించి విలపిస్తూ పిలుస్తోంది. ఆ మూగజీవి ఆర్తనాదం ఎవరు వింటారు? ఇంకా వస్తుందేమోననే ఆశతో అంతా కలయజూస్తూ పిలుస్తుంది అంది మేరి విచారంగా, అవును మేరి నాకు ఆ అరుపులు వింటుంటే బాధగా ఉంది అన్నాడు ఆనందబాబు. దీన్ని కూడా కాల్చేస్తాను ఏ గొడవా ఉండదు అంటూ ప్రక్కనున్న తుపాకి తీసి గురిచూసి ట్రిగ్గర్ నొక్కాడు కూల్చెయ్యడానికి "క్లిక్" మంది పేలకుండా విధి అనుకూలంగా లేదు. జమీందారులు వారు విలాసం కోసం వేటాడుతారు. మూగజీవుల ప్రాణాలను వారు లెక్కచేయకపోవటం మనం గమనించవచ్చు. తర్వాత మేరి తన 22 రైఫిలు తీసుకుని అక్కడక్కడా పిట్టల్ని ఒక్కక్కటిగా పేల్చుతుంది. లెక్కపెట్టి కొట్టినట్లు ఒక్కొక్క దెబ్బకి ఒక్కొక్కటి చొప్పున రాలి పోతున్నాయి. ఈ చిన్నసైజు రైఫిలు శబ్ధం అతి స్వల్పంగా ఉంటుంది. పక్కనున్న పిట్టపడిపోయినా రెండవదానికి అదెందుకు పడిపోయిందో తెలియదు. తర్వాత మేరి, ఆనందబాబులు కేరింతలు కొడుతూ, నవ్వుకుంటూ విరగబడుతూ అలా చెరువు ఈవలి భాగమంతా మూడు నాలుగు సార్లు తిరిగారు. చివరగా ఇంటికి వచ్చే సమయంలో సాయంకాలంలో నత్తగొట్లలను ఆనంద

బాబు వేటాడుతాడు. పడిపోయిన రెండు పిట్టలను తెచ్చి గట్టుమీద వేస్తాడు. మరో మూడు పిట్టలను తెస్తూ ఆనందబాబు చెరుబు దగ్గరలో ఉన్న ఊబిలో కూరుకు పోతుంటాడు. దానిని గమనించిన మేరి, ఆనందబాబు రక్షించుటకోసం ఆ కొండపక్కఏ వేటాడుతున్న తన తండ్రి రఘునాథరావును డాడీ! డాడీ! అని పిలుస్తుందికాని అది అరణ్య రోధన ఎవరు ఆలకిస్తారు. మేరి ఆనందబాబుకి ధైర్యం చెప్తుంది. కాని ఆనందబాబు ఊబిలోకి పూర్తిగా కూరుకుపోయి మరణిస్తాడు. ఈ దృశ్యాన్ని చూసి మేరి నిశ్చేష్టితురాలై శిలాప్రతిమలా వుండిపోయింది. తన ఎదుట తనతో తన మనస్సుతో అంతవరకు ఆడుకున్న ఆనంద్ మాయమైపోయాడు. సరదాకోసం అని వేటకు వెళ్ళిన రఘునాథరావు గారి మేనల్లుడు ఆనందబాబు ప్రాణాలు కోల్పోయాడు. దీనిని బట్టి వేటకు వెళ్ళివచ్చేదాక తమ ప్రాణాలకు కూడా నమ్మకం ఉండదని తెలుస్తుంది. జమీందారు కుమార్తె మేరి తను ఇష్టపడిన ఆనందబాబు ఇక లేకపోవటం ఆమె జీవితం శోకసముద్రంలో మునిగి పోయింది. గూడబాతుల జంటలోని ఒక పక్షి ఏ విధంగా తన చెలిని కోల్పోయిందో అదేవిధంగా మేరి కూడా తన ప్రియుడిని కోల్పోయింది. విధి ఎప్పుడు ఏ విధంగా పరీక్షిస్తుందో ఎవరికీ తెలియదు కదా! జమీందారులు తమ హూందాకోసం వినోదం కోసం చేసిన వేట చివరికి తమ ప్రాణాలకే ముప్పు తెచ్చిపెట్టింది. ఎంతో సంతోషంగా జీవించవలసిన మేరి, ఆనందబాబుల జీవితం, వేటతోనే మేరి జీవితం దుఃఖంలోకి కూరుకుపోయింది. చిన్ననాటి నుంచి మంచి మిత్రులుగా ఉన్న మేరి, ఆనందబాబులు. ఆనందబాబు మరణంతో మేరికి, తోడులేకపోవటంతో ఒంటరి అయిపోయింది. మేరికి ఇవి మరుపురాని దృశ్యాలుగానే మిగిలిపోయాయి. వినోదం కోసం చేసిన వేట చివరికి విషాదంగా మారిపోయింది. ఈ విధంగా రచయిత "పులి చెరువులో పిట్టవేట!" కథానిక ద్వారా జమీందారుల కుటుంబ పరిస్థితులు వారి యొక్క వేట వినోదం వేటవర్ణలో భాగంగా వివిధ రకాల పక్షుల అరుపులకు తుపాకీ శబ్దాలకు ధ్వన్యానుకరణ పదాల ద్వారా తెలియజేసి పాఠకులు ఆకట్టుకునే విధంగా చిత్రీకరించారు. ప్రకృతి వర్ణనలను మనోహరం వర్ణించడం జరిగింది.

**ఆధార గ్రంథాలు :**

1. మంచి ముత్యాలు - అల్లం శేషగిరిరావు.
2. తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటి) - జి. నాగయ్య.
3. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ప్రా॥. వెలమల సిమ్మన్న.
4. ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు - ఆచార్య సి. నారాయణరెడ్డి.

❖❖❖

# కందుకూరి వారి "జీసస్ చరిత్రము" - ఒక పరిశీలన

**- మురపట్ల రాజు,** పరిశోధక విద్యార్థి, మద్రాసు క్రైస్తవ కళాశాల, తాంబరం, చైన్నై.

19వ శతాబ్దం చివరి భాగంలో, 20వ శతాబ్దం ప్రారంభంలో తెలుగు సాహిత్య ప్రక్రియ అంతంత మాత్రంగానే ఉందని చెప్పవచ్చు. ప్రాశ్చాత్యుల రావక వలన భారతీయ భాషలలో ముఖ్యంగా తెలుగు భాషలో అనేక మార్పులు సంభవించాయి. ప్రాశ్చాత్య ఆంగ్ల సాహిత్యములోని అనేక ప్రక్రియలు మన కవులను, రచయితలను ఆకర్షింపజేసాయి. కవులు వివిధ రకాల ప్రక్రియలను తీసుకొని సొంత రచనలు రాస్తూ వచ్చారు. కానీ ఇంచుమించుగా అన్ని సాహిత్య ప్రక్రియలను తెలుగులోనికి ప్రతిభావంతముగా తెచ్చిన రచయిత నాటికి లేకుండుటచే, అట్టి ప్రతిభావంతులైన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారు (1848-1919) రంగమున అడుగు పెట్టినంతనే, మన సాహిత్యము పరిణామ దశనుండి ఒక్కసారి, వికాస దశకు వచ్చెను.

తెలుగు సాహిత్య కృషికి తోడ్పడిన వారిలో కందుకూరి వీరేశలింగం పంతులు గారు ముఖ్యులు. వీరు రచనలు చేస్తూ భావి తరాలకు బాటలు వేశారు. అదే విధంగా సంఘ సంస్కరణ కార్యక్రమాలు చేపట్టి సంఘ సంస్కర్తగా, యుగ పురుషుడిగా తెలుగు ప్రజానికంచే కీర్తించబడిన వ్యక్తి వీరేశలింగం పంతులు గారు. వీరి తెలుగు సాహిత్య సేవ ఘననీయమైనది. ఈయన వందకు పైగా గ్రంథాలను రచించి తెలుగు సాహిత్య చరిత్రలో తన పేరుతో యుగాన్ని సృష్టించాడు. యుగకర్తగా పేరు పొందిన పంతులు గారు గద్య తిక్కన అనే బిరుదు పొందారు. 1878లో రాజశేఖర చరిత్ర అను నవలా ప్రక్రియను మార్గదర్శకత్వంగా రాస్తూ వాటిని భాగములుగా తాను స్థాపించిన వివేకవర్ధిని అనే పత్రిక యందు ప్రచారము చేశాడు. దీనితో నవలా సాహిత్యానికి కొత్త పుంతలు వేసిన ఘనత కందుకూరికి దక్కుతుంది. తెలుగు సాహిత్యంలో తొలి తెలుగు నవలగా రాజశేఖర చరిత్ర పేరు ప్రతిష్టలు పొందింది. ఇవే కాకుండా వ్యవహార ధర్మబోధిని, చమత్కార రత్నావళి, అభిజ్ఞాన శాకుంతలం, సత్యహరి చంద్ర, మాళవికాగ్నిమిత్రం, కళ్యాణ కల్పవల్లి - ప్రహ్లాద నాటకం వంటి నాటకాలు వ్రాసారు. సత్యరాజా పూర్వ దేశ యాత్రకు 1883 నందు సత్యవతీ చరిత్రమును 1884లో చంద్రమతి చరిత్రము అను నవలలు వ్రాసారు.

"నీతి కథా మంజరి" అనే పేరుతో 158 చిన్న కథలను సంకలనంగా తీసుకొచ్చారు. ఆంధ్ర కవుల చరిత్రము, స్వీయ చరిత్ర, దేశ చరిత్ర వంటివి వ్రాశారు. వివేక వర్ధిని, సతీహిత బోధిని, సత్య సంవర్ధిని, చింతామణి వంటి పత్రికలు స్థాపించి సాహిత్య వ్యాసాలు, సంఘ సంస్కరణలో భాగంగా సమాజంలో ఉన్న కుళ్ళును తన కలంతో కడిగి పారేశాడు. వాటికి పైన తెల్పిన పత్రికలను వాడుకున్నారు. పంతులు గారు మహాపురుషులు జీవిత చరిత్రలలో భాగంగా "జీసస్ చరిత్రము" అనే రచనను వ్రాశాడు. ప్రాశ్చాత్య ఖండమున ప్రబలముగనున్న క్రైస్తవ మత స్థాపకుడు యేసుక్రీస్తు చరిత్రను విపులముగా వ్రాసిరి. అంతేకాక ఉత్తమ స్త్రీల చరిత్రలలో క్రైస్తవ మత సిద్ధాంతములను చక్కగా గ్రహించి సాంఘిక, రాజకీయ సేవలో చర్చి, ప్రాశ్చాత్య సతీమణుల చరిత్రలను పంతులు గారు రచించారని నిడదవోలు వెంకట్రావు గారు "కందుకూరి వీరేశలింగ కవి కృతగ్రంధములు" తొమ్మిదవ సంపుటము నందు గల శీర్షికలో వివరించారు. ఇది సరస్వతి ఏవర్ ప్రెస్ రాజమహేంద్రవరం నందు శ్రీ అద్దెపల్లి నాగేశ్వరరావు గారిచే 1951 సం॥రంలో ముద్రించ బడింది.

కందుకూరి వారు రచించిన మహాపురుషుల యొక్క జీవిత చరిత్రలలో "జీసస్ చరిత్రము" చెప్పుకోదగ్గది. పంతులు గారి పై ఇంగ్లీష్ భాషా ప్రభావం ఉందని చెప్పవచ్చు. కానీ జీసస్ చరిత్రము అనువాద రచనకాదు.

ఆంగ్ల గ్రంథములను అనేకమైన వాటిని తెనిగించి పూర్తి పరిశోధన చేసి "జీసస్ చరిత్రము"ను రచించారు. "జీసస్ చరిత్రము" పంతులు గారి స్వతంత్ర రచనయేయైనను, ఆంగ్ల గ్రంథముల ప్రభావమున్నదని ఆయా గ్రంథశైలి వలన తెలియును. పంతులు గారు జీసస్ చరిత్రము ను 1894వ సంవత్సరంలో హిందూజన సంస్కారిని యందు నాలుగు ప్రకరణాలుగా వెలువడింది. తరువాత కొద్దికాలానికి ఆగిపోయింది. 1894 వ సం॥రం నందు 6 ప్రకరణల వరకు వ్రాసియున్నాయని, 1913వ సంవత్సరము వరకు జీసస్ చరిత్ర ముగించబడలేదని 1913 ఏప్రియల్ నెలలో చల్లదనమునకై బెంగుళూరు పోయి విశ్రాంతి ననుభవించుచుండగా, ఎడమ రెండు ప్రకరణములను పూర్తిచేసి, జీసస్ చరిత్రమును ముగించి నాయనియు, తమ స్వీయ చరిత్రమునందు వ్రాసి యున్నారు. పంతులు గారు 1913 నందు ఈ రచన చేసి మొట్టమొదటి పుస్తకంగా తీసుకొచ్చినప్పుడు ఈ రచనలో చిత్రాలు కూడా కొన్ని చేర్చారు.

1899లో కందుకూరి వారి రచనలన్నీటిని కలిపి 10 సంపుటాలుగా తీసుకొచ్చారు. "జీసస్ చరిత్రము" అనే రచనను 8వ సంపుటి నందు చేర్చియున్నారు. అదే విధంగా హితకారిణి సమాజము, రాజమహేంద్రవరము వారు 1951 సం॥రం నందు కందుకూరి సాహిత్యాన్ని సంపుటములుగా ముద్రించారు. జీసస్ చరిత్రను 9వ సంపుటం నందు చేర్చారు. కందుకూరి వీరేశలింగం పంతులు గారు జీసస్ చరిత్రము రచనను ఎనిమిది ప్రకరణములుగా రచించారు. మొదటి ప్రకరణంలో ఏసుక్రీస్తు యొక్క జననము, బాల్య దశను గూర్చి తెలియజేసారు. రెండవ ప్రకరణలో ఆనాటి దేశ స్థితి గతులను గురించి మూడవ ప్రకరణములో ఏసుక్రీస్తు యొక్క బోధనారంభ దశను గూర్చి తెలిపారు. నాల్గవ ప్రకరణములో ఏసుక్రీస్తు యొక్క స్వస్థలము వలన ధర్మ ప్రచారము చేయుట గూర్చి తెలిపారు. ఐదవ ప్రకరణములో ఏసు పాపుల యెడల చూపిన ఆదరణ గురించి వివరించారు. ఆరవ ప్రకరణములో శిష్యుల గురించి కొండమీద చేసిన ప్రసంగమును గూర్చి తెలియ జేసారు. ఏడవ ప్రకరణములో జాను యొక్క సందేశము, జెరూసలేమాయాత్ర సంబంధించిన విషయాలను వివరించారు. చివరిగా ఎనిమిద ప్రకరణములో ఏసు యొక్క విచారణ, మరణములను గురించి తెలియ జేసారు.

మొదటి ప్రకరణలో యెస్సయ్య కుమారుడైన యేసు క్రీస్తు యొక్క జననము, బాల్య దశను గురించి తెలియ జేసారు. దీనిలో జీసస్ యొక్క జీవనము ఎప్పుడు జరిగిందో సరిగా లెక్కించలేదని, జనన దినమిది అని నిర్భయముగా తెలియదు. ఆసియా ఖండము యొక్క పశ్చిమ భాగమున ఉన్న పాలస్తీన దేశములో గల ఉత్తరం వైపు ఉన్న గెలిలియో మండలంలోని నజరేతను గ్రామము కలదు. ఆ గ్రామం నందు సుమారు మూడు నుండి నాలుగు వేల జనాభా వున్నారని తెలియజేసారు. చుట్టూ కొండలు, పర్వతాలు మధ్య కట్టుబడి చూడటానికి అత్యంత సుందరంగా కనబడుతుంది. ఈ గ్రామము నందు జోసఫ్ అను పేరు గల వడ్రంగి, మేరి అనే చక్కని చిన్న భార్యతో కాపురముండెను. ఆ పూర్వం ప్రజలు ధనికులుగా కానీ, నిరుపేదలుగా గానీ లేరు. అందరూ చేతి వృత్తులు చేస్తూ జీవితం సాగించేవారు. అలాగే జోసఫ్ మేరి దంపతులు కష్టించి పనిచేసేవారు. దావీదు సంతతీగా పిలువబడిన జోసఫ్ బెత్లెహేమ్ పట్టణానికి తన భార్యతో వెళ్ళెను. ఆ సమయంలో రాజు ఆజ్ఞ ప్రకారం జనాభా లెక్కలు వేస్తున్న సమయంలో జోసఫ్ భార్యయైన మేరిని (మరియను) తీసుకొని జెరూషలేము నుండి బెత్లేహేమునకు వెళ్ళినప్పుడు వారికి నివాసం ఉండుటకు చోటు లేక పశువుల పాకలో తల దాచుకొనిరి. మరియ రాత్రి సమయంలో గడ్డివాములో ఒక పురుష శిశువుని ప్రసవించెను. అలా పుట్టిన ఆ శిశువే క్రైస్తవ మత స్థాపకుడైన జీసస్ అని కందుకూరి వారు తన గ్రంథములో పేర్కొన్నారు. పేద ఇంట పుట్టిన కుమారినికి "జీసస్"

అని పేరు పెట్టారు. అ పేరుకు రక్షకుడని అర్ధముగా చెప్పబడింది. చిన్ననాటి నుండి ఎంతో భక్తి శ్రద్ధలు కలిగి తన తండ్రి యొద్ద వడ్రంగి పని నేర్చుకొని, కొంతకాలం ఆ వృత్తి చేస్తూ ఉన్నాడు.

ఆ కాలమందు జీసస్ వీధిబడియందు చదువుకొనెను. ఈ కాలము వలె కాక ఆ కాలమందు వ్రాయుటకు పుస్తకములు గానీ, కలములు గానీ ఏమి లేవు. చెట్ల పొరలపై ఆకులపై, రాళ్ళ పై వ్రాసిన వ్రాతలు మాత్రమే ఆ కాలంలో ఉన్నవి. అవి హిబ్రూ లిపిలో ఉండేవి. వీటిలో మత గ్రంధాలు శాస్త్ర గ్రంధాలు ఉన్నవి. వాటిలో ఉన్న వాటిని చక్కగా గ్రహించి మనస్సులో దాచుకొనెను. ఇలా ఆనాటి పరిస్థితులను గురించి కందుకూరి వారు మొదటి ప్రకరణలో వివరించారు. రెండవ ప్రకరణము నందు నాటికల సాంఘిక పరిస్థితులు గురించి స్వదేశ రాజులు పాలనలో ఉన్న పాలస్తీన గురించి తెలియ జేసెను. రోమా చక్రవర్తిగా జూలియట్ సీజర్ అనే అతడు దేశ రాజుగా ఎన్నుకోబడ్డాడు. ఇలా అనేక విషయములను తెలియజేసారు. పూర్వం ప్రవక్తలు చెప్పిన ప్రవచనములను బట్టి అన్య దేశీయులు వారి దేశమునకు వచ్చి నాక్రమించు కొని ధనాపేక్ష గలవారై ప్రజలను నానా విధములుగా బాధపెడుతూ వచ్చారు. ఆ బాధల నుండి తమను విడిపించుటకు ప్రజలు రక్షకుని నిమిత్తము ఎదురు చూస్తూ ఉండటం కొత్త ఏమికాదు. వారి మత గ్రంధాలలో చెప్పబడిన విధంగా ఆకాలమందు యూదులులందరు రోమన్ ప్రజలను ప్రారాద్రోలి తమ దేశమును తమ సొంతం చేసుకొనుటకు తమ గ్రంధాలలో చెప్పబడిన ప్రకారం ఆ దేవుడు మెస్సయ్యను పంపుతాడనే విశ్వాసం కలిగియుండిరి. మెస్సయా అను పదమునకు "అభిషిక్తుడని" అర్థము. రోమన్ చక్రవర్తుల ద్వారా ఎదుర్కొంటున్న ప్రతి శ్రమ నుండి క్రీస్తు యేసు రక్షిస్తాడని ప్రజలు విశ్వాసం పెంచుకున్నారని కందుకూరి వారు తెలియజేసారు.

దేశం ఆయా స్థితుల్లో ఉన్నప్పుడు దేవునిచే పంపబడిన మెస్సయ్యా తానే అని బయలుదేరెను. అప్పుడు ప్రజలు వందలకొలది ఆయన చుట్టూ చేరిరి. ఆ కాలంలో క్రీస్తు ఎలా ప్రవర్తించెనో, క్రీస్తు మనస్సు ఎలా ఉండేదో మొదలైన విషయాలను గురించి ఈ గ్రంధమందు తెలియజేసారు. భర్తయైన జోసఫ్ మరణాంతరం మేరి తన బిడ్డను తీసుకొని కేనా పట్టణమునకు వెళ్లి అక్కడ నివసించినట్లు ఈ కేనా పట్టణము ఒకవేళ మేరి పుట్టినిల్లు అయ్యి ఉండవచ్చునని కందుకూరి వారు ఊహించిరి. జీసష్ తన యౌవ్వన దశలో ఉన్నప్పుడు కొద్దికాలం కేనా పట్టణములో నివసించి మొట్టమొదటిగా జనులకు ధర్మ ప్రసంగము చేసెను. పరలోకములో ఉన్న తండ్రిని గూర్చి దేవుడు మనపై చూపిస్తున్న ప్రేమను గూర్చి బోధిస్తూ వచ్చాడు. ఈ బోధలను విన్న మతాచార్యులు జీసస్‌ను ద్వేషిస్తూ దూషించారు. తాము కన్నులు చూసి ప్రార్థన చేయుచున్నప్పుడు తనకి ప్రజలు చూస్తున్నారా లేదా అని కనిపెట్టుట, తాను దానం చేస్తున్న వాటిని నలుగురికి కనబడే విధంగా చెయ్యడం తప్పని బోధలలో తెలియ జేసారు. తండ్రికి కుమారునికి మధ్య వ్యక్తి అవసరం లేదని, మనస్సును శుద్ధిగా లేనప్పుడు బాప్తిస్మ స్నానములు మనుష్యుని పవిత్రునిగా చేయ్యవని అంటూ కనబడిన వారికందరికి నిర్భయముగా సువార్త బోధించెను.

నీవు ప్రార్థించునప్పుడు నీ గదిలోనికి పోయి తలుపులు వేసుకొని తండ్రియైన దేవుని ప్రార్థింపుము. రహస్యముగా దానిని చూపేదా రండి నీకు బహిరంగంముగా జవాబు ఇస్తాడు. నీకు ఏది అవసరమో నీ తండ్రి నీకంటె ముండే ఎరిగియున్నాడని బోధించెను. ఇలా జోసఫ్ యొక్క బోధనాంశములను మూడవ అధ్యాయంలో కందుకూరి వారు తెలియజేసారు.

నాల్గవ అధ్యాయంలో జీసస్ జాన్ అనే వ్యక్తి వలన బాప్తిస్మము పొందు సం॥రానికి జీసస్ వయస్సు ముప్పది సం॥రాలు జాన్ మరల తన ప్రియమైన శిష్యులలో ఇతడే యెస్సయ్య చెప్పి ఉండవచ్చునని కందుకూరి వారు తమ గ్రంధమందు తెలియజేసారు. తరువాత జీసస్ జాన్

శిష్యులలో కొందరు ఇతడే యెస్సయ్యయని వెంబడించి, ఆయనతో నడిచిపోయెను. ఈ శిష్యులు జీసస్ గొప్పవాడని నమ్మెను. గాలిలీ దేశమునకు ప్రయాణము చేయు చుండగా రాజభటుల చేత జాను పట్టబడి చెరసాలలో వేసెనన్న వార్త జీసస్ చెవిన పడెను. జాను చేసిన తప్పు ఏమిలేదు. తాను సువార్త ప్రకటించుట ద్వారా ప్రజలను మార్చుటకు ప్రేరేపించుట చేస్తున్నాడన్న భయంతో హేరోదు ఆంటిపస్ సేవలను బంపి జాన్ ను పట్టి చెరసాలలో వేసెను. జీసస్ తనకు అనేక కష్టాలు వస్తాయని మనస్సులో ఊహించెను. జీసస్ తనను తాను ఎక్కడా యెస్సయ్యానని చెప్పుకొనలేదు. ప్రజలు తమకు తామే యెస్సయ్యయని నమ్మాలని ఆయన కోరు కున్నాడు. జీసస్ తనను తెలియజేయవల్సివచ్చినప్పుడు “మనుష్య కుమారుడని” చెప్పినట్లు కవి గారు తెలియ జేసారు. ప్రజలు అప్పుడప్పుడు జీసస్‌ను నీవే యెస్సయా అని అడుగుతూ వచ్చెను. పాత నిబంధనల గ్రంధము ననుసరించి యెస్సయా డేవిడ్ సంతతి వాడైనందున యెస్సయా అనే మాటకు బదులుగా ‘‘దావీదు కుమారుడా’’ అంటూ పిలిచిరి. భక్తి, శ్రద్ధ కలిగిన శిష్యు లను కొందరిని చేర్చుకొని వారు తన బోధలు విని నేర్చుకొనెను. ఒకరోజు తైబీరియస్ నది తీరమున బెస్తవాండ్రు అనేబడే జాలరులు చేపలు పట్టుచుండగా వారిని పిలిచి “మీరు నా వెంట రండి, నేను మిమ్మల్ని మనుష్యులను పట్టె జాలరులుగా చేస్తానని చెప్పిన వెంటనే” మారు ఆలోచించకుండా తమ వలలను విచిడి జీసస్‌ను వెంబడించెను. ఈ అధ్యాయం నందు గొప్ప బోధలు, అద్భుతకార్యాలను కందుకూరి వారు పెర్కొ న్నారు. అంతేగాక రోగులను స్వస్థపరుచుట కూడా చూడవచ్చు.

ఐదవ ప్రకరణములో యేసు తాను ప్రవచించిన బోధలను, పాపుల యెడల ఆయన చూపిన ధయా మయుడిగా పేర్కొన్నాడు. సుంకరిగా ఉన్న మాథ్యూ సుంకము పోగుచేస్తు ఉన్న సమయంలో యేసు వీధిలో నడుచుచూ ఉండుట చూసెను. మాథ్యూ ఇది వరకే జీసస్ యొక్క బోధలు వినినందున, తన భక్తిని కనిపెట్టిన జీసస్ మాథ్యూని తన శిష్యులతో ఒక్కరిగా ఉండ వలెనని తన వెంట పిలిచెను. వెంటనే మాథ్యూ తన పనిని విడిచి జీసస్ వెంట నడిచెను. సంతోషముతో మాథ్యూ తన బంధువులతో ఈ బోధలు వినిపించాలని జీసస్ ను భోజనముకు ఆహ్వానించగా జీసస్ తన ఇంటికి వెళతాడు. ఈ విషయం ఊరంతా తెలుస్తుంది. జీసస్ సుంకరులతో కలిసి భోజనము చేయుచున్నాడని రబ్బీయనే పండితుడు పారసీకులకు తెలియజేసెను. అది చూసిన పరిసయ్యులు “మీ బోధకుడు సుంకరు లతోనూ, పాపులతోనూ కలిసి ఎందుకు భోజనము చేయుచున్నాడని ఆయన శిష్యులను అడిగిరి. జీసస్ ఆ మాట విని బయటకు వచ్చి “రోగులకే గానీ, ఆరోగ్యము గలవారికి వైద్యులు అక్కరలేదని సమాధానమిచ్చెను. అదే విధంగా జీసస్ సముద్ర తీరమున కూర్చుని యుండగా గొప్ప జన సమూహం కూడుకొనగా వర్తమానము చెప్పెను. వినుడు శ్రమ జీవి విత్తనములు జల్లుచూ పోయినప్పుడు ఆ విత్తనములలో కొన్ని త్రోవ ప్రక్కన పడెను. పక్షులు వచ్చి వాటిని భక్షించెను. కొన్ని మన్నులేని రాతినేలపై పడెను. అక్కడ మున్ను లోతుగా లేనందున అవి మొలిచెనుగానీ, ఎండ తాకిడికి అప్పకాలములోనే ఎండి పోయెను, కొన్ని విత్తనములు ముండ్ల చెల్లలో పడెను. ముండ్ల చెట్లు కమ్ముకొని వానిని తలవిత్తుకపోవుట చేత అవి అణచివేసెను. కొన్ని మంచి నేలపై బడెను. అవి మాత్రమే విస్తరముగా పంట నిచ్చెను. జీసస్ ఉప దేశముల్లో మరికొన్ని వినుడి. ఏమి తినవలెనో, ఏమి త్రాగవలెనో అని మీ జీవనము నిమిత్తము గాని, ఏమి ధరించవలెనో అని మీ శరీరమును గూర్చి కానీ ఆలోచన చేయవద్దని ఆయన చెప్పెను. “ఆకాశ పక్షులను చూడుడి అవి విత్తవు, కోత కోయవు, ఆహారము నిల్వచేసుకోవు. అయినను మీ పరలోక తండ్రి వాటికి ఆహారము ప్రసాదించుచున్నాడు”. మీరు వాటికంటే శ్రేష్ఠమైన వారు కారా! అని చెప్పెను. ఈ విధంగా అనేక ఉపమానాలను

ఆసువుగా చెబుతూ వచ్చారు. ఈ గ్రంథమందు జీసస్ ఉపమానములు జాన్ యొుక్క సందేశం, జీసస్ యెరూషలేము యాత్ర, శిష్యులకు ప్రియ విందు, యేసుక్రీస్తు అనుభవించిన శ్రమలు, ఆయన చివరిగా పలికిన 7 మాటలు, జీసస్‌తో పాటుగా సిలువ వేయబడిన ఇద్దరు దొంగల వృత్తాంతం ఈ గ్రంథమందు చూడ వచ్చును. కందుకూరి వారు ఈ గ్రంథమునందు ఆ పరమ తండ్రిని ఈశ్వరునిగా సంభోదించాడు. పరలోక రాజ్యమును ఈశ్వరరాజ్యముగా పేర్కొన్నాడు. కందుకూరి వారు ఈ గ్రంథాన్ని ఆంగ్ల సాహిత్యం నుండి తెనిగించుట వలన ఎక్కువగా ఆంగ్ల పదాలు జీసస్ చరిత్ర నందు కనిపిస్తున్నాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. జీసస్ చరిత్రము - కందుకూరి వీరేశలింగం పంతులు
2. తెలుగు సాహిత్యముపై ఆంగ్ల భాషా ప్రభావము - డా. కొత్తపల్లి వీరభద్రరావు
3. వీరేశలింగం పంతులు రచనలు, సమగ్ర పరిశీలన - డా. అక్కిరాజు రమాపతిరావు

❖❖❖

# ముదిగంటి సుజాతారెడ్డి సాహిత్యం - రాజకీయ, సామాజిక దృక్పథం

**- బుర్క ప్రియాంక,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

ముదిగంటి సుజాతారెడ్డి విమర్శ, కథ, నవల, చరిత్ర వంటి అనేక రంగాల్లో బహుముఖ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించారు. "శ్రీనాథుని కవితా సౌందర్యం", గ్రంథం సుజాతారెడ్డి గారి సాహితీ వైదుష్యానికి ప్రతీక. ఈ గ్రంథం 'నెల్లూరి వారి కవిత్రయ సాహితీ పురస్కారాన్ని' పొందింది. వేమన సాహిత్యంలోని నాథ సంప్రదాయాన్ని ఆవిష్కరించిన నిశిత పరిశీలనాధ్యక్షురాలు. వీరి 'ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి' గ్రంథాన్ని తెలుగు అకాడమీ వారు ప్రచురించారు.

సమగ్రమైన తెలుగు సాహిత్య చరిత్రనూ, వివిధ సంప్రదాయాలనూ, ప్రక్రియలను వివేచించి, వివరించి వీరు రాసిన విశిష్ట గ్రంథం 'చారిత్రక, సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర'. అనేక నూతన అంశాలను ప్రతిపాదించిన ఈ గ్రంథానికి 'జీనియస్ సాహితీ పురస్కారం' లభించింది. ఈ పురస్కారం అందుకున్న తొలి మహిళ ఈమె. సాహిత్య చరిత్రలో ఆధునిక చైతన్యాన్ని ప్రస్ఫుటం చేశారని జీవియస్ గారు అభిప్రాయపడ్డారు. నవలా సాహిత్యాన్ని విశ్లేషిస్తూ రచించిన 'నవలాను శీలనం' పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం వారి "ఉత్తమ రచయిత్రి" పురస్కారాన్ని అందుకున్నారు. ప్రాంతీయ, అస్తిత్వవాదానికి సంబంధించిన సాహిత్య విమర్శగ్రంథం "ముద్దెర" ఆమె విస్తృత అధ్యయనానికి సునిశిత విమర్శనా దృష్టికి తార్కాణం. తన భర్త ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి గారితో కలిసి తెలుగులో "సంస్కృత సాహిత్య చరిత్ర"ను రచించారు.

వివిధ పత్రికల్లో ప్రచురితమైన సుజాతారెడ్డి గారి కథలు మూడు సంపుటాలుగా వచ్చాయి. తెలంగాణ మాండలికంలో వాస్తవ జీవిత చిత్రాలను కథల్లో చిత్రించడం వల్ల వీరి కథలకు అనేక పురస్కారాలు లభించాయి.

స్త్రీల సమస్యలను, వ్యథలను నిజ జీవితంలో ఎదురయ్యే యదార్ధ సంఘటనలను "విసుర్రాయి" కథా సంపుటిలో చిత్రించారు. ఈ కథా సంపుటికి చాసో, విశాల సాహితీ పురస్కారం లభించాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో నగర దౌర్జన్యాలకు, దుర్మార్గాలకు బలవుతున్న పల్లె ప్రజలు ఆవేదలను 'మింగుతున్న పట్నం' కథా సంపుటిలో ఆవిష్కరించారు. ఆధునిక యుగంలో అతి వేగంగా విజృంభిస్తున్న విషమయ వ్యాపార సంస్కృతిని "వ్యాపార మృగం" కథా సంపుటిలో చూపెట్టారు. ముస్లిం స్త్రీల జీవితాల్లోని వెతలను ఆర్ధ్రంగా చిత్రించిన కథ 'జహంగీర్ బీ' దీనికి రంగవల్లి స్మారక విశిష్ట కథానిక పురస్కారం వచ్చింది.

సామాజిక చైతన్యాన్ని అభిలషిస్తూ అనేక కథలను రచించిన వీరు మరుగున పడిన తొలి తరం తెలంగాణా కథలను సేకరించి రెండు సంపుటాలుగా ప్రచురించారు. తెలంగాణ కథల సేకరణలో వీరి కృషి ప్రశంసనీయమైనది. ఈ పుస్తకానికి తెలంగాణ కథా సాహిత్య స్వరూప, స్వభావాలపైన పీఠికను రాసి తన పరిశోధనాసక్తిని రుజువు చేశారు. తెలంగాణా కథా సాహిత్య విశిష్టతను లోకానికి చాటారు. సుజాతారెడ్డి స్త్రీ పురుషుల సామరస్యాన్ని కాంక్షిస్తూ "ఆకాశానికి విభజన రేఖల్లేవు" అనే నవల రాశారు. తెలంగాణ పోరాట ఉద్యమ చరిత్ర నేపథ్యంగా 'మలుపు తిరిగిన రథ చక్రాలు' నవల రచించారు. వెనుకబడిన వర్గాల వారి చైతన్యాన్ని కోరుతూ సంకెళ్ళు తెగాయి" నవల రాశారు. 'వ్యాపార సంస్కృతిలో స్త్రీ చైతన్యం', 'నైలునదీ నాగరికత' అనే యాత్రా చారిత్రక గ్రంథం వీరి వస్తు రచనా వైవిధ్యానికి నిదర్శనం. వివిధ సాహితీ ప్రక్రియల్లో తన శేముషీ వైభవాన్ని ప్రదర్శించి తెలంగాణాలోనే కాక, యావదాంధ్ర సాహిత్యంలోనే విశిష్టస్థానం పొందారు.

## 'వ్యాపార మృగం' కథల సంపుటి :

ప్రపంచీకరణ పరిణామాల ఫలితంగా వస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాలు మానవ జీవితాన్ని మరింత దుర్భరం చేస్తున్నాయి. గ్లోబలైజేషన్ మన ప్రపంచాల్నే ధ్వంసం చేస్తుంది. అసలు మనకంటూ ప్రత్యేక ప్రపంచం లేకుండా, ప్రత్యేక జీవితాల్లేకుండా, ప్రత్యేకమైన ఆలోచనలు లేకుండా చేస్తుంది. వస్తు సముదాయంతో సౌఖ్యాన్ని పొందడమే జీవితంగా ప్రచారం చేస్తుంది. మనకు తెలియకుండానే జీవిత నమూనాలు ఏర్పడు తున్నాయి. మన జీవితాల్లో ఉన్న విధ్వంసం, హింస, సంఘర్షణ, సంక్లిష్టతలకీ ప్రపంచీకరణకి విడదీయరాని సంబంధం ఉంది. ప్రపంచీకరణ, వ్యాపార ధోరణులు మానవ సంబంధాలను ఎలా విచ్ఛిన్నం చేస్తున్నాయో తెలిపే కథల సంపుటి 'వ్యాపార మృగం'.

వాణిజ్యమే ధ్యేయంగా మనుషుల్ని తరిమే వ్యాపార మృగం గురించిన హెచ్చరికతో పాఠకుల్ని అప్రమత్తం చేస్తారు రచయిత్రి. గత దశాబ్దకాలంగా ఆర్థిక, సామాజిక రంగాల్లో వస్తున్న మార్పుల ప్రభావం జన జీవితాల్ని ఏ విధంగా అతలాకుతలం చేస్తున్నాయో ఈ కథలు చెబుతాయి.

సాంకేతిక రంగంలో వచ్చిన సరికొత్త పరిణామాలు, ఉత్పత్తి ప్రక్రియలో పెను మార్పులకు దారితీస్తాయి. ఈ టెక్నాలజీతో ఉత్పత్తి ప్రక్రియను అనుసంధానం చేయడం వల్ల మానవ శ్రమకు ప్రాధాన్యం తగ్గింది. ఫలితంగా రెక్కల కష్టం మీద ఆధారపడిన వారి జీవితాల్ని ఈ యంత్ర సంస్కృతి ఎలా దెబ్బతీస్తుందో న్యూ ఆనంద్ 'హెూల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్' కథే ఉదాహరణ.

ఇలాంటి అంశాలు చెప్పే కథలు ఇంకా నిశ్శబ్ద విప్లవం, మారిన బంధాలు, వ్యాపార వియ్యం, వ్యాపార మృగం మొదలైనవి. ప్రపంచీకరణ నేపథ్యానికి తెలంగాణా జీవితాన్ని, సహజత్వాన్ని అనుసంధానించి వాస్తవికతను తెలియజేప్పే అంశాలు కన్పిస్తాయి. వీటిలో 'ముంజలు' కథ ఒకటి. డాలర్ల వేటలో విదేశాలకు వెళ్తున్న ఎంతో మంది మన దగ్గర లభించే చల్లనికుండ నీళ్ళు, పుచ్చ కాయలు, కొబ్బరి బోండాలు, చిన్నప్పుడు నాయనమ్మ తినిపించిన తాటి ముంజలు ఎన్ని డాలర్లు పోసినా దొరకవు. డాలర్లకు ముంజకాయలు రాలవని తెలిపే కథ ఇది. తెలంగాణ యాస సుజాతారెడ్డి కథలకు పుట్టినిల్లు. హత్య, డబుల్ మర్డర్, నిస్సహాయులు, మారిన బంధాలు మొదలగు కథలు ఈ కోవలోవే.

ఇవేకాకుండా ముస్లిం స్త్రీ వేదనా భరితమైన జీవిత వ్యథల్ని 'జహంగీరు బీ', 'షబానా దుఃఖం', 'మున్నీబాయి' కథల్లో చిత్రించారు. ఆత్మీయ అనుబంధాలు, మమతాను రాగాలు ఇక్కడే విలసిల్లుతాయా అనిపించే అపురూప దృశ్యాలు వ్యాపారీకరణ వలన గ్రామీణ జీవితంలో నెమ్మది నెమ్మదిగా నశిస్తున్నాయి.

## మింగుతున్న పట్నం :

మింగుతున్న పట్నం కథా సంపుటిలో 17 కథ లున్నాయి. రచయితలు కేవలం స్త్రీలకి సంబంధించిన ఇతివృత్తం మాత్రమే తీసుకుని రచనలు చేయడం మంచిది కాదని, సమాజంలో జరుగుతున్న సామాజిక, రాజకీయ పరిణామాలకు, మానవత్వ స్పందనలే తన రచనలకు ఇతివృత్తం అని తన మనసులో మాట చెప్పుకున్నారు సుజాతారెడ్డి గారు.

సుజాతారెడ్డి తెలంగాణ వాసి కావడం వలన వీరి కథలు ఎక్కువగా తెలంగాణ ప్రాంత వ్యసాయ సమస్యను నేపథ్యంగా తీసుకున్నవి. పట్నం వీరి జీవితాలను ఎలా దోచుకుంటుందో ఈ కథలు వివరిస్తాయి. మింగుతున్న పట్నం రకరకాల రూపాల్లో కనిపిస్తుంది. వర్షాభావం వల్ల పల్లెటూర్లోని రైతులు ఉన్నదంతా అమ్ముకుని పట్నం చేరితో వారి బ్రతుకును నగర శివార్లలో ఉన్న భూము లను, పల్లె భాషను, మావన విలువలను, స్త్రీల శ్రమను దోచుకోవడం ఇలా పలు విధాలుగా చిత్రించారు.

ఒకప్పుడు స్వయంపోషకాలుగా, ప్రేమ సంబంధాలతో ఉన్న ప్రశాంతమైన పాత గ్రామీణ వ్యవస్థ కూలిపోయి, దాని స్థానంలో అభివృద్ధితో కూడిన కొత్త వ్యవస్థ

రాకపోవడం వంటి అంశాలను చిత్రీకరించారు. ఈమె కథలు చాలావరకు సాదాసీదాగా ప్రారంభమవుతాయి. ఆ తరువాత జీవితం లోతులకు తవ్వుకుంటూపోతాయి. ముందుకు సాగుతున్న కొద్దీ తాను చెప్పదలచుకొన్న భావం చిక్కబడుతుంది. చెప్పదలచిన దాని కంటే ఎక్కువ లేకుండా, అనవసరమైన పాత్రలను కథలో ప్రవేశ పెట్టకుండా కథను పూర్తిగా తన ఆధీనంలో ఉంచు కుంటారు.

## విసుర్రాయి - కథల సంపుటి :

సుజాతారెడ్డి మానవ సంబంధాలపట్ల, ముఖ్యంగా స్త్రీ పురుషుల సంబంధాల పట్ల, రాజ్యం, రాజ్యహింస, సమాజంలోని ఆర్థిక అసమానతలను గూర్చి స్పష్టమైన అవగాహన కల్గివున్నారు. అన్ని కథల్లో స్త్రీ పాత్ర ప్రధానంగా ఉంటుంది. సుజాతారెడ్డి తనదైన రాజీకయ దృక్పథంతో కథా రచన చేశారు. స్త్రీలు తమ అస్తిత్వాన్ని తామే కాపాడుకుంటూ జీవితాలను పురోగమ దిశలో కొన సాగించుకోవాలి అని చెప్పడమే వారి రాజకీయ దృక్పథం.

'విసుర్రాయి' కథలోని స్త్రీ పాత్ర సక్కుబాయి. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఇంటి పనుల్లోనే నిమగ్నమవుతుంది. భర్త, పిల్లలు, అత్త వీరికి సకల సౌకర్యాలు సమకూర్చాకే ఇంత ముద్ద తిని పడుకుంటుంది.

భర్త ఎప్పుడు తన బాగోగులు చూసుకోడు. ప్రేమతో ఒక్కమాట కూడా మాట్లాడడు. ఆ ఇంట్లో సక్కుబాయి 'విసుర్రాయి' లాగా తిరుగుతూనే ఉంటుంది. స్త్రీ జీవితా లను విసుర్రాయితో పోల్చడం చక్కని ఉపమానం. విసుర్రాయి స్త్రీ శ్రమకు సంకేతం. సక్కుబాయి తనదైన సంతోషం గాని, స్వేచ్ఛగాని అనుభవించక భర్త, పిల్లలు, అత్త చుట్టూ పరిభ్రమించే విసుర్రాయి జీవితం అవుతుంది.

'రౌడీయిజం' కథలో ఏషియన్ గేమ్స్‌లో పాల్గొని బంగారు పతకాలు స్వంతం చేసుకోవాలని కలలుగన్న కవలలు హరిత, సరితలు. ఈ అక్కా చెల్లెళ్ల జీవితాలు రౌడీల బారిన పడి వారి పశుబలానికి బలవుతారు. దీనికితోడు పోలీస్ ఇన్స్‌పెక్టర్ "మీకేవరైనా బాయ్‌ఫ్రెండ్ ఉన్నారా?" వీరసలు రాత్రివేళ చీకట్లో ఎందుకు వెళ్తున్నారు", "మగవాళ్ళను ప్రొవకేట్ చేసేవిధంగా డ్రెస్ చేసుకున్నారా వంటి ప్రశ్నలు హరితను ఆమె తల్లి దండ్రులను ఇంకా బాధిస్తాయి. ఇది మన వ్యవస్థలోని పురుషుల దృష్టికోణాన్ని తెలుపుతుంది.

'నేరమేమిటి' కథలో సుధ ధైర్యం, ఆత్మవిశ్వాసం గల అమ్మాయి. స్కూటర్ నేర్చుకుని, కాలేజికి స్కూటర్‌పైనే వెళ్ళి వస్తుంటుంది. అమ్మాయి స్కూటర్ నడపడమేమిటి అనే అహంకారంతో బస్సు డ్రైవర్ స్కూటర్‌ను ఢీకొట్టి ఆమె చావుకు కారణమవుతాడు. ఈ కథలో సుధ పురుషాహంకారానికి, పురుషాధిపత్య భావజాలానికి బలవుతుంది.

"స్వేచ్ఛ" కథలో కన్నకొడుకే తన స్వేచ్ఛను అడు గడుగు ఆటంకంగా నిలుస్తాడు. సరోజ భర్త వేణు, శేఖర్‌కు రెండేళ్ళ వయస్సున్నప్పుడే చనిపోతాడు. శేఖర్ బాధ్యతలన్నీ సరోజ మోస్తూ గొప్పవాన్ని చేస్తుంది. భర్త చనిపోయినప్పుడు ఉద్యోగం నుండి రిటైర్ అయ్యాక ఆమె జీవితంలో శూన్యం ఆవహిస్తుంది. ఇలాంటి సందర్భంలో కనీసం, తన స్నేహితులతో కలిసి హాయిగా నవ్వుకొనే సందర్భాలకు కూడా తన కొడుకు అడ్డంకి అవుతుంటాడు. పురుషుడు (కొడుకైనా) ప్రసాదించేదే స్వేచ్ఛ అనే ధోరణిలో కొడుకు ప్రవర్తిస్తుంటాడు.

ఇలాంటి పరిస్థితుల్లో తన స్వేచ్ఛను వెదుక్కుంటూ బంధాలను పక్కన పెట్టి, వృద్ధాశ్రమంలో చేరి తన జీవితా నికి స్వేచ్ఛను ప్రకటించుకుంటుంది. స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎవరో ప్రసాదించేవి కావు. ఎవరికి వారే స్వేచ్ఛను సాధించుకోవాలని సరోజ పాత్ర ద్వారా చెప్తారు రచయిత్రి.

భిన్న సంస్కృతుల మధ్య వున్న అంతరాలలో బందీ అయిన ఒక తల్లి కథ 'బందీ'. అన్నపూర్ణకు ఒక్కతే కూతురు. ఈమెకు పురుడు పోయాలని అమెరికా

వెళ్తుంది. కాని మాతృదేశ సంప్రదాయాలు, సంస్కృతిని మరిచి, అమెరికా పాశ్చాత్య సంస్కృతికే అలవాటు పడ్డ కూతురు ప్రవర్తనకు చాలా మానసిక వేదన చెందుతుంది. అక్కడ ఆమె అనుభవించే ఒంటరితనంతో బందీ అవుతుంది. ఇక్కడ పాప స్కూల్‌కు వెళ్ళే వరకు తల్లి అవసరం ఉంది. కాబట్టి తల్లిని 2, 3 సంవత్సరాల వరకు ఇండియాకి వెళ్ళవద్దంటుంది కూతురు. అది వారి అవసరం దానికి 'బందీ' అవుతుంది.

'కబ్జా' కథలో రాజకీయ పలుకుబడి, ఆస్థి, హెూదా పెంచుకోవడం కోసం తన భార్యనే ఫణంగా పెట్టిన భర్త దుర్మార్గమే ఈ కథ. ప్రత్యర్థిని దెబ్బతీయడానికి తన భార్యను రేప్ చేశాడంటూ దొంగ కేసుపెట్టి గెలుస్తాడు భర్త.

ఈ మొత్తం వ్యవహారంలో మానసికంగా కృంగిపోయిన భార్య, భర్త నీచత్వాన్ని భరించలేక అతని ముఖంపై తుపుక్కున ఉమ్మేసి వెళ్ళిపోతుంది. ఈ విధంగా తన తిరుగుబాటును ఛీత్కారంతో ప్రకటిస్తుంది. మరొక కథ 'ధర్మపత్ని'లో మహిళా రిజర్వేషన్ ద్వారా సర్పంచ్ అవుతుంది భార్య. తన భార్య అధికారాలను తన గుప్పిట్లోనే పెట్టుకోవాలనుకుంటాడు భర్త అది గ్రహించిన భార్య 'స్త్రీ' ఎన్నాళ్ళయినా ఇంతేనా ఇలా జరగవద్దని దృఢనిశ్చయంతో పంచాయితీ ఆఫీసుకు బయలు దేరుతుంది.

'బొమ్మలో చైతన్యం' కథలో తన భర్త మరో స్త్రీతో ఉ డడం భార్య కళ్ళారా చూస్తుంది. వెంటనే విడాకులు కోరటంతో ఇంతకు ముందు ఆమెలో లేని చైతన్యాన్ని తెచ్చుకుంటుంది.

'పలాయనం' కథలో భర్త కుటుంబాన్ని పట్టించుకోకుండా తాగుబోతుగా మారతాడు. భార్యను కొడతాడు. దాచుకున్న సొమ్ము దొంగలిస్తాడు. చివరకు కుటుంబ బాధ్యతల నుండి తప్పుకుని సన్యాసులలో కలుస్తాడు. స్త్రీ ఒక్కతే కుటుంబ భారాన్ని మోయడం, పిల్లలకు రక్షణ కల్పించడం మొదలైన స్త్రీలలోని ఔనత్య లక్షణాలను వర్ణిస్తుంది రచయిత్రి. పల్లె నుండి పట్నంలోని వ్యభిచార గృహాలను అక్రమంగా అమ్మబడే అమాయక స్త్రీల పరిస్థితిని 'బేరం' కథలో చూడవచ్చు.

సుజాతారెడ్డి తెలంగాణా ప్రాంతవాసి కావడం వలన ఇతర ప్రాంతాల స్త్రీలు రాసిన కథలకు, వీరి కథలకు ఇతివృత్త సేకరణలో మౌలికమైన తేడాను గుర్తించవచ్చు. చదువుకున్న మధ్య తరగతి పట్టణ స్త్రీల సమస్యలు వీరి కథల్లో కన్పించవు.

### సంకెళ్ళు తెగాయి (నవల) :

నారాయణ పేదవాడు. నిమ్నకులంలో పుట్టిన యువకుడు. కుల వృత్తులపై ఆధారపడడం ఇష్టం లేదతనికి. చదువుకొవాలనే తపన ఉంది. కష్టపడి చదివి సమాజంలో ఉన్నతస్థానానికి చేరుకునే ఇతివృత్తం ఈ నవలలో కనిపిస్తుంది. నారాయణ పట్నంలో తనకు పరిచయమైన గొప్ప వ్యక్తుల సహాయంతో తను సముపార్జించిన విజ్ఞానం, అనుభవాలతో తరతరాల దాస్యాన్ని కులాల సంకెళ్ళను తెంచుకుని బయటపడ్తాడు. ఆ దారిలో అతడెదుర్కున్న కష్టాలు, సమస్యలు అనేకం. చివరకు విజయం అతనిదే.

సమాజం, వ్యవస్థ మీద విజయం సాధించాలంటే వ్యక్తిలో క్రమశిక్షణ, చిత్తశుద్ధి, శ్రమ, కఠోరదీక్ష, దృఢసంకల్పం ఉండాలని లేకపోతే అరాచకం సృష్టించ బడ్తుందని భావిస్తాడు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎలాంటి సంకెళ్ళనైనా తెంచవచ్చు అని నారాయణ అభిప్రాయం ఆ మార్గంలో పయనించి విజయం సాధిస్తాడు.

### ఆకాశంలో విభజన రేఖల్లేవు :

తెలుగునాట 1970 దశకం తర్వాత వచ్చిన అస్తిత్వ ఉద్యమాలలో స్త్రీవాదం ప్రధానమైనది. ఈ ఉద్యమం స్త్రీ సమస్యల చిత్రణతో సాహిత్యాన్ని పరిపుష్టం చేసింది. స్త్రీవాద కవిత్వం, నవలలు, కథలు అనేకం వచ్చాయి.

సాధారణంగా స్త్రీవాద రచనల్లో అణచివేతకు గురయ్యే స్త్రీ పాత్రలు ఉంటాయి. అణచివేత స్థానంలో పురుషుడు

ఉంటాడు. చాలా కథలల్లో, నవలల్లో స్త్రీ తిరుగుబాటు ధోరణి, చైతన్యస్థాయి, చివరికి పురుష స్పర్శనే అసహ్యించుకోవడం, పురుషునితో సహ జీవనం స్త్రీ తన అస్తిత్వాన్ని చంపుకోలేక నూతన ప్రయోగాలకు దారి తీసింది.

ఇలాంటి వైవిధ్యపూరిత వాతావరణ ఆహ్వానించ దగినది కాదంటూ సుజాతారెడ్డి గారు 'ఆకాశంలో విభజన రేఖల్లేవు' అనే నవల రాశారు. ఓల్గా, జయప్రభ వంటి వారు "ఆకాశంలో సగం" అని స్త్రీలను పేర్కొంటే, సుజాతారెడ్డి అసలు విభజన రేఖలే లేవనడం గమనార్హం.

ఒక జండర్‌లో అన్నీ మంచి గుణాలు, మరొక జెండర్‌లో అన్నీ చెడు గుణాలు ఉంటాయనడం పిడివాదంగా ఉంటుందే తప్ప, నిజ జీవితంలో అటు వంటి విభజన ఉండదని అంటారు. కాకపోతే ఆడ, మగలో అధికారం, ఆధిపత్యం చెలాయించే తీరులో భేదం ఉండవచ్చునని అభిప్రాయపడుతారు.

ఈ నవలలో ప్రధాన పాత్ర రాగిణి. చైతన్యవంతమైన భావాలు కల స్త్రీ. స్వంత అభిప్రాయాలు కలది. ఇప్పటి వరకు స్త్రీ వాద ఉద్యమంలో లేవనెత్తిన వివిధ అంశాలకు ఈ పాత్ర ద్వారానే సంభాషణ రూపంలో సమాధానం చెప్పిస్తుంది రచయిత్రి. రాగిణి పాత్రలో సుజాతారెడ్డి గారికి స్త్రీల సమస్యల పట్ల వుండే రాజకీయ దృక్పథం కనిపిస్తుంది.

స్త్రీ తనకు తాను చైతన్యవంతమవుతూ పురుషుడి స్వభావంలో మార్పు తీసుకువస్తేనే స్త్రీ జీవితంలో గుణాత్మకమైన, నిజమైన మార్పును చూడగలము. 'మగవాళ్ళందరు అలా, ఆడవాళ్ళందరూ ఇలా అని విభజన రేఖలు గీయడం వాస్తవికం అనిపించుకోలేదు అంటారు ఆమె.

మనదేశంలో స్త్రీవాద ఉద్యమం పాశ్చాత్య సాహిత్య ప్రభావం వల్ల వచ్చిందేకాని, దేశీయ వేర్ల నుండి పుట్టింది కాదని, ముందుగా మన సమాజంలో స్త్రీ, పురుష సంబంధాలలో చాలా మార్పులు రావాలి. ఆడ, మగ కాన్షియస్ లేకుండా మాట్లాడుకునే సమాజం రావాలి. ఆ తరువాతనే స్త్రీ విముక్తి ఉద్యమాలు వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. స్త్రీలు తమంతకు తాము ముందుకు రావాలి. అంతేగానీ, నినాదాలతో లాభం లేదనీ, పురుష ద్వేషంతో విప్లవం అవసరం లేదని చెపుతుంది.

ఇకపోతే వివాహ కుటుంబ వ్యవస్థలు స్త్రీని అణిచి వేస్తాయని, అవి 'వద్దు' అనుకుంటూ 'వాటి స్థానంలో తీసుకురాబోయే వ్యవస్థ రూపం తెలియనపుడు ఆరాచకమే సృష్టించబడుతుంది అని స్త్రీ, పురుషుల మధ్య ఆరోగ్యకరమైన లైంగిక జీవితం, వివాహం, కుటుంబం వల్లనే సాధ్యమని చెపుతుంది. వివాహం, కుటుంబం అనే కట్టుబాట్లలో మొగుడు కొట్టినా, అవమానించినా, సెక్స్‌కోసం అడది బానిసగా మగాడికే కట్టుబడి ఉండక, ఇద్దరికి సరిపడకపోతే విడాకులు తీసుకునే స్వేచ్ఛ వుండాలి. అలా మళ్ళీ పెళ్ళి చేసుకోగలగాలి. దీనికి తోడు స్త్రీకి ఆర్థిక స్వాలంభన సాధించాలి అన్నారు. సుజాతారెడ్డి గారు, సామాజిక స్వేచ్ఛ ఆర్థిక స్వావలంబనలు స్త్రీ పురోభివృద్ధికి తోడ్పడతాయనడం ఆమె రాజకీయ దృక్పథంలో ఒక అంశం.

వరకట్న సమస్య, దానితో సంభవించే ఆత్మహత్యలు, చిన్న వయసులో స్త్రీలు గర్భవతులు కావటం, బాల్య వివాహాలు, ఆర్థిక స్వావలంభన వంటి సమస్యలను కూడా ఈ నవలలో ప్రస్తావించా. వీటిని ఆర్థిక, సామాజిక, మానసిక సమస్యలుగా పరిష్కరించాలి. తల్లిదండ్రులలో మార్పు రావాలి. ఆస్థిలో సమాన భాగాలివ్వాలి అంటారు.

సుజాతారెడ్డి నవలలు స్త్రీవాద సిద్ధాంతంతో ఏకీభావం కుదరక అనుభవంతో జీవిత పరిశీలన ద్వారా స్త్రీ వ్యక్తిత్వాన్ని చైతన్యపూరితంగా చిత్రించినది. రమేష్ ఎవరో తెలిశాక సరళకు అతనిపై ఇష్టం, ప్రేమ బలపడుతుంది. పెళ్ళి చేసుకొమ్మంటుంది. కానీ సరళ అంటే ఇష్టం ఉన్నప్పటికీ రమేష్ ప్రజా ఉద్యమానికి అంకితమైనందున పెళ్ళికి ఒప్పుకోడు.

ఆ తరువాత రమేష్ దళం దొరను చంపేస్తుంది. గడీని ధ్వంసం చేస్తారు. ఆ ఉద్రిక్త పరిస్థితుల నుండి సరళ, కస్తూరిలను తప్పించి హైదరాబాద్‌కు పంపడం జరుగుతుంది. అక్కడ జరిగిన వివిధ పరిణామాలలో దాసు, సరళను పెళ్ళిచేసుకుంటాడు. దాసు మంచివాడు కాదు. సమసమాజం రావాలని కోరుకునే రమేష్ లాంటి వారు ఉద్యమంలోనే ఉంటారు. సరళ ఎన్నోసార్లు రమేష్‌ను ప్రజాస్వామ్యంలోకి వచ్చి చట్టాలతో తాననుకున్న మార్పును తీసుకురమ్మని కోరుతుంది. కానీ అలా జరగదు. చనిపోయే ముందు సరళ చివర్లో రమేష్‌ను పిలిపించుకుని అచ్చం తన రూపురేఖలతో ఉన్న బేబీని అతని చేతుల్లో పెడుతుంది. బేబీని సంరక్షించాలనే సరళ ప్రగాఢమైన ఆకాంక్ష మేరకు ఉద్యమాన్ని వదలి ప్రజాస్వామ్యంలోకి రావడమే ఈ మలుపు తిరిగిన రథ చక్రాలు.

1954లో మహీధర రామ్మోహన్ రావు గారి 'రథ చక్రాలు' నవల విప్లవోద్యమం వైపు పరిగెడితే, సరిగ్గా 40 సంవత్సరాల తర్వాత 1994లో వచ్చిన సుజాతారెడ్డి రథ చక్రాలు విప్లవోద్యమం నుండి ప్రజాస్వామ్యం వైపు మలుపు తిరుగుతాయి. దీనిబట్టి ప్రజాస్వామిక దృక్పథమే సుజాతారెడ్డి గారి రాజకీయ దృక్పథంగా భావించవచ్చు.

ఈ నవలలో రమేష్, సరళలు రెండు భిన్న దృక్పథాలకు ప్రతీకలు. రమేష్ సమసమాజ స్థాపనకు విప్లవోద్యమమే సాధనం అనుకుంటే, సరళ మాత్రం ప్రజాస్వామ్య ప్రభుత్వాల వలన దోపిడీ వ్యవస్థను రూపుమాపవచ్చునని నమ్ముతుంది.

ఈ నవలలో సరళ పాత్ర పేరుకు తగ్గట్టే సరళంగా ఉంటుంది. దొర కూతురును అన్న అహంభావం ఇసుమంతైనా కనిపించదు. రమేష్ దళంచే తండ్రి, అన్న చంపబడినప్పుడు 'కొన్ని వందల ఏళ్లుగా బానిసత్వంతో మగ్గిన ప్రజల హాహాకారాలే వీరిని బలి తీసుకున్నాయి'' అని తనలోని మానవీయ, సామాజిక కోణాన్ని బయట పెడుతుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజమైన సోషలిస్ట్ నాయకులు విప్లవమార్గంలో పయనించడం వలన ఎన్నికల్లో స్వార్థపర శక్తులు పాల్గొని వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయని బాధపడుతుంది.

''స్వేచ్ఛా స్వాతంత్ర్యాలున్న దేశంలో ఇంకా ఎందుకు మృత్యువు నిన్ను వెంటాడుతుండగా తిరుగుతావు అని విప్లవోద్యమం విడిచిపెట్టి ప్రజా పరిపాలనలోకి వచ్చి సాధించదలచినవి చట్టాల ద్వారా సాధించలేవా? అని ప్రశ్నిస్తుంది. ఈ మాటలన్నీ సరళలోని ప్రజాస్వామ్యం పట్ల తనకున్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూపెడుతాయి.

చివర్లో సరళ, రమేష్‌ల సంభాషణ ప్రజాస్వామ్య విప్లవవాదాల సంభాషణల్లాగా సరళబేబీ బాధ్యతను రమేష్ చేతుల్లో పెట్టడాన్ని ప్రజాస్వామ్యాన్ని ఇచ్చినట్లుగా రమేష్ బేబీని కౌగిలించుకోవడం ప్రజాస్వామ్యానికి దగ్గరయినట్లుగా చూపించింది రచయిత్రి. రమేష్ ఉద్యమం వదిలి సరళ మార్గంలోకి రావడం సరైందా, కాదా? అనే చర్చను ప్రక్కన పెడితే నవలలో మొదటి నుండి చివరి వరకు ప్రజాస్వామిక విలువలకు, ఆకాంక్షలకు, ఆచరణకు ప్రతినిధిగా నిలుస్తుంది సరళ పాత్ర. ముదిగంటి సుజాతారెడ్డి గారి రాజకీయ దృక్పథం ప్రజాస్వామికమైనదిగా సరళ పాత్ర ద్వారా మనకు తెలిసివస్తుంది. ఏ సమస్య అయినా ఏ విషయమైనా ఎటువంటి విభజనలకు తావు లేకుండా మానవతా కోణంలో పరిశీలించడమే ఆమె సామాజిక దృక్పథంగా వారి సాహిత్యం వెలువడింది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. నవల స్వరూప సమాలోచన - ఆచార్య మాదిరాజు రంగారావు.
2. నవలానుశీలనం - ముదిగంటి సుజాతరెడ్డి.
3. నవల శిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య, 2000.
4. ముద్దెర - ముదిగంటి సుజాతరెడ్డి.

❖

# డాక్టర్ తరపట్ల యజ్ఞం - స్త్రీ వాద దృక్పథం

- అన్నపూర్ణ బత్తుల, పరిశోధక విద్యార్థి, మద్రాస్ యూనివర్సిటి.

**ప్రవేశిక :**

డాక్టర్ తరపట్ల సత్యనారాయణగారు వాస్తవిక దృశ్యాలను అంటే నేటి సమాజంలో జరిగే వాటిని ఎంచుకుని రచనలు చేశారు. వీరు రాసిన కవితలు కూడా సూటిగా జరిగిన విషయాల గురించి స్పందించి రాసినటువంటివి. ఎందుకంటే మిగిలిన కవుల కన్న వీరు ఘటుగా ఉండే పదాలను ఉపయోగించారు. వీరి భావనలో శ్రీశ్రీ లాగా మరియు ఆధునిక కవులు, అభ్యుదయ కవుల భావాలు ఎన్నో యిమిడి ఉన్నాయి.

**ఉద్దేశ్యం :**

డాక్టర్ తరపట్ల సత్యనారాయణ గారి కవిత్వంలోని కవితలు, ఇతి వృత్తాలు నేటి సమాజంలో జరుగుతున్నటువంటి పరిణామాలను ఉద్దేశించి రాసినవి నన్ను బాగా ప్రభావితం చేశాయి. అందులోని ముఖ్యంగా స్త్రీ వాద దృక్పథం ఇప్పుడున్న సమాజంలోని సమస్యలను కవితా వస్తువుగా చేసికొని కవనం చేశారు. మన సంస్కృతి మీద, మారుతున్న విలువల మీద అద్భుతంగా స్పందించి స్త్రీవాద కవితలు చాలా చక్కగా మన ముందుకు తీసుకు వచ్చారు. ఎంత అభివృద్ధిని సాధించినా కూడా అన్నింటిలో సగం, సగం అని చెప్పుకుంటున్నారే కానీ వాటిని ఆచరించే వారు ఎందరు ఉన్నారు. మహిళా లోకానికి అడుగడుగునా అన్నీ అవమానాలు, ఆత్మహత్యలు, ఛీకొట్టడాలు బెదిరించడాలు నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. అందుకే కాబోలు న్యాయ స్థానాలలో న్యాయ దేవత కూడా కళ్లు మూపుకునే ఉంటుంది. రక్షక భట నిలయాల్లో కూడా మహిళలకు భరోపా దొరకని పరిస్థితి నేటి మహిళల దుస్థితి.

**సంక్షిప్తంగా స్త్రీ వాద దృక్పథం :**

కవి గారు స్త్రీ వాద చైతన్యంలో దళిత స్త్రీలు వారు పడుతున్న అనేక వ్యథలను కళ్లకు కట్టినట్లుగా వారు రచనలు చేశారు. ఈ యజ్ఞం వచన కవిత్వంలో నన్ను బాగా ప్రభావితం చేసినవి స్త్రీవాద రచనలు. నేటి సమాజంలో స్త్రీలు పడుతున్న బాధలు, వారి ఆవేదనలు కళ్లకు కట్టినట్లు ఉన్నాయి. మన సంస్కృతి మీద మారుతున్న విలువల మీద అద్భుతంగా స్పందించి రాసారు ఆయన. ఈ మధ్యకాలంలో అంటే దాదాపు ఒక 10 సంవత్సరాల కాలంలో ఉద్యమాలన్నింటిలో అభ్యుదయ భావాలు, విప్లవ భావాలు చాలా చోట చేసుకున్నాయి. మన సంస్కృతి మీద, సాంప్రదాయాల మీద మారుతున్న విలువల మీద పునాది వేసి తన రచనలను ముందుకు నడుపుతూ స్త్రీ వాద దృక్పథం పరిణామాలు చెందుతూ సామాజిక ఆంక్షలు లేని రచయితలు చేసే వాస్తవిక జీవిత చిత్రణనే రూపొందించారు కవి గారు. వారి రచనలు భావి తరాల వారికి చాలా ఉపయోగమైనవిగా వారు రచించారు. నిజాన్ని, సత్యాన్ని నిర్భయంగా ఎన్నో అవరోధాలను దాటి తన రచనలను ముందు తరాల వారికి ముఖ్యంగా నేటి యువతకు చాలా ఉపయోగపడేవిగా తన రచనలు ఉన్నాయి.

**అందులో మచ్చుకు కొన్ని స్త్రీ వాద రచనలు :**

మా వల్లే సంతోషాన్ని
మా వల్లే ఆనందాన్ని,
అనుభవించే మిమ్మల్ని,
మాకు మేమే
మా కన్నీళ్ల విలువలను,
కరెన్సీతో ఖరీదు కట్టి,
అధికారికంగా కొనుకుంటున్న
స్త్రీ జాతి మాది

నేటి సమాజంలో స్త్రీకి ఉన్న విలువను, స్త్రీలను చిన్న చూపు చూస్తున్న మగజాతి వారిని చాలా చక్కగా వర్ణించారు కవి గారు. స్త్రీ జాతికి సంతోషం లేదు, ఆనందం లేదు అనుభవించే ఆస్కారం లేదు. నేడు భర్తల ఆగడాల కాగడాలకు బలైన దాఖలాలెన్నో కొన్ని అయితే, మరి కొందరు స్త్రీలు బయటకు చెప్పుకోలేక తమలో తామే

కుంగిపోయే కుటుంబాలు మరికొన్ని. “వరకట్నం” అనే ముసుగులో బలి అవుతున్న మహిళా లోకమైన స్త్రీ జాతి, దీనికి అంతం లేదా, వరకట్నం అనే మహమ్మారిని రూపు మాపాలని, కవిగారి ఆవేదనలో స్త్రీ జాతి కవితల వలన మనకు స్పష్టంగా అర్థమవుతుంది. 1961 లో వరకట్న నిరోధ చట్టాన్ని అమలు చేసింది. వివాహ సమయంలో కట్నం అడగడం చట్ట విరుద్ధం అని ప్రస్ఫుటించింది. అయినా ఎవరు ఊరుకుంటారు కట్నం తీసుకోకుండా ! వరకట్నం తీసుకోవడం మగాడి హక్కుగా భావిస్తున్నారు కొందరు. ఇకనైనా కళ్ళు తెరవాలి వరకట్నం అనే మహమ్మారిని అరికట్టాలి. “కట్నం తీసుకున్నవాడు గాడిద” అని ఈ మధ్య టి.వీలలో వస్తుంది. ఇది ముమ్మాటికి నిజం కాదంటారా! 1977 సంవత్సరం నివేదిక ప్రకారం ప్రతి సంవత్సరం కనీసం 5000 మంది మహిళలు వరకట్న చావులు చస్తున్నారు. ప్రతిరోజు కనీసం డజను మంది ఉద్దేశ్య పూర్వకంగా వంటగది మంటలలో చితి పేర్చు కుంటున్నారు.

భర్తల ఆగడాల కాగడాలకు,
సమిథలైర స్వలతలు
కట్నాల కుంపటిలో పడి,
మాడి మసైన పసిడి కుసుమాలెన్నో !

పురుషుడి అహంకారానికి నేటికి బలి అవుతున్న కుటుంబాలెన్నో, కట్నాల నెపంతో ఆడవారిని అతి కిరాతకంగా హింసించడం, దూషించడం, నేటి తరంలో కూడా చూనస్తున్నాం. ఇంకా ఎన్ని రోజులు ఈ అగాయిత్యాలు, ఈ కుంపటి మంటలు, ఈ ఉరి కొయ్యలు అంటూ కవిగారు ఈ “ మా స్త్రీ జాతి ” అనే కవితా ఖండికలో జరుగుతున్న సత్యాన్ని ప్రస్ఫుటంగా వర్ణించాడు.

నీ పై ముళ్ళు పడినా
చిరిగేది నీ జీవితం
సేవలకేనా నీవు అంకితం!
రాలిపోతున్నాయి.
నారీ లోకమా !
ఏరి పారేసిన ఎంగిలాకా
నీ జీవితం
ముళ్ళ పై నీవుపడినా
నీ పై ముళ్ళ పడినా
చిరిగేది నీ జీవితం
సేవలకేనా నీవు అంకితం

అంటూ నేటి స్త్రీ పడుతున్న బాధల గురించి చక్కగా వర్ణించారు. ఓ స్త్రీ ప్రపంచమా నీ జీవితం తిని పారేసిన ఎంగిలాకు అయి పోయింది. ముళ్ళపై నీవుపడినా, నీపై ముళ్ళు పడినా నష్టం కలిగేది నీ జీవితానికే. అందరికి సేవలు చేయడానికే నీ జీవితం అంకితం చేశావా! పురుషాధిక్యం ఉన్న ఈ సమాజంలో వరకట్నం అనే ఈ దురాచారం వక్షంలాగా పెరుగుతున్నది. ఆశల పల్లేరూ చిగురించి, సంస్కార, సాంప్రదాయాలు రాలిపోతున్నాయి నేటి సమాజంలో రూపాయి విలువ తగ్గుతుంది కానీ! అమ్మాయిల రేటు అనేది ఏ మాత్రం తగ్గటం లేదు. వరుణికి అంటే పెళ్లికొడుక్కి యిచ్చే కట్నం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎన్ని తరాలు మారినా ఈ వరకట్నం దురాచారం అనేది మాత్రం మారటం లేదు. అందుకు నేటి సమాజం సిగ్గుపడాలి. కానీ వధువు మాత్రము ఎల్లవేళలా బాధలు పడుతూనే ఉంది. ఇకనైనా కళ్ళు తెరవాలి నారీ లోకమా అని కవిగారు గొంతెత్తి చెప్పారు. అందుకే ఓ స్త్రీ ప్రపంచమా మెదళ్లను కదిలించి గొంతెత్తి మాట్లాడు. చెడు ఆలోచనలు ఉన్న నయ వంచకుల మెదళ్లలో సంస్కారం అనే ఉదయ రవి కిరణాన్ని ప్రతి ఒక్కరికి విస్తరింపజేయ్. ఈనాటి నారీ ప్రపంచంలో జరిగే యధార్థగాథలను వ్యక్తపరిచారు కవి గారు. ఇకనైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగిపో, గెలుపు కోసం తపించు, గళగర్జన చేయ్ ముందుకు సాగిపో అని గొంతెత్తి చాటి చెప్పారు నేటి యువతకు కవిగారు. అందుకు జోహార్లు చెపుతున్నారు కవిగారికి. అందుకే గళ గర్జన కావాలి గానీ, గరళగర్జనలు వద్దు, కళలు కావాలి గాని, కళల మంత్రులు వద్దు అని గొంతెత్తి చాటి చెప్పిన తరపట్ల వారి కవితకు ప్రణ మిల్లుదాం మనమందరము.

అమ్మా ! ఓ భరతమాత

ఎందుకలా ఏడుస్తావ్
ఒకనాడు గాడ్సే
తుపాకీ తూటాలకు
మరొకనాడు
సిక్కుల తుపాకీ తూటాలకు
మొన్న, మొన్ననే
పులుల చేతులలో
కాలి కూలిన ముగ్గురు
గాంధీల కోసమా తల్లీ !

అంటూ భరతమాత ఎందుకలా ఏడుస్తావ్ ఒక్కనాటి ఏడ్పు కాదిది. గాంధీలు పోయేరు. గాడ్సేలు మిగిలేరు. ముగ్గురు గాంధీలను పొట్టన పెటుకున్న మన భారతదేశం ఎన్ని అరాచకాలకు నిలయం. కన్నీరు కార్చి కార్చి చివరకు కుండ కరువయ్యే పరిస్థితి నేటి నీ దుస్థితి. అమ్మా భరతమాత మన భారతదేశం అంతా కలుషిత మైనదమ్మా స్త్రీలను " ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అన్న సూక్తి కలదు " కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పూజించడం పక్కన పెట్టండి. కనీసం స్త్రీలను ఒక వస్తువుగా చూసి వాడుకుని ఆ తరువాత వార్ని తలలు నరికి, కాళ్ళు, చేతులు విడి,విడిగా ముక్కలు, ముక్కలు చేసి నదిలో చేపలకు "ఆహారంగా వేస్తున్న" కామాంధులున్న దేశం మనది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా స్త్రీకి మాత్రం స్వేచ్ఛలు పూర్తిగా రాలేని దుస్థితిని నిగూఢంగా వివరించారు కవిగారు వారికి ఇవే నా జోహార్లు.

ఆధునిక సమాజం, నాగరిక సమాజం పేర్లు ఏమైనా జరుగుతున్న ఆకృత్యాలు మాత్రం అనాగరిక వ్యవస్థను సూచిస్తున్నాయి. ప్రపంచంలో అందనంత ఎక్కువగా అణచబడుతున్నది మాత్రం దళిత మహిళలే కోకొల్లలుగా ఉంటున్నారు. దళిత మహిళలపై జరిగే ఆకృత్యాలు ఎక్కువగా పల్లెల్లోనే జరుగుతున్నాయి. రోజుకు 10 మంది దళిత మహిళలపై అత్యాచారం జరుగుతున్నట్లు వెల్లడి. అన్యాయం జరిగితే పోరాడుతున్నారు. ఇప్పుడయితే దళిత మహిళలు అణచివేతలు, అఘాయిత్యాలపై గళం పెంచుతున్నారు. దళిత మహిళలపై ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ తీసుకొని వారిపై జరిగే అకృత్యాలను అరికట్టాలని నా ఆవేదన. భరతమాతకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం వచ్చి యెన్నేల్ల యినా స్త్రీల మీద జరిగే ఘోర అమాయక అకృత్యాలు ఇంకా ఎన్నాళ్లు భరిస్తావమ్మా, ఇకనైనా మారాలి సమాజం. స్త్రీలను వారికి నచ్చినట్లు వారు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎప్పుడు వస్తాయో మనకు మళ్లీ ఆ శుభ ఘడియలు అని వాపోయారు కవి గారు. నేడు స్త్రీలపై జరిగే అన్యాయాన్ని కవిగారు తనదైన శైలిలో నిక్కచ్చిగా వివరించారు. మారుతున్న ఈ ప్రపంచంలో కూడా స్త్రీని విలాస వస్తువుగా, కేవలం పిల్లలను కనే యంత్రంలా మార్చేశాయి. కేవలం గృహస్థాశ్రమ ధర్మంలో ఆమె ఒక వంటింటి కుందేలు మాత్రమే. ఎందులోనూ స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేకుండా చేశారు. ఆనాటి సీత లాంటిది కాదు ఈ నాటి స్త్రీ అని ఎలుగెత్తి చెప్పారు కవి గారు.

**ముగింపు :**

స్త్రీ వాద ఉద్యమం నేటి సమాజంలో ఎదురౌతున్న అనేక సమస్యలను అసలైన ఎజెండాగా తీసుకొని ప్రగతి పథంలో ముందుకు సాధించాలి. వాస్తవాలను గ్రహించాలి, చట్టాలను సంస్కరించాలి. నూతన ప్రణాళికలతో నేటి తరానికి అనేక మార్గ దర్శకాలు రూపొందించాలి. లింగ వివక్షత, కుల వివక్షత లేని సమ సమాజం కోసం మనమందరం కృషి సల్పుదాం అని కవిగారు మనకు నేటి సమాజానికి చక్కటి సూచనలు ఇచ్చారు.

**ఆధార గ్రంథాలు :**

1. డా॥ తరపట్ల సత్యనారాయణ - వ్యాసపరిమళం
2. డా॥ తరపట్ల సత్యనారాయణ - కోనసీమలో తంబుర కథలు ఒక పరిశీలన
3. డా॥ తరపట్ల సత్యనారాయణ - యజ్ఞం - వచన కవిత్వం
4. డా॥ తరపట్ల సత్యనారాయణ -ఆంధ్రనారీ శతకం

# మానవతావాది - వేమన

- **రాజు మోరె,** పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

తెలుగు ప్రజానికానికి వేమన ఒక మహాయోగి. మనుషుల మధ్యలో తిరుగుతూనే మానవ జీవిత సత్యాలను అన్వేషించిన మానవతా మూర్తి. సమాజంలో తాను ఎరిగిన సత్యాలను, అనుభవాలను ''ఆట వెలుదులు'' అనే ఈటలతో సామాజిక భావాలను అలవోకగా జనుల హృదయాలలో హత్తుకునే విధంగా రచనలు గావించిన మహానుభావుడు.వేమన పద్యం ఒక్కటైన నోటికి రాని తెలుగు వారు ఉండరు. వేమన కాలం, జన్మించిన ప్రాంతం గురించి వాదోపవాదా లున్నాయి. వేమన క్రీ.శ.17 వ శతాబ్ది వాడని, అసలు పేరు'' పైడిపాల పుల్లారెడ్డి'', రాయలసీమ కడప ప్రాంతంగా పరిగణించారు. తాత్వికుడిగా, సంఘ సంస్కరణాభిలాషగా, సత్యవాదిగా ప్రసిద్ధి చెందాడు.

విశ్వదాభిరామ వినురవేమ మకుటంతో శతకాన్ని రచించి ప్రసిద్ధి పొందాడు. వేమన ఒక పద్యంలో తనది 'మూగచింతపల్లి'గా చెప్పుకున్నారు. వేమన పద్యాలను మొదటిసారిగా సి.పి.బ్రౌన్ 1829లో అచ్చు వేశాడు. సమాజాన్ని, వ్యక్తుల్ని, సాంప్రదాయాలని చక్కటి మార్గంలో చూపిన రచనలు కనక బ్రౌన్ మానవ సమాజంలోని మహోన్నత వ్యక్తిగా భావించి ఆయన రచనల్ని తెలుగులో ముద్రించి, ఆంగ్లంలోకి అను వదించాడు. సంస్కృతం, తమిళ, కన్నడ భాషలోకి కూడా వేమన పద్యాలు భాషాంతీకరణం చెందాయి.

''వేమన మహాకవి మాత్రమే కాదు ప్రజా కవి. తిరుగుబాటు కవి, లోకకవి కూడా. వేమన తాత్వికుడు, సత్యవాది, సంఘ సంస్కరణాభిలాషి , దీనజన బాంధవుడు, సార్వజనీన మతస్థుడు, సరళ మానవతా వాది''. వేమన కవిత్వం మనోహరమైనది. ఈయన పద్యాలు అన్నీ కూడా ఆత్మబోధమైనవి. వేమన ఒక శతకాన్ని రాయాలనే సంకల్పంతో రాయలేదు విరాగి అయిన వేమన సమాజంలో జరిగే వాటిపైనే అలవోకగా పద్యాలు అల్లాడు. ఈ పద్యాలు సామాన్య జనపదుల్ని సైతం రసముగ్దులని చేసి ఆకట్టుకునేవి. వేమన పద్యాల గురించి స్థూలంగా చెప్పాలంటే' సంఘ విమర్శనం' , 'మతాచారఖండనం' నీతి బోధమైన ఆటవెలుదులు అల్లాడు.జాతిపై, కులంపై ,ఆచారంపై ,ధర్మంపై ద్వేషం లేదు మానవులందరూ సమానులే అనే రచనలు చేశాడు.

వేమనకు జాతి మత ఆచారాలనే బేధాలు లేవు. జాతిమత బేధాలను తీవ్రంగా ఖండించాడు. అన్యాయాన్ని, మోసాన్ని కొంచెం కూడా సహించలేని చిత్తవృత్తి కలవాడు. వేమన పద్యాలలో 100 కు 90 శాతం పద్యాలు ఆత్మ సంబోధనమైనవే... తాను చూస్తున్న సమాజంలో మానవత చేష్టలు, మానవుల దైవదృష్టి , సంఘంలో సమాజ నడవడి, వ్యక్తి జీవన విధానం, ధనిక పేద తారతమ్యాలు, స్త్రీ పురుష విలువలు ఏ విధంగా అన్యాక్రాంతమైన దారి పడుతున్నాయో చూసి వాటిని తీవ్రంగా విమర్శిస్తూ సమాజ సన్మార్గానికై, ధర్మ బోధనల కై తన రచనల ద్వారా ఆత్మ అన్వేషణ చేస్తూ సామాన్యునికి సైతం తెలిసే విధంగా వేమన శతకాన్ని వినురవేమ అంటూ తనకు తాను చెప్పుకున్నట్లు రచించారు.

వేమన మానవతా వాదనలు: వేమన మానవత్వానికి మించిన మంచితనమే లేదనే విధంగా మానవతకు సంబంధించి ఎన్నో పద్యాలు రచించారు. మనిషి మనిషిగా మారి మానవత విలువలను పెంచుకుంటూ కీర్తి మార్గపు మలుపు చూపాడు. వేమన చెప్పిన మానవతకు నిదర్శనంగా ఒక పద్యం

''చంపదగిన యట్టి శత్రువు తన చేత
జిక్కెనేని కీడు సేయరాదు
పొసగు మేలు చేసి పొమ్మనుటే చాలు''

పద్యంలో చెప్పినట్టు నిన్ను చంపాలనుకున్న శత్రువు

మీ చేత చిక్కితే నన్ను చంపడానికి ప్రయత్నించావని అతనికి హాని చేద్దామని ప్రయత్నించకూడదు. శత్రువైన సరే నీకు సాధ్యమైనంత సహాయం చేయడం మానవత్వం. ఎంత కఠినాత్ముడైన శత్రువు కూడా తనలో మార్పు వచ్చే విధంగా నడుచుకుంటాడు . లేదా మార్పు తీసుకు రావడానికి ప్రయత్నిస్తాడు.

పూర్వం, నేడు దేవతలకు జంతు బలులు ఇవ్వడం జానపదల ఆచారంగా వస్తుంది. జంతు బలివ్వకుంటే దేవుడు కోపిస్తాడని నమ్మకం ఉండేది. ఈ విధమైన పద్ధతి సమయంలో ఒక పద్యంలో అహింసవాదాన్ని వెల్లడించాడు.

“జీవి జీవి జంపి జీవిక వేయగా
జీవి వలన నేమి జిక్కియుండె
జీవహింసకులకు జిక్కునా మోక్షంబు”

అంటూ తన అహింస వాదాన్ని తెలుపుతూ ఒక ప్రాణాన్ని చంపి బలిగా ఇవ్వడం వల్ల ఏమున్నది. జీవ హింస చేయడం వల్ల మోక్షం వస్తుందా...? రాదు అంటూ పరోక్షంగా తెలుపుతూ అహింస తత్వాన్ని ,సమాజ మార్పుకై ఆశిస్తూ రచించాడు.

“తన్నుతానెరిగి తానే పోబ్రహ్మంబు” అనే నిర్ణయాన్ని వెలిబుచ్చాచాడు. స్వానుభూతి సాధన లేకుండా ముక్తి కోసం వెతకడం వ్యర్థం మనసు తెలియువాడే మర్మజ్ఞుడు అని బవబంధాలను గూర్చి అద్భుతంగా చెప్పాడు. దాసోహం అనుకోవడం మాయ, అన్ని కూడా మానవ సమాజానికి శాశ్వతమని నమ్ముకోవడం సరికాదు ఏది నీది కాదు వచ్చినప్పుడు ఏమి తీసుకు రాలేదు వెళ్లేటప్పుడు ఏమి తీసుకువెళ్లరు అని ఈ విధంగా ఈ పద్యాన్ని తెలిపారు ‘ఒక్కడై రావడం ఒక్కడై పోవడం’ అనే నిజాన్ని సమాజానికి అందించారు ఈ పద్యం ద్వారా నాది అనే అహం తగ్గుతుందని సమాజానికి మార్గం నేర్పాడు .

“సతులు స్తుతులు మాయ సంసారములు మాయ
ధనము ఘనము మాయ తనువు మాయ
మాయ గెల్చువాడు మర్మజ్ఞుడ సయోగి”

భార్యా పిల్లలు సంసారం, ధనము, దేహము, శాశ్వతాలని వ్యామోహంతో ఉంటారు కానీ ఇదంతా అశాశ్వతం అని తెలుసుకున్నవాడే జగమెరిగిన వాడు.

ఈ సంసారము ధనము, భార్య పిల్లలు నాది నా వాళ్ళని సౌందర్యాన్ని చూసి మురిసిపోతారు .ఇదంతా భ్రాంతి, మాయ, ఏది నీది కాదు. జన్మించినప్పుడు ఒక్కడిగానే వస్తావు, నీవెంట ఏమి తీసుకొని రావు, మరణించాక నీతో ఏమి తీసుకు వెళ్ళవు. కనుక ఇవన్నీ మాయ లాంటివి ఏది కూడా నీ సొంతం కాదు అని , నిమిత్తమాతృడిగా జీవించాలని జీవిత సత్యాన్ని నేర్పాడు. సమాజంలోని బలహీనతల్ని చిత్తశుద్ధితో, సాహసంతో వివరించాడు. నిజాయితి, వివేకం, సత్యం వీటి నుంచే సామాజిక చైతన్యం జనిస్తుందని వేమన పద్యాల సారాంశం.

“కల్లు ద్రావు కన్న కల్లలాడుట కీడు”

వ్యవసాయ పనులు పూర్తి చేసుకున్నాక జన పదులు ‘కల్లు’అనే మద్యాన్ని సేవించేవారు. ప్రకృతి నుండి వచ్చే సహజ సిద్ధమైన పానీయం కల్లు త్రాగిన వాడు భార్యతో గాని ఇతరులతో గాని మత్తులో ఉండి గొడవకు దిగుతాడు. దానివల్ల నష్టం వస్తుంది కనుక ఈ పద్యాన్ని సమాజాన్ని మేలుకొలపడానికి విసిరాడు వేమన.

మానవ సమూహాలు, సంఘాలు మూఢనమ్మకాలలో మునిగి తేలుతున్నాయి. మూఢనమ్మకాలని పార ద్రోయాలని, ప్రజల్లో ప్రబలిన అజ్ఞానాన్ని తొలగించాలని మత బోధకులు, మత ప్రచారకులు, మత గురువులు సమాజాన్ని తమ స్వార్థానికి వాడుకుంటున్నరని ఈ క్రింది పద్యాన్ని చెప్పాడు.

“పిండములను జేసి పితరుల దలపోసి
కాకులకు బెట్టు గాడ్దెలా రా....!
పియ్యిదినెడు కాకి పితృడెట్లాయెరా”

మనిషి మరణాంతరం పిండి ప్రదానం సాంప్రదాయ బద్ధంగా చేస్తారు. కానీ వేమన దానిని వ్యతిరేకించాడు.

ఇది కేవలం మత గురువుల స్వార్థానికి మాత్రమే సృష్టించారని వారి నమ్మకం. పిండి ముద్దలతో పిండాలు చేసి పితృదేవరలుగా భావించి మొక్కి కాకులకు పెడతారు. కాకుల పితృదేవతలుగా వస్తారని మత గురువుల నమ్మకం. వ్యర్థమైన పదార్థాలు, పియ్యి తినే కాకి పితృదేవతలతో ఎట్లు సమానం రా...! గాడిదా...! అని వేమన పద్యం వర్ణించాడు.

సంఘ జీవనంలో బ్రాహ్మణులను దైవ సమానులుగా భావించడం సహజం. ముహూర్తాలు, జాతకాలు మొదలైనవి మానవున్ని బలహీన పరుస్తాయి. ఇవి పాటించకుంటే ఏమైనా జరుగుతుందో అనే భయంతో చేతకాని వాడిని చేసి, నిరాశపరిచి దుఃఖితుడిని చేస్తాయి. వీటిపై వేడివేడిగా ఒక పద్యం చెప్పాడు.

"విప్రులెల్ల జేరి వెర్రి కూతలు చూసి
సతిపతులను గూర్చి సమ్మతమున
మును ముహూర్తముంచ ముండెట్లు మోసేరా"

సంఘజీవనంలో సహజంగా వివాహాది శుభకార్యాలకు ముహూర్తాలు పెడతారు. భార్య,భర్తలను గూర్చి సరైన జాతకం, సరైన నక్షత్రం వీరి ఇరువురికి సరిపడే ముహూర్తాన్ని ఏర్పరచి చక్కని జాతకం కుదుర్చారు. ఇంత మంచి ముహూర్తాన్ని విప్రులు కుదిర్చిన తర్వాత కూడా 'ముండ మోసింది' ఎందుకు అని ముహూర్తాలను నిరసించాడు.

అంతేకాకుండా ధనిక, పేద అనే అంతరాలు ఉండ కూడదు." ధనము లేమి జూడ దలపనే పాపంబు", "ధనము కూడ బెట్టాలి కాని ధర్మం చేయాలి" అనే ధనాశపై పద్యం", ధనవంతుని దారి వెంబడి నడుస్తుంటే తనెవరో తెలుసుకొని తనను సమాజం గుర్తించు కుంటుంది అదే పేదవాడిని గురించి అడుగనుకూడ అడగరు ఇది నాటి నేటి సమాజం ఈ పద్యం ద్వారా ఏ విధంగా తెలిపారో తెల్సుకుందాం.

"పుత్తడి గలవాని పుండు బాధైనను
వసుదలోన చాలా వార్త కెక్కు
పేదవాని ఇంటి పెండ్లనా యెరుగరు"

ధనవంతుని ఇంట్లో పుండుతో బాధపడిన అది అందరూ తెలుసుకొని వచ్చి పరామర్శిస్తారు కానీ పేదవాడి ఇంట్లో పెళ్లి అయినా కూడా ఎవ్వరూ తెలుసుకోరు తేలికగా తీసుకుంటారు అదే పేదవాడికి, ధనికుడికి ఉన్న వ్యత్యాసం అని వేమన పద్యం అల్లాడు. ఇది నేటి సామాజిక వ్యవస్థని ధనసామ్య వ్యవస్థని సైతం పట్టి చూపే పద్యం.

17వ శతాబ్దంలో చెప్పిన మానవ సూత్రప్రాయ రచనల్ని నేటికీ కూడా మానవులకు నిత్యసత్యంగా వెంబడించి మంచి మార్గాన్ని చెబుతున్నాయి అంటే వేమన సమాజాన్ని ఎంత లోతుగా అధ్యయనం చేశాడో అర్థం అవుతుంది. వేమన తన జీవనాన్ని సమాజ శ్రేయస్సుకై ఉపయోగించాడు. నేటి సమాజం కూడా వేమన పద్య దారులని వేసుకుంటూ అన్యాయాల్ని ఎదిరిస్తూ న్యాయాన్ని కాపాడుతూ సత్యాన్వేషణ చేయాలి.

**ముగింపు :**

మనిషి జీవితంలో ఎన్ని సాధించిన కూడ అది కీర్తిని తీసుకు వచ్చేదిగానే ఉండాలి. అక్రమ సంపాదన అపకీర్తి రాకుండా చూసుకోవాలి భవబందాల శాశ్వతంకావని, కనుక అహాన్ని వదిలి వేయాలి "మానవ సేవే మాధవసేవ" అనే నెపంతో నీకు సాధ్యం అయ్యేవరకు సహాయం చెయ్యాలి అని నాటి నుండి నేటి వరకు వేమన వేసిన పద్య కుసుమాలు గుభాలించి సువాసనలు వెదజల్లు తున్నాయి. ఈ కుసుమాల వాసనతో తెలుగు సాహిత్యం పులకరించింది.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1. పెదబాలశిక్ష, గాజుల సత్యనారాయణ, ప్రథమభాగము,గాజులసత్యనారాయణ పబ్లిషింగ్ ,2018.
2. వేమన పద్యాలు, ఆచార్య జి.శివారెడ్డి, రెడ్డి సమితి, ఆర్.కె.గ్రాఫిక్స్, మూడవ ముద్రణ, 2011.
3. వేమన శతకం, పండిత పరిష్కృతం, వసుంధర పబ్లికేషన్స్, విజయవాడ, 2001.

# Praana Vayuvu - Oxygen

- ***Dr Koyi Koteswara Rao*** and translated into English by ***Dr. M. Koteswara Rao***,
Associate Professor, Dept of English, Krishna University, Machilipatnam.

Literary translation serves as a bridge, allowing diverse cultures and literary traditions to transcend the limitations imposed by language barriers. The interaction between Telugu and English began during colonial rule in India, which commenced in the mid 18th century. It was during this period that the first translations of Telugu literature into English were undertaken by British colonial officials and scholars. Their efforts were largely academic and scholarly focusing on the cultural and historical dimensions of Telugu life. Although these translations emerged within the context of colonial domination, they played a crucial role in establishing the foundation for Telugu-English literary translation. The translations were instrumental in fostering cross-cultural understanding of Telugu literature to a wider audience.

Despite the colonial framework, these translations contributed significantly to the preservation and dissemination of Telugu literary works. They provided valuable insights into the nuances of Telugu culture and helped bridge the gap between the two linguistic communities. Furthermore, these early translations served as a precursor to subsequent efforts in the field, inspiring future generations of translators to continue exploring and sharing Telugu literature with the world. Thus, the early phase of Telugu-English literary translation, though rooted in colonialism, paved the way for a deeper appreciation and understanding of Telugu cultural traditions. It highlighted the importance of translation as a means of cultural exchange, enabling literary works to transcend linguistic boundaries and reach a global audience.

The translators significantly contributed to establishing Telugu-English literary translation as a recognized field of study. In contemporary times, the discipline of Telugu-English literary translation is thriving, with numerous emerging writers and translators fostering an ongoing dialogue. Their work ensures the continued relevance and accessibility of Telugu literature to a global readership. This modern wave of translation is marked by a dedication to capturing the essence of Telugu literary works while making them comprehensible and appealing to English-speaking audiences. By doing so, these translators not only honor the rich heritage of Telugu literature but also enrich the global literary landscape. Through their efforts, the beauty and depth of Telugu stories, poetry, and other literary forms are preserved and shared, fostering a deeper appreciation and understanding across cultures.

Despite the substantial body of Telugu literature translated into English, the field still lacks a robust theoretical framework and constructive dialogue. Translators encounter numerous practical and theoretical hurdles in their work. There is a clear need for systematic methods to evaluate the quality of literary translations, particularly focusing on how translators address cultural, lexical, syntactical, and stylistic challenges. The absence of comprehensive translation theories and critical discussions highlights a significant gap. Translators must navigate com-

plex issues such as cultural nuances, language-specific expressions, grammatical structures, and stylistic elements unique to Telugu. Developing criteria and methodologies to assess these aspects can greatly enhance the field. Such systematic evaluation could provide valuable insights into the translation process, fostering a deeper understanding of the intricacies involved. By addressing these challenges thoughtfully, translators can ensure that the essence and richness of Telugu literature are effectively conveyed to English-speaking audiences, thereby enriching the global literary canon.

Translating literature is a challenging task that delves into both cultural and linguistic translatability. Literary works are complex and layered, presenting a multifaceted experience to the reader. Capturing the depth of this experience in translation is essential for success. As David Damrosch asserts, "a literary text transcends mere idea or information conveyance; it embodies a rich, immersive experience. A proficient translation seeks to encompass the full richness of the original work. It must strive to replicate the emotional and intellectual impact of the source text, preserving its essence and nuances. A quality translation not only renders the original content accurately but also enhances its significance, creating a resonant echo of the original piece" (Damrosch, 2003).

Translators aim to bridge cultural and linguistic gaps, ensuring that the translated text carries the same weight and meaning as the original. This process enriches the translated work, allowing it to speak authentically to a new audience while honoring the source material's depth and intricacy. David Damrosch writes, "a text is read as literature if we dwell on the beauties of its language, its forms, and its themes, and don't take it as primarily factual in intent" (Damrosch, 2003). Therefore, a translator's role is not merely to transcribe words but to bridge two cultures, ensuring that the translated text carries the same emotional and intellectual weight as the original. This delicate balance between fidelity to the source and adaptation to the target language is what makes literary translation both a challenging and an artful endeavor.

The transformative function of translation becomes especially significant within the realm of Dalit literature, a movement dedicated to the pursuit of liberty, equality, and fraternity. The principles championed by Babasaheb Ambedkar have profoundly influenced Dalit writers, whose literary works embody a steadfast commitment to social justice. In this context, translation acts as a powerful tool to amplify the voices of Dalit individuals, empowering their movement and contributing to the global conversation on human rights. Translating Dalit literature into English plays a crucial role in building solidarity among marginalized communities. It becomes a unifying force, motivating collective efforts to combat injustice, inequality, and societal ills. By making these works accessible to a broader audience, translation helps bridge cultural and linguistic divides, fostering a deeper understanding and appreciation of the struggles faced by the Dalit community, thus energizing the fight for an equitable and just society.

The authors of Dalit literature, inspired by the tenets of Babasaheb Ambedkar, find a profound echo of his ideals in their writings and translations. Through their literary endeavors,

they significantly impact society, utilizing their work as an instrument for social reform. Babasaheb's ideological influence is clearly manifested in the dedication of Dalit authors and translators, who, driven by his vision, are actively involved in fostering a fairer and more just society. This dedication is evident in their writings and translations, which function as a means of paying back to society. Their literary contributions aim to break down the barriers that sustain inequality and to elevate the voices of those who have long been marginalized. By translating these works into English, they ensure wider accessibility and understanding, thus promoting greater awareness and engagement with the Dalit struggle for social justice and equality.

Therefore, translation stands out as a revolutionary force that goes beyond mere linguistic and cultural differences, serving as a potent catalyst for social transformation. By enabling the spread of Dalit literature and its underlying principles to a wider audience, translation assumes a vital role in creating connections, enhancing mutual understanding, and advancing a united movement towards a more inclusive and equitable society. This process of translation helps to bridge gaps between diverse communities, fostering empathy and solidarity among readers. As a result, the translation of Dalit literary works becomes an essential tool in the fight against social injustices, offering a platform for marginalized voices to be heard and acknowledged. By bringing these narratives into the mainstream, translation not only enriches global literature but also galvanizes efforts towards collective action and societal change, ultimately contributing to the creation of a fairer and more just world for all.

The poem Praana Vayuvu-Oxygen by Dr. Koyi Koteswara Rao was selected for a distinct purpose. The translator is deeply inspired by the lives and work ethics of uneducated Dalits and aims to bring attention to Dalit literature in the Telugu language. This intentional selection focuses on a poem by Dr. Koyi Koteswara Rao, included in the anthology *Nanna-Father*, edited by Bhanusri Kothval. Dr Koyi Koteswara Rao, a prominent writer, has created a compilation of short stories and poems that vividly depict the struggles encountered by Dalits. His literary contributions, particularly the poem *Praana Vayuvu-Oxygen*, are significant for their detailed exploration of the complex working conditions experienced by Dalits. This choice highlights the translator's admiration for the resilience of Dalit communities and their desire to amplify the visibility of Telugu Dalit literature, showcasing the profound socio-cultural narratives embedded in Dr Koteswara Rao's work.

His writings transcend simple depiction, delving deeply into the philosophy of Humanism. The poem, in particular, weaves a narrative around themes such as the Dalits' connection to the land, their hard work, and the bond between father and son. Translating *Praana Vayuvu-Oxygen* is considered a vital effort in narrowing the divide between regional and national readers. This poem, capturing the core of Dalit experiences, serves as a conduit for cultural exchange and mutual understanding. Through this earnest translation attempt, there is a genuine endeavor to elevate Dalit literature, especially poetry, to a wider audience on

a national level. This act of translation not only preserves the essence of Dalit narratives but also introduces them to a broader spectrum of readers, fostering greater appreciation and recognition of Dalits' contributions to literature and culture. The translator's efforts underscore the importance of making regional voices heard in the larger literary landscape.

Translating Dr Koyi Koteswara Rao's evocative poem aims to bring the voices of Dalits to a broader audience. This effort seeks to contribute to a wider conversation about the challenges faced by Dalits, promoting empathy and awareness on a national scale. In this context, translation emerges as a potent advocacy tool, allowing the rich fabric of Dalit literature to cross regional lines and resonate with a diverse and extensive readership. Thus, translating *Praana Vayuvu-Oxygen* is more than a linguistic task; it is a cultural and social exchange.

This initiative strives to dismantle barriers and cultivate a shared understanding of the unique struggles and experiences of Dalits. By bringing these narratives into the national spotlight, the translation endeavors to enrich Indian literature and ensure that Dalits' voices are heard and valued across the country. This modest but significant effort aims to make a substantial contribution to the literary landscape, advocating for the inclusion and appreciation of Dalit literature. Through this translation, the hope is to foster a deeper connection and solidarity among readers, highlighting the profound impact of Dalit contributions to India's cultural and literary heritage. The translator's work underscores the importance of making regional voices an integral part of the broader national discourse.

**Praana Vayuvu - Oxygen**

Not only always singing the affections
of flower garden …
One has to ecstatically sing the tuned working songs
of the Gardener.

Not only tracing the roots of a Tree
Always remember
The shade of the canopy/Pandal too.

Not to crawl on the bushes of the thorns
Not to reach towards rocky hill tops

On his branch of heart
Having taught the walks to the string
The canopy affections' of perfumes too
One has to satiately ruminate.

* * *

While walking in the sorrowful wilderness
While drenching in the ocean of ecstasy
On the screen of my memories
My father immediately appears.

Is not that road on which father spread the drops of water
I walked until here.

Not only for me but the bread winner of my village
Backbone is my father.

If my father melts his wings round the year
The threshing ground of the master is filled with the heap of golden grain
But the fires of hunger in the father's stomach have not cooled down.

Between the hunger and the threshing ground
In the constant deep darkness
The master is transformed as a feudal land lord.

But my father is
Melting like a fertilizer in the field.

Oxygen is my father
who makes to utter my villages' life flute.

If my father raises his throat enough,
A melodious folk song is my father.

If he moves his lip enough,
He is a Telugu dictionary.

It is unknown what is there in the Vedas
But there is a life of creation in my father's sweat.

Than Rama's foot,
That altered rock into woman,
My father's foot is adoration to me
That altered the soil into food.

Than the washed foot of Brahma,
The worn mud bracelet of earth godess
My Father's foot is the most sacred to me.

Than the preaching of the Geetha
My father's preaching of toil
is at any cost role model to me.

**About the Author :**

Dr Koyi. Koteswara Rao was born in 19th June, 1967 in Enikapaadu Village, Santhanuthalapaadu Mandal, Prakasham District, Andhra Pradesh. He is currently working as Associate Professor, and Head, department of Telugu, Govt. City College, Hyderabad. He is a poet, literary critic, and much sought after speaker. He did his research on Dalit Poetry and its content and form.

**References :**

1. Damrosch, David. *What is World Literature?* New Jersey: Princeton University Press, 2003.
2. A Companion to Translation Studies. http://ilts.ir/Content/ilts.ir/Page/142/ContentImage/A%20Companion%20to%20Translation%20Studies(1).pdf
3. Ambedkar B.R. *Writings and Speeches.* Vol.1. Mumbai: Government of Maharastra, 2016.
4. Dangle, Arjun (ed), *Poisoned Bread*. New Delhi: Orient Blackswan, 2009.
5. Purushottam K., Gita Ramaswamy and Gogu Syamala (eds), *The Oxford India Anthology of Telugu Dalit Writing*. New Delhi: Oxford University Press, 2016.
6. Clifford E. Landers. *Literary Translation: A Practical Guide.* UK: Multilingual Matters, 2001.

❖❖❖

